తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | ఆదివారం 26 జనవరి 2025 | పేజీలు-20

## నాలుగు సంక్షేమ పథకాలను నేడు జిల్లాలో పండగ వాతావరణంలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు



# వర్గీకరణ అమలు చేయకపోతే కాంగ్రెస్ పార్టీకి నష్టం

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ



**సిద్దిపేట ప్రజాజ్యోతి :**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణకు వ్యక్తిగతంగా అనుకూలమే అయినప్పటికీ ఆయన మాలల కబంధస్థాలలో బంధించబడ్డారని అందుకే తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం లేదని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే వేల గొంతుకలు.. - మిగతా2లో



## గణతంత్ర దినోత్సవం నుంచి 4 నూతన పథకాల ప్రారంభం

-రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి

ప్రతి మండలంలో ఒక గ్రామంలో 4 పథకాల ప్రారంభ కార్యక్రమం నిర్వహించాలి

ప్రారంభించు గ్రామాలలో ముందస్తుగా సీఎం సందేశం ప్రదర్శించాలి

నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి25:**
జనవరి 26 గణతంత్ర దినోత్సవ నుంచి 4 నూతన పథకాల అమలు ప్రారంభం చేయడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ - మిగతా2లో

## దేశ భవిష్యత్తు యువత, మహిళా ఓటర్ల చేతుల్లోనే ఉన్నంది

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి , జనవరి 25 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**
దేశ భవిష్యత్తు యువత ,మహిళా ఓటర్ల చేతుల్లోనే ఉన్నందని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకొని సక్రమంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సంగారెడ్డి జిల్లా ఐసీసీ ఆడిటోరియంలో శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ( మన ఓటు %- % మన హక్కు - మింగతా2లో



# వర్గీకరణ అమలు చేయకపోతే కాంగ్రెస్ పార్టీకి నష్టం

-మొదటిపేజీ తరువాయి

లక్ష డబ్బులు నిరసన కార్యక్రమం సన్నాక సమావేశంలో మందకృష్ణ మాదిగ పాల్గొని మాట్లాడారు. మాదిగలు మాదిగ ఉపకులాల వారు జబ్బకు డబ్బు వేసుకొని ఫిబ్రవరి 7 నాడు జరిగే నిరసన కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. మాలయేతర ఎస్సీ కులాల బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అమలు కోసం తరలిరావాలని పిలుపునిచ్చారు చరిత్రలో ఇప్పటివరకు జరగని వాయిద్య ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు డప్పు కొట్టడానికి సిగ్గుపడితే భవిష్యత్తులో డప్పు కూడా కొట్టుకోలేమని సూచించారు. ఎమ్మార్పీఎస్ ఇచ్చిన పిలుపు వైపు దేశంతో పాటు ప్రపంచాలలోని వివిధ దేశాలు సైతం ఈ నిరసన కార్యక్రమాన్ని ఆసక్తిగా తిలకించనున్నదని చెప్పారు తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటు ఎస్సీ వర్గీకరణ రెండు ఉద్యమాలు న్యాయమైనవని తెలిపారు తెలంగాణ స్వరాష్ట్రాన్ని అడ్డుకున్నది ఆంధ్ర పెట్టుబడుదారులైతే నేడు ఎస్సీ వర్గీకరణ అడ్డుకుంటున్నది మాల పెట్టుబడుదారులని వివరించారు కలిసి ఉంటేనే దోచుకోవడం సులభం అవుతుందని అలవాటు పడిన మల్లు వెంకటస్వామి కుటుంబాలు అడ్డుకుంటున్నారని తెలిపారు బహిరంగ సభలు పెట్టుకొని భావ ప్రకటన చేయడం న్యాయమైనప్పటికీ రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం సరికాదన్నారు బహిరంగ సభల్లో తొడకొట్టి మీసం తిప్పి రాళ్లతో కొట్టండి అంటూ పిలుపునిచ్చి అడ్డుకుంటామంటున్నారు కానీ అలాంటి వాటికి రెచ్చిపోయి శాంతి భద్రతలకు భంగం కలిగించవద్దని కోరారు నాడు తెలంగాణకు లగడపాటి వంటి వారు అడ్డుకుంటే నేడు వర్గీకరణకు వెంకటస్వామి మల్లు కుటుంబాలు అడ్డుపడుతున్నాయి అన్నారు. దళిత యేతర కులాలన్నీ ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇస్తున్నాయని ఇప్పుడు వర్గీకరణను అమలు చేసుకోకపోతే ఇంకా భవిష్యత్తులో ఇబ్బంది కలుగుతుందన్నారు రాజకీయ పార్టీలు నా జాతికి మేలు చేస్తానంటే మద్దతు ఇచ్చామని గుర్తు చేశారు తాను పదవుల కోసం ఏనాడు ఆశపడలేదని వర్గీకరణ ఉద్యమం ప్రారంభించినప్పటి నుంచి నా మెడలో నల్ల కండువనే ఉందన్నారు పదవులకు ఆశపడి ఏనాడు ఉద్యమాన్ని పక్కదారి పట్టించలేదన్నారు రాష్ట్రంలో అత్యంత గొప్పగా బీసీ ఉద్యమం నడిపిన ఆర్ కృష్ణయ్యని ఇప్పటికీ నాలుగు పార్టీలు మారారని అలాంటి పరిస్థితి తనకు లేదని వివరించారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి మాల మహానాడు నుంచి జూపూడి ప్రభాకర్ రావును, ఎమ్మార్పీఎస్ తనను పిలిచి మీ ఇద్దరికీ ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మంత్రులను చేస్తామని ఆఫర్ ఇస్తే తాను అంగీకరించలేదని కానీ జూపూడి ప్రభాకర్ రావు ఎమ్మెల్సీ పదవి తీసుకొని వ్యక్తిగతంగా ఎదిగిపోయారని చెప్పారు. తనకు పదవులు ఇస్తానన్న సందర్భాలను వివరించారు. అన్ని రాష్ట్రాల నుంచి అన్ని పార్టీలు వర్గీకరణకు మద్దతు తెలిపాయని అందుకు ఆ పార్టీలు రాసిన లేఖలను చూపించారు.

ఇప్పుడెందుకు చేయరు 1997లో వర్గీకరణ చేస్తే వర్గీకరణ చల్లదంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును 24 గంటలు అమలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు అదే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఎందుకు అమలు చేయడం లేదంటూ ప్రశ్నించారు రాజకీయ పలుకుబడి ఉన్న మాలల మాటలకు తలోగ్గితే కాంగ్రెస్ పార్టీకి అపార నష్టం జరుగుతుందని చెప్పారు. ఇప్పటికే పంజాబ్ హర్యానా తమిళనాడులో ఎస్సీ వర్గీకరణ అమలు జరుగుతుందని ఆంధ్రప్రదేశ్లో త్వరలో వర్గీకరణ అమలు చేస్తామని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారని తెలిపారు వాయిద్యం పేరుతో జరిగే ఉద్యమం ప్రపంచంలోనే మొదటిసారి అవుతుందని ఇంత గొప్ప ఉద్యమంలో పాల్గొనాలని కోరారు. సమావేశానికి ముందు సిద్దిపేటలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అక్కడి నుండి తెలంగాణ సాంప్రదాయ కళాకారుల నృత్య ప్రదర్శనతో పాటు డప్పు చప్పులతో సమావేశం వరకు ర్యాలీ నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ప్రతినిధులు ఈ కార్యక్రమం లో మల్లిగారి యాదగిరి, లింగంపల్లి శ్రీనివాస్, పెర్క పరశురాములు,జువ్వన కనకరాజు ,సామ్రాట్ ప్రకాష్, ముంద్రాతి కృష్ణ, చుంచు రమేష్ మాదిగ ,ముక్కపల్లి రాజు, సనవల ప్రసాద్, జెరిపోతుల లక్ష్మణ్, జువన్న ప్రసాద్ రేడియం నరేష్, బయ్యారం యాదగిరి, ప్రసాద్, ఎర్ర మహేందర్, తప్పేట శంకర్, ఎర్రోళ్ల రమేష్, జువ్వన శంకర్, బయ్యారపు ఇస్తారి,దబ్బేట శ్రీనివాస్, బాకురి అశోక్ ,అందేలీ బాలరాజు , జట్టు రజినీకాంత్,దబ్బెట చందు,పర్శారాములు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తు యువత ,మహిళా ఓటర్ల చేతుల్లోనే ఉన్నంది

-మొదటిపేజీ తరువాయి

ఓటు ఈజ్ యువర్ వాయిస్ ) ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటర్ గా నమోదు చేసుకోవాలని,తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.ఓటు అనేది పౌరుడి హక్కు మాత్రమే కాదు,దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తివంతమైన ఆయుధమని అన్నారు.18-21 సంవత్సరాల యువత 4 శాతం ఓటర్లుగా నమోదై ఉండాలని జనాభా లెక్కలు చెబుతున్నాయని అన్నారు .భారత ఎన్నికలసంఘం , జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని 25 జనవరి 2011 లో జరుపుకోవడం ప్రారంభించి నేటికీ 15 సంవత్సరాలు పూర్తయిందని తెలిపారు . పార్లమెంట్ ,శాసనసభ ,శాసన మండలి ఎన్నికలలో మీకు నచ్చిన నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఉంటుందని అన్నారు . పాలసీ మేకింగ్‌లో మీ వంతు పాత్ర ఉండాలంటే , ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు వేయాలని పేర్కొన్నారు. మీరు ఎక్కడ ఉన్నా ఎన్నికల సమయంలో కచ్చితంగా ఓటు వేయాలని సూచించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యతగా పేర్కొంటూ, అందరూ ఓటర్లుగా నమోదు చేసుకుని అవగాహన పెంపొందించి, తమ ఓటు హక్కును వినియోగించడం ద్వారా దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. కొత్త ఓటర్ నమోదుకు మీ పరిధి లోని బూత్ లెవెల్ అధికారి/తహసీల్దార్ కార్యాలయము, ఎన్నికలసంఘం ఆన్లైన్ పోర్టల్ లలో ఫారం 6 ద్వారా నమోదుచేసుకోవచ్చునని తెలిపారు.అనంతరం ఉద్యోగులు ,విద్యార్థులతో ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు .జాతీయ ఓటర్ల దినోత్సవం 2025 పురస్కరించుకొని వివిధ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన సీనియర్ సిటిజన్లను సన్మానించారు .నూతనంగా ఓటర్లుగా నమోదుచేసుకున్నవారికి ఓటర్ గుర్తింపు ( %జూ×జ% ) కార్డులను కలెక్టర్ అందించారు .





అంతకుముందు జాతీయ ఓటర్ల దినోత్సవం 2025 కార్యక్రమం లో భాగంగా సంగారెడ్డి ఐ బి నుండి జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ప్రారంభించారు . ఆయన మాట్లాడుతూ యువతను తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రేరేపించారు. రాజ్యాంగబద్ధంగా భారత ఎన్నికల సంఘం ఏర్పడిందని అన్నారు. తమ ఓటు హక్కును వినియోగించడం ద్వారా దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో భాగస్వామ్యం కావాలని అన్నారు.ఆ తర్వాత, ర్యాలీలో పాల్గొన్న అందరూ ఓటర్ ప్రమాణం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి , డి ఆర్ ఓ పద్మజారాణి , పిడి డీఆర్డీఏ జ్యోతి , డి ఏ ఓ శివ ప్రసాద , జియం డి ఐ సి తుల్జానాయక్ , ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి , ఏవో పరమేష్ , ఎన్నికల విభాగ సూపరెంటెండెంట్ ఆంథోనీ , వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం నుంచి 4 నూతన పథకాల ప్రారంభం

-మొదటిపేజీ తరువాయి

సందర్భంగా నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల మాట్లాడుతూ..... గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించినందుకు అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు.ప్రతి మండలంలో 250 నుంచి 400 వరకు ఇండ్లు ఉన్న గ్రామాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఈ గ్రామాలను ఎంపిక చేయాలని అన్నారు.ప్రజా పాలన ప్రారంభించే గ్రామాల జాబితా,గ్రామాలలో 4 పథకాల లబ్ధిదారుల వివరాలను నిర్ణిత నమునాలలో పంపాలని కలెక్టర్లకు సిఎస్ తెలిపారు.జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు 4 పథకాలను అధికారికంగా ప్రారంభించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని, 4 పథకాలకు సంబంధించి సదురు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు.4 నూతన పథకాల లాంచింగ్ లో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే రేపటి జాబితాలో యాడ్ చేయాలని అన్నారు.నూతన రేషన్ కార్డుల జారీ ను తహసిల్దార్ బృందం, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపీడీవో బృందం, రైతు భరోసా జాబితా ను మండల వ్యవసాయ అధికారి బృందం, ఇందిరమ్మ రైతు భరోసా జాబితా ను ఏపిఓ %ఽ% నరేగా బృందం పరిశీలించి,ఆ జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పథకాలు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణం లో జరగాలని,4 పథకాలకు సంబంధించి లబ్దిదారులు ప్రారంభ కార్యక్రమానికి వచ్చేలా చూడాలని,లబ్ధిదారుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో మంచి ఆడియో వీడియో ఏర్పాట్లు చేయాలని,ముందస్తుగా ముఖ్యమంత్రి గారి సందేశాన్ని ప్రతి గ్రామంలో ప్రదర్శించాలని సీఎస్ అన్నారు.4 పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రజలకు మరో సారి వివరించాలని, ఎంపిక కాబడిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు జారీ చేయాలని, అనంతరం ప్రజా ప్రతినిధులు తమ సందేశాలు అందించాలని, లాంచ్ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులను, ప్రభుత్వ అడ్వైజర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లను ఆహ్వానించాలని సీఎస్ పేర్కొన్నారు.4 పథకాల లాంచింగ్ కోసం ఎంపిక చేసిన గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపి, నేడు క్షేత్రస్థాయి విచారణ చేయాలని ఆ దరఖాస్తులలో అర్హులు ఉంటే పేర్లు నమోదు చేసి రేపటి లాంచింగ్ కార్యక్రమంలో పథకాలను సంబంధిత లబ్ధిదారులకు వర్తింపజేయాలని అన్నారు. ప్రతి మండలంలో 4 పథకాల లాంచింగ్ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎక్కడ ఎటువంటి గందరగోళం జరిగేందుకు వీలు లేదని, ప్రభుత్వ పథకాలు అర్హులైన చివరి లబ్ధిదారుని వరకు చేరుతాయనే విశ్వాసాన్ని ప్రజలలో కల్పించాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల, జెడ్పీ సీఈవో భాగ్యలక్ష్మి, డిఆర్డిఓ మొగులప్ప, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, హౌసింగ్ పిడి శంకర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమం



రాయికోడ్ జనవరి 25 (ప్రజా జ్యోతి)

రాయికోడ్ మండలంలో జాతీయ ఓటర్ల దినోత్సవన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం లోని తహసిల్దార్ కార్యాలయం ముందు అధికారులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు నీళ్ళోని ప్రతి ఒక్కరూ ప్రాథమికంగా విలువైన ఓటును నిజాయితీగా వేయాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం అధికారుల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు కలిసి ప్రధాన వీధిలో ప్లే కార్డ్స్ చేతిలో పట్టుకొని ఓటు హక్కు వినియోగం నినాదాలు చేస్తూ ఊరేగింపుగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్, డిప్యూటీ ఎమ్మార్వో విజయ్ కుమార్, ఎంపీడీవో షరీఫ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ పురోగతిలో యువతే కీలకం

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంచనలత**

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం**





చేవెళ్ల జనవరి 25(ప్రజా జ్యోతి):

దేశ పురోగతిలో యువత కీలక పాత్ర పోషిస్తుందని చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కాంచన లతా అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కాంచనలత పాల్గొని వారు మాట్లాడుతూ. ఓటు యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. 17 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా పేరు నమోదు చేసుకొని వారి బాధ్యతను తెలియజేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు కలిగిన పౌరుడు సరైన ప్రజా నాయకుని ఎన్నుకునే హక్కు కలిగి ఉన్నారని తెలియ జేశారు. నాయకుడికి విలువలు విద్యకు శీలం ధనమునకు దాన గుణం కలిగి ఉండాలని తెలియజేశారు. అనంతరం విద్యార్థుల తో ఉపాధ్యాయులు అధ్యాపకేతర సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అలాగే ప్రధానమంత్రి ఉష ఫండ్స్ తరఫున కళాశాలకు ఐదు కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని దీనితో కళాశాల మొదటి రెండవ అంతస్తు భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవిబాబు కవిత డాక్టర్ విజయలక్ష్మి డాక్టర్ తులసి విష్ణు ప్రియ వేణుగోపాల్ అతిథి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటు పై అవగాహన ర్యాలీ.. ఓటు ప్రతి ఒక్కరి ఆయుధం

**- నర్సాపూర్ ఆర్డీవో మైపాల్**

నర్సాపూర్(ప్రజాజ్యోతి)

ప్రతి ఏటా జనవరి 25న భారతదేశ జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ పేర్కొన్నారు. శనివారం నర్సాపూర్ తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని రెవెన్యూ సిబ్బంది మరియు బిఎల్ఓ సూపర్వైజర్లకు ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని ఆర్డిఓ మైపాల్ సందర్శించి పలువుని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రజా ప్రతినిధులు, కళాశాల ప్రధానోపాధ్యాయుల సహకారంతో పట్టణ ప్రజలకు ఓటర్లకు ఓటు యొక్క ప్రాధాన్యత కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ప్రధాన కూడలి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. భారత ఎన్నికల సంఘం ప్రకారం ఎన్నికల్లో ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు,దేశ భవిష్యత్తు యువతపై



ఆధారపడి ఉన్న నేపథ్యంలో వారిని ఓటింగ్ వైపు ప్రోత్సహించేలా ర్యాలీ కార్యక్రమం నిర్వహించమని పేర్కొన్నారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి, ఓటు ప్రతి ఒక్కరికి ఆయుధమని తెలియజేశారు. ఆర్డీవో వెంట నర్సాపూర్ తాసిల్దార్ శ్రీనివాస్, నయబ్ తాసిల్దార్ మహేష్,రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కన్మన్ కల్వ గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక

**- ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అధ్యక్షులు పండుగ నర్సింలు**

**- ఉపాధ్యక్షులు మొగులయ్య కన్మన్ కల్వ**

చౌడపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 25 :

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కన్మన్ కల్వ గ్రామంలో గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా పండుగ నర్సింలు, ఉపాధ్యక్షులు మొగులయ్య, ప్రధాన కార్యదర్శి పెద్ద నరసింహులు, సంయుక్త కార్యదర్శి, కేశవులు, చౌడాపూర్ మండలం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పరిగి అశోక్ మరియు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మొగులయ్య, మాట్లాడుతూ ఫిబ్రవరి 7.న లక్ష డబ్బులు వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో



ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు చెన్నయ్య, ఉపాధ్యక్షులు చెన్నయ్య, శ్రీను, వెంకటేష్, గ్రామ కమిటీ సలహాదారులు చంద్రయ్య, ఆంజనేయులు, లింగం, ఆనంద్, నరేందర్ రాజు, చిన్నయ్య, సోషల్ మీడియా. అరవింద్, రమేష్, మరియు కమిటీ సభ్యులు. జైపాల్, రాజు రవి, గిరి, గోపాల్, ఎమ్మార్పీఎస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## రాష్ట్రంలో నే ఆదర్శ మున్సిపాలిటీగా అమీన్ పూర్





**- పదవులు ఉన్నా లేకపోయినా ప్రజలతో మమేకం కావాలి..**

**- అమీన్ పూర్ పురపాలక సంఘం పాలకవర్గం వీడ్కోలు సమావేశంలో ఎమ్మెల్యే**

పటాన్ చెరు (ప్రజాజ్యోతి)

మున్సిపల్ పాలకవర్గం నిరంతర కృషి.. ప్రజల భాగస్వామ్యంతో అమీన్ పూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దామని పటాన్ చెరుఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం అమీన్ పూర్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాలకవర్గం వీడ్కోలు సమావేశానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న అమీన్ పూర్ గ్రామాన్ని మున్సిపాలిటీగా మార్చడం జరిగిందని తెలిపారు. గత ఐదు సంవత్సరాల కాలంలో మున్సిపాలిటీ శరవేగంగా విస్తరించడం జరిగిందని తెలిపారు. ఇందుకు అనుగుణంగా ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేశామని తెలిపారు. దశాబ్ద కాలంగా అపరిష్కృతంగా ఉన్న మంచినీటి సమస్యకు సైతం శాశ్వత పరిష్కారం చేశామని తెలిపారు. మున్సిపల్ పరిధిలో 80 శాతం పైగా అభివృద్ధి చేశామని పాలకవర్గ సభ్యులు తెలపడం సంతోషకరమైన విషయమని అన్నారు. పదవులు ఉన్న లేకపోయినా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తే సమయం వచ్చినప్పుడు ప్రజలు మళ్ళీ అవకాశం ఇస్తారని తెలిపారు. రాబోయే రోజుల్లోనూ మున్సిపల్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పాలకవర్గం సభ్యులను ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, అమీన్ పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, కమిషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్ లు కో ఆప్షన్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన దుండిగల్ పురపాలక సంఘం చైర్-పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ

**కుత్బుల్లాపూర్ జనవరి 25(ప్రజా జ్యోతి )**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ 27వ వార్డు తాండా–1 లో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బంజారా భవనము మరియు రూ.18 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సి.సి.రోడ్డును నిర్మాణ పనులకు శంకుస్థపన చేసిన పురపాలక సంఘం చైర్- పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ అనంతరం గాగిల్లాపూర్ గణేష్ నగర్ కాలనీలో రూ.23 లక్షల వ్యయంతో సిసి రోడ్ మరియు రూ.22 లక్షల వ్యయంతో అంతర్గత డ్రైనేజీ నిర్మాణ పనులు శంకుస్థాపన చేశారు. దుండిగల్ తాండలో రూ.20 లక్షలు సీసీ రోడ్డు, గాగిలాపూర్ తాండా2 లో రూ.20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, రూ. 35 లక్షల వ్యయంతో అంతర్గత డ్రైనేజీ, రూ.5 లక్షల వ్యయంతో మహిళా భవనం, రూ.5 లక్షలు వ్యయంతో గ్రేవీ యార్డ్ సుందరికరుణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేసామన్నారు. మంజూరైన అభివృధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని కాంట్రాక్టర్ సూచించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేసామన్నార్. గడిచిన ఐదు సంవత్సరాలలో మున్సిపాలిటీ ఎంతో అభివృద్ధి జరిగిందని ఈ అభివృద్ధికి సహకరించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కేపీ వివేకానంద , కౌన్సిలర్లు, కాలనీ అసోసియేషన్ సంఘాలు, ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధి అనేది ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలని మనం చేసిన పనిని ప్రజలు చిరస్థాయిగా గుర్తించుకుంటారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పద్మారావు, కౌన్సిలర్ కోర్ర శంకర్ నాయక్, సీనియర్ నాయకులు కుంటి నాగరాజు, సుధాకర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మీబాయి, వార్డు ప్రెసిడెంట్ అమర్ సింగ్, సీనియర్ నాయకులు రవీందర్ నాయక్, జగన్ నాయక్, యాల్. శంకర్ నాయక్, భీమ్ సింగ్, వెంకటేష్ నాయక్, మోర అశోక్, ప్రేమ్ సింగ్, గడిల ప్రవీణ్, నరేందర్ నాయక్, ప్రవీణ్ నాయక్, సురేష్, సీతన్, నరేందర్ నాయక్, మోహన్ నాయక్, హనుమంతు నాయక్, రోషన్, ప్రసాద్, సోను, రాకేష్ నాయక్, రెడ్యా నాయక్, మహిళా నాయకురాలు శాంతాబాయి, లక్ష్మి, మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనతో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ను ఆదర్శంగా అభివృద్ధి చేశాం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ జనవరి 25(ప్రజా జ్యోతి )**



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాల్లో భాగంగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ కార్పొరేషన్ పరిధిలో భూగర్భ డ్రైనేజీ, సిసి రోడ్డు, బీటీ రోడ్డు పనులతో పాటు కమ్యూనిటీ హాల్ నిర్మాణము పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నిజాంపేట్ గ్రామపంచాయతీ స్థాయి నుండి కార్పొరేషన్ స్థాయికి అనధికాలంలోనే ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో మా నాయకులు కేటీఆర్ ప్రత్యేక దృష్టితో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ను మోడ్రన్ కార్పొరేషన్ గా అభివృద్ధి పరిచారని, రానున్న రోజుల్లో కూడా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ను మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. శంకుస్థాపన కార్యక్రమ వివరాలు 13వ వార్డులోని బాలాజీ వెస్ట్ కాలనీ నందు 25 లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులు... 7వ వార్డులోని ఆకృతి అపార్ట్మెంట్స్ వద్ద సుమారు 26 లక్షలతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులు... 11వ వార్డులోని కేటీఆర్ కాలనీ నందు సుమారు 20 లక్షల రూపాయలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు... 30వ వార్డు లోని రామభద్ర అపార్ట్మెంట్ నుంచి జయ దీపిక మెయిన్ లైన్ వరకు (సుమారు 60 లక్షలతో) భూగర్భ డ్రైనేజీ పనులు, బేవర్లి పార్క్ నందు (10 లక్షల రూపాయలతో) సీసీ రోడ్డు పనులు, జర్నలిస్ట్ కాలనీలోని చర్ల ఎల్లమ్మ టెంపుల్ వద్ద (సుమారు పది లక్షల రూపాయలతో) సీసీ రోడ్డు పనులు, శివాజీ నగర్ నందు (సుమారు 25.50 లక్షల రూపాయలతో) భూగర్భ డ్రైనేజీ మరియు సిసి రోడ్డు పనులు.... 28వ వార్డులో కొలం రాజిరెడ్డి హైట్స్ నుంచి హెచ్ఎండబ్ల్యూఎస్ వాటర్ ట్యాంక్ వరకు (సుమారు 99 లక్షలతో) భూగర్భ డ్రైనేజీ పనులు... ఈ కార్యక్రమంలో మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, రవి కిరణ్, కోలన్ మీనా సునీల్ రెడ్డి, రఘూవేంద్ర రావు, బొర్రా దేవి చందు ముదిరాజ్,గాజుల సుజాత, ఆవుల పావని జగన్ యాదవ్, చిట్ల దివాకర్, కో–ఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డి, సయ్యద్ సలీం, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, ఎన్ఎంసి మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, నాయకులు సాంబాశివా రెడ్డి, మేకల మధుసూదన్, ప్రవీణ్, జశ్వంత్, రామకృష్ణ, స్వామి, దశరథ్, ముత్యాలు, దూసకంటి వెంకటేష్, అజయ్ చౌదరి,ప్రదీప్, కుమార్ రెడ్డి,నాగ శ్రీనివాస్, శివ,నర్సింహా రాజు,మహిళా నాయకురాలు స్వర్ణ కుమారి, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, జర్నలిస్ట్ కాలనీ వెల్ఫేర్ అసోసి వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్కర్ల లాలయ్య, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో రాణించాలి:కొండ విజయ్ కుమార్

**శేరిలింగంపల్లి,జనవరి 25 (ప్రజాజ్యోతి):**



జనవరి 31 నుండి ఫిబ్రవరి 3 వరకు కేరళలో నిర్వహించే జాతీయ మాస్టర్స్ పోటీల్లో రంగారెడ్డి జిల్లా మాస్టర్స్ సత్తా చాటాలని రంగారెడ్డి జిల్లామాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ తెలిపారు.జాతీయ మాస్టర్స్ పోటీల్లో పాల్గోనున్న రంగారెడ్డి జిల్లా మాస్టర్స్ కి శనివారం చందానగర్ పి జె ఆర్ స్టేడియం లో ట్రాక్ సూట్లను అందచేయడం జరిగింది.ఈ సందర్భంగా కొండ విజయ్ మాట్లాడుతూ...తమ జిల్లానుండి 23 మాస్టర్స్ (12 మహిళలు, 11 పురుషులు) పాల్గొననున్నట్లు తెలిపారు.జనవ్రరి లో ఈ నెల 5 వ తేదీన నిర్వహించిన రాష్ట్ర మాస్టర్స్ పోటీల్లో 100 మెడల్స్ సాధించి 2 వ స్థానంలో నిలిచినట్టు, జాతీయ స్థాయిలో సైతం రాణించడం ఖాయమని కొండా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నూనె సురేందర్, ట్రెజరర్ స్వాతి, శివలీల రెడ్డి, నాగలక్ష్మి, శైలజ, శ్వేత, ఏసురత్నం, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డి లో జరుగు బహిరంగ సభకు బయలుదేరిన పార్టీ శ్రేణులు




**కుత్బుల్లాపూర్ జనవరి 25(ప్రజా జ్యోతి )**

ఉషోదయ టవర్స్ నుంచి సంగారెడ్డి బయలుదేరిన పార్టీ నాయకులు కార్యకర్తలు సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభల సందర్భంగా సంగారెడ్డి లో జరుగు బహిరంగ సభకు కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ ఉషోదయ టవర్స్ దగ్గర నుండి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు సంగారెడ్డి బయలుదేరి వెళ్లడం జరిగిందిఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ సంగారెడ్డి లో నిర్వహిస్తున్న సిపిఐఎం రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా జరిగే బహిరంగ సభకు ప్రజలు వేలాదిగా తరలి రావాలని అన్నారు ఈ మహాసభలో గత మూడు ఏళ్లలో ప్రజా సమస్యలపై చేసిన పోరాటాలను సాధించిన విజయాలను చర్చించి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం చేయవలసిన పోరాటాలకు రూప కల్పన జరుగుతుందని. జరిగే బహిరంగ సభకు రాష్ట్ర నాలుమూలల నుండి ప్రజలు అధిక సంఖ్యలో హాజరవుతున్నారని తెలిపారు. మహాసభలకు పోలీట్ బ్యూరో సభ్యులు బృందా కరక్, బివి రాఘవులు, విజయ రాఘవన్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తదితర నాయకులు పాల్గొని ప్రసంగిస్తారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పసుల అంజయ్య బి సత్యం జి వెంకన్న కే శీను తిమ్మప్ప ఆంజనేయులు మల్లారెడ్డి రాజేష్ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండల అధ్యక్షుని సన్మానించిన చీర శ్రీనివాస్



**చేవెళ్ల జనవరి 25(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండల అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన అత్తేలి అనంత్ రెడ్డి శనివారం ఓబీసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చీర శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం అధ్యక్షుని శాలువాతో సన్మానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పార్టీ అధ్యక్షుడు అనంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సామ విట్టల్ రెడ్డి, కరికె సత్యనారాయణ, కరికె రవీందర్, జూలూరు నరేందర్ గౌడ్, బీజేవైఎం టౌన్ అధ్యక్షుడు బండారు చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని కాపాడాలి

- నిత్యం దేవాలయానికి వస్తున్న భక్తులు శివ మాలలు ధరించిన స్వాములు

శంకర్ పల్లి జనవరి 25 (ప్రజా జ్యోతి)

మోకిల గ్రామ పరిధిలోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని, శివాలయాన్ని రేడియల్ రోడ్డు నుంచి కాపాడాలని మోకిల గ్రామానికి చెందిన వద్దే లక్ష్మయ్య అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. శంకర్ పల్లి గండిపేట రోడ్డు వెంబడి మొకిల గ్రామ పరిధిలో నిర్మించిన లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, శివాలయం మీదుగా రేడియల్ రోడ్డు వెళుతుందని రోడ్లు భవనాల శాఖ అధికారులు హెచ్చరించడం ఆశ్చర్యంగా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. మోకిల గ్రామానికి చెందిన వద్దే లక్ష్మయ్య అనే వ్యక్తి సొంత డబ్బులతో ఖర్చు చేయడంతో పాటు దాతల నుంచి సేకరించిన విరాళాల ద్వారా ఎంతో శ్రమ తో దేవాలయాన్ని నిర్మించారు. ఆ దేవాలయం మీదుగా రేడియల్ రోడ్డు వెళుతుందని రోడ్లు భవనాల శాఖ అధికారులు చెబుతుండడంతో భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేవాలయం పక్కనే రేడియల్ రహదారి సర్కిల్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఆర్ అండ్ బి అధికారులు హెచ్చరిస్తుండడంతో భక్తుల మనోభావాలను దెబ్బతీసినట్లు అవుతుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా దేవాలయం నిర్మించిన స్థలంలో ఎన్నో ఏళ్ల చరిత్ర గల చిన్న గుడికూడా ఉండేదని అదే



గ్రామానికి చెందిన వద్దే లక్ష్మయ్య కు లక్ష్మీనరసింహస్వామి కలలో వచ్చి తనకు గుడి నిర్మింపజేయాలని కోరడంతో తనకు ఉన్న ఎకరాల పట్టా భూమిని అమ్మి దాంతో వచ్చిన డబ్బులతో గుడి నిర్మాణం చేయడం జరిగిందని తెలిపారు. ఎంతో కష్టపడి గుడి నిర్మించగా తన కళ్ళముందే ఆ గుడిని ఆర్ అండ్ బి అధికారులు తొలగిస్తామని చెప్పడం చాలా బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయానికి ఎలాంటి ముప్పు రాకుండా చూడాలని లక్ష్మయ్య తో పాటు శివ స్వాములు పెద్ద ఎత్తున శనివారం నిరసన వ్యక్తం చేయడంతో సమాచారం అందుకున్న శంకర్ పల్లి విలేకరులు దేవాలయం వద్దకు చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా కలెక్టర్ రోడ్డు భవనాల శాఖ ఉన్నతాధికారులు స్పందించి దేవాలయానికి ఎలాంటి ముప్పు కలవకుండా చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

## "జిన్నారం లో ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం నిర్వహణ"



పటాన్ చెరు (ప్రజాజ్యోతి)

జనవరి 25 ను పురస్కరించుకుని జిన్నారం మండల కేంద్రంలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.జిన్నారం గ్రామంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ భిక్షపతి ముఖ్య అతిథిగా హాజరై, ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి పౌరుడు 18 సంవత్సరాలు పూర్తి కాగానే వెంటనే ఓటర్‌గా నమోదు కావడం అనేది ప్రజాస్వామ్యానికి బలమైన అడుగు అని అన్నారు. ఓటర్ నమోదులో యువత ముఖ్య పాత్ర పోషించాలని సూచించారు, ప్రతి ఒక్కరు తమ ఓటర్ హక్కు గురించి అవగాహన పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్య అధికారి కుమార్ స్వామి, ఎస్ ఐ నాగలక్ష్మీ, గ్రామ ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమస్యల సాధన కోసం కృషి చేయాలి: పిడి ఉమాదేవి



వనపర్తి, జనవరి 25 (ప్రజా జ్యోతి):

జిల్లాలో మహిళల సమస్యల సాధన కోసం కృషి చేయాలని డిఆర్డిఏ పిడి ఉమాదేవి పిలుపునిచ్చారు. శనివారం వనపర్తి డి ఆర్ డి ఏ కార్యాలయంలో భారతీయ మహిళా సమాఖ్య 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బాల్య వివాహాల నిర్మూలన, మహిళల సంక్షేమం అభివృద్ధికి పలు పథకాల ద్వారా ప్రభుత్వం కృషి చేస్తుందని, అందులో భాగస్వాములు కావాలని అన్నారు. మహిళల అణచివేతకు వ్యతిరేకంగా వారి హక్కుల రక్షణకై మహిళలను గ్రామ ప్రాంతాల్లో చైతన్యవంతులను చేయాలన్నారు. మహిళల పురోగతికి ప్రభుత్వం పక్కాన తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు పి కళావతమ్మ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, కృష్ణవేణి, గీత, వనపర్తి పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్లు భూమిక, శిరీష నాయకులు శ్రీదేవి, జ్యోతి, పద్మ, తాటిపాముల దేవమ్మ, నీలమ్మ, సీపులి దేవమ్మ, కల్పన, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓ పేదరాలి ఆపరేషన్ కు దాతల సహాయం

- ప్రాణాలను కాపాడిన ఆపన్న హస్తాలు

కుత్బుల్లాపూర్ జనవరి 25(ప్రజా జ్యోతి )

ఓ పేదరాలికి ఆపద వస్తే ఆదుకునేందు మేమున్నామంటూ పలువురు దాతలు ముందుకు వచ్చారు. హెల్పింగ్ హ్యాండ్స్ అంటూ తమవంతు ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకోవడమే కాకుండా ఆ పేదరాలి ప్రాణం కాపాడారు. వివరాల్లోకి వెళితే...హైదరాబాద్ ఎల్బీనగర్ లోని రాక్ టౌన్ కాలనీలో గల ఏసీఈ రత్న పర్ల్ అపార్ట్మెంట్ లో గత పదేళ్లుగా స్వీపర్ గా పనిచేస్తున్న లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యానికి గురైంది. ఆసుపత్రికి వెళ్ళి ఆరోగ్య పరీక్షలు చేయించుకోగా ఆమె కడుపులో సమస్య ఏర్పడిందని, శస్త్రచికిత్స చేయాలని వైద్యులు చెప్పారు. శస్త్రచికిత్సకు సుమారు మూడు లక్షల రూపాయల ఖర్చు అవుతుందని ఆసుపత్రి వైద్యులు చెప్పారు. పేదరికంలో ఉన్న లక్ష్మమ్మ అప్పటికే వివిధ రకాల టెస్టుల కోసం 50 వేలు ఖర్చు చేసింది. ఇక ఆపరేషన్ కు డబ్బులు లేక ఇబ్బందులు పడుతుంది. అదే అపార్ట్మెంట్ లో ఉంటున్న సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య లక్ష్మమ్మ పడుతున్న ఆర్థిక ఇబ్బందులను గమనించి చలించిపోయారు. తన వంతు సహాయంగా ఐదు వేల రూపాయలు ఇవ్వడంతో పాటు అపార్ట్మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, కోశాధికారి రవీందర్ రెడ్డి లకు చెప్పి వారి సహాయం తీసుకున్నారు. అదే విధంగా లక్ష్మమ్మకు అపార్ట్మెంట్ వాసుల నుంచి ఆర్థిక సహాయం కోరుతూ ఆయన వాట్సాప్ గ్రూపులో మెస్సేజ్ పెట్టారు. దీంతో అపార్ట్మెంట్ లో ఉంటున్న 50 కుటుంబాలు స్పందించి తమకు తోచిన ఆర్థిక సహాయం ఫోన్ పే, గూగుల్ పే ద్వారా అందించారు. ఏసీఈ రత్న పర్ల్ అపార్ట్మెంట్ వాసులు చేసిన ఆర్థిక సహాయం లక్షా 32 వేల రూపాయలు జర్నలిస్టు మామిడి సోమయ్య, అపార్ట్మెంట్ అసోసియేషన్ కోశాధికారి ఏ.రవీందర్ రెడ్డి కలిసి బాధితురాలు లక్ష్మమ్మ కు అందజేశారు. అదే విధంగా లక్ష్మమ్మ పరిస్థితిని ఎల్బీనగర్ కి చెందిన



ప్రముఖ సోషల్ వర్కర్స్ దోనపాటి రాము, యశస్విని లకు తెలియజేయడంతో వారు వెంటనే స్పందించి తమవంతు సహాయంగా లక్ష రూపాయలు ఇచ్చారు. దాతలు చేసిన ఆర్థిక సహాయంతో కామినేని ఆసుపత్రిలో అడ్మిట్ అయిన లక్ష్మమ్మకు రెండు రోజుల్లో శస్త్రచికిత్స చేశారు. ఈ పరిస్థితి తెలుసుకున్న ఆసుపత్రి యాజమాన్యం కూడా లక్ష్మమ్మ ఆపరేషన్ కు అయిన ఖర్చులో కొంత తగ్గింపు చేసింది. ప్రస్తుతం లక్ష్మమ్మకు శస్త్రచికిత్స జరిగి క్షేమంగా ఉంది. ఇదిలా ఉండగా లక్ష్మమ్మకు మరికొంత ఆర్థిక సహాయం చేయడానికి కొందరు రాక్ టౌన్ కాలనీ వాసులు సైతం ముందుకు వచ్చారు. మానవత్వం ఉన్న కొంతమంది కాలనీ వాసులు తమకు తోచిన సహాయం చేశారు. లక్ష్మమ్మ పట్ల ఇంతటి సానుభూతి రావడానికి కారణం... కరోనా సమయంలో పనులు లేక పస్తులు ఉంటున్న పేదలకు, వలస కూలీలకు ఆమె ఆమె అన్నం పెట్టింది. ఆమె ఓ సాధారణ కార్మికురాలే అయినా, ఆమె చేసిన సహాయం స్ఫూర్తిదాయకం. అంతేకాకుడా అందరితో కలివిడిగా ఉండడం, ఆమె చేసే మంచి పనులు ఆమెను ఈ విధంగా ఆదుకున్నాయని చెప్పవచ్చు.

# గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పిఏసి చైర్మన్ గాంధీ

శేరిలింగంపల్లి, జనవరి 25 (ప్రజాజ్యోతి):

శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు ,ప్రజాప్రతినిధులకు ,కార్పొరేటర్లకు, నాయకులకు ,కార్యకర్తలకు ,ప్రతినిధులకు, పాత్రికేయ మిత్రులకు, అధికారులకు , అనధికారులకు, కాలనీల వాసులకు, కాలనీ అసోసియేషన్ల సభ్యులకు 76 వ భారత గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్బంగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ...ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగం వల్ల మన దేశానికి స్వాతంత్రం వచ్చిందని. దేశానికి స్వాతంత్రమెంత అవసరమో ప్రజలు స్వేచ్ఛగా బ్రతకడానికి రాజ్యాంగం ఒక వరం లాంటిదని సర్వసత్తాక సామ్యవాద లౌకిక గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించి నేటికీ సరిగ్గా 75 ఏళ్ళుపూర్తి చేసుకొని 76వ వసంతం లోకి అడుగు పెడుతున్నామని, తెలియచేసి, శేరిలింగంపల్లి నియోజక వర్గ ప్రజలకు 76 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు.పేదలు సంక్షేమ పథకాలు అందుతున్నాయి అంటే అది రాజ్యాంగం మనకు కలిపించిన హక్కు అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ప్రతి ఒక్కరు రాజ్యాంగం రచించిన పెద్దలను గుర్తుచేసుకోవాలని కోరడం జరిగినది. శేరిలింగంపల్లి నియోజక వర్గ ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని,శేరిలింగంపల్లి నియోజక వర్గ సమగ్ర,సంతులిత అభివృద్ధికి కట్టుబడి ఉంటానని పిఏసి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది.

# శ్రీ చైతన్య ఖల్సా బ్రాంచ్ లో వార్షికోత్సవ వేడుకలు

**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 25( ప్రజా జ్యోతి )**

విద్యార్థి విద్యార్జనలో చదువు ఒక భాగమైతే,కళలు మరొక భాగమని ఇంటెలిజెన్స్ డిప్యూటీ ఎస్పీ ఎన్.రవి అన్నారు.శుక్రవారం హయత్ నగర్ లోని శ్రీ చైతన్య పాఠశాల ఖల్సా బ్రాంచ్ లో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రవి మాట్లాడుతూ చదువుతోపాటు కళా రంగంలో కూడా విద్యార్థులు ముందుండాలని అన్నారు. కళల పట్ల ఆసక్తిని పెంపొంది ంచడం ద్వారా విద్యార్థులలో సున్నితమైన హృదయ సంస్కారాన్ని అభివృద్ధి చేసినట్లు ఉంటుందని అన్నారు. అనంతరం మరో విశిష్ట అతిథి బుల్లితెర నటి పి.స్వప్న మాట్లాడుతూ సినిమాలలో,సీరియల్లో నటించడం గొప్ప విషయం ఏం కాదని,అక్కడ సన్నివేశాలను ముక్కలు ముక్కలుగా తీస్తారని,వేదిక మీద ఒకేసారి ఏకధాటిగా ప్రదర్శన నిర్వహించడం చాలా కష్టమని, కానీ ఆ కష్టమైన పనిని ఇష్టంతో సులభతరం చేసే శక్తి పిల్లల్లో దాగి ఉంటుందని అన్నారు. అనంతరం శ్రీ చైతన్య పాఠశాలల దిల్సుఖ్నగర్ ఏజీఎం సతీష్ మాట్లాడుతూ పాఠ్యాంశాల బోధనా సామర్థ్యాన్ని గుర్తించటానికి తరగతి గది సరిపోతుంది.కానీ విద్యార్థులు తమ మనసులో నిగూఢంగా దాగి ఉన్నటువంటి ప్రతిభను చాటడం సంస్కృతిక కార్యక్రమాల ద్వారానే సాధ్యమని,ఆ రోజు కోసం పిల్లలు ఎదురు చూస్తుంటారని,ఆ రోజు ఈ రోజు కావడం పిల్లలతో పాటు తనకు ఆనందంగా ఉందన్నారు.ఆధునిక కాలంలో యాక్టివిటీ ఆధారంగా విద్యాబోధన ఉంటుందని అయితే విద్యా బోధనకు సమాంతరంగా సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించు కోవడానికి అవకాశాలు కల్పించేందుకు శ్రీ చైతన్య ఎప్పుడు ముందు వరసలో ఉంటుందని తెలియజేశారు.ఏకంగా 400 వందల మంది పై



చిలుకు విద్యార్థులు రంగురంగుల లైట్ల కాంతులతో చేసిన నృత్య ప్రదర్శనలు అంబరాన్ని అంటాయి .అత్యంత అధునాతనంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక వేదికపై చిన్నారుల ప్రదర్శన అబ్బురపరిచగా, అందులో పాల్గొన్న పిల్లల తల్లిదండ్రులు సంబరాన్ని వ్యక్తం చేశారు.కలలంటే కేవలం కాలక్షేపం కోసం చేసేవి కావని, ఆనందంతో పాటు సామాజిక సందేశం కూడా ఉంటుందని అందులో పాల్గొన్న పలువురు వక్తలు అన్నారు.సంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనకు ముందు పాఠశాల స్థాపించిన నాటి నుంచి ఇప్పటివరకు సాధించిన అభివృద్ధి చేసిన కార్యక్రమాల గురించి ప్రిన్సిపల్ కిరణ్మయి నివేదిక సమర్పించగా, సంస్థలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి,కోఆర్డినేటర్ రవి తో పాటు ప్రిన్సిపల్ శ్రీమతి కిరణ్మయి, డీన్ ఉమాకాంత్, ఇంచార్జ్ రాజశేఖర్, ఏవో శేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నాలుగు సంక్షేమ పథకాలను నేడు జిల్లాలో పండగ వాతావరణంలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు

**– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి, జనవరి 25 (ప్రజా జ్యోతి):**



ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలను వనపర్తి జిల్లాలో జనవరి 26న పండగ వాతావరణంలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. ప్రభుత్వం జనవరి 26న 4 ప్రతిష్టాత్మక పథకాలు ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లాల్లో చేయాల్సిన ఏర్పాట్లపై శనివారం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 4 సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ కార్యక్రమాన్ని ప్రతి మండలం లోని ఒక గ్రామంలో జనవరి 26 న మధ్యాహ్నం 1 గంటలకు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఆ గ్రామంలో నాలుగు ప్రతిష్టాత్మక కార్యక్రమాలను ఒకేసారి ప్రారంభించేందుకు నాలుగు పథకాలకు నాలుగు బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలానికి ఒక గ్రామంలో జరిగే కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, ప్రజలను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ప్రతి మండలంలో కార్యక్రమ నిర్వహణకు ఆయా మండల ప్రత్యేక అధికారులు ఇన్చార్జిలుగా వ్యవహరిస్తారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ.. నాలుగు సంక్షేమ పథకాలను వంటి గంటకు అట్టహాసంగా ప్రారంభించాలని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని ముందుగా వీడియో ద్వారా ప్రదర్శించాలని సూచించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు వీక్షించేందుకు ఎల్ఈడి తెరలు, ఆడియో సిస్టం, టెంట్స్, తాగు నీరు వంటి మౌలిక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సీఎం ప్రసంగం అనంతరం నిర్దేశించిన అధికారులు అట్టి పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను వివరించి మంజూరు ఉత్తర్వులు లబ్ధిదారులకు ఇవ్వాలని సూచించారు. ఇట్టి కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ కోసం సంబంధిత తహసిల్దార్ వారి బృందం ఏర్పాట్లు చూసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభానికి సంబంధించి సంబంధిత మండల ఎంపీడీవో ద్వారా ఒక బృందం ఏర్పాట్లు చూసుకోవాలని, రైతు భరోసా పథకం ప్రారంభం కోసం సంబంధిత మండల ఎంఏఓ, వారి బృందం ఏర్పాట్లు, అదేవిధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమం ప్రారంభం కోసం సంబంధిత మండల ఏపీవో, ఉపాధి హామీ సిబ్బందితో బృందం ఏర్పాట్లు చూసుకోవాలని సూచించారు. నాలుగు కార్యక్రమాల ప్రారంభ వేడుక ఆయా గ్రామాల్లో పండగ వాతావరణాన్ని తలపించేలా ఉండాలని ఆదేశించారు. ఆయా గ్రామాల్లో నాలుగో కార్యక్రమాలకు సంబంధించిన ఎంపికైన లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేసి ఇవ్వాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, జడ్పీ సీఈఓ యాదయ్య, డిఆర్డిఓ ఉమాదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజల గుండెల్లో ప్రథమ కౌన్సిల్ సభ్యులు చిరస్థాయిగా ఉంటారు

**–మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**

**వికారాబాద్ జిల్లా**



పరిగి పురపాలక సంఘం ప్రథమ కౌన్సిల్ సభ్యుల ఆత్మీయ వీడ్కోలు సందర్భం గా పురపాలక పాలక వర్గాన్ని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అభినంది ంచారు. విజయ వంతంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అభివృద్ధి పనులు చేపట్టి పట్టణ ప్రజల ఆత్మీయ అభిమానంతో ఐదు సంవత్సరాల పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ వైస్ చైర్మన్ కల్లు ప్రసన్నలక్ష్మి కౌన్సిల్ సభ్యులను కోఆప్షన్ సభ్యులను పట్టణ ప్రజల గుండెల్లో మొట్టమొదటి కౌన్సిల్ సభ్యులు చిరస్థాయిగా ఉంటారని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం 14 వార్డు కౌన్సిలర్ సమీనా బేగం మీర్ తాహేర్ అలీకి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి సత్కరించి అభినందనలు తెలిపారు.

# భారత రాజ్యాంగం కల్పించిన విలువైన ఆయుధం ఓటుహక్కు

**-సీనియర్ సిటిజెన్స్ ను సత్కరించిన సబ్ కలెక్టర్**

**-తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్**




**తాండూర్ జనవరి 25 ప్రజా జ్యోతి:**

ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగం కల్పించిన విలువైన ఆయుధం ఓటు హక్కు అని తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ సూచించారు. శనివారం రోజు తాండూర్ తాహసిల్దార్ కార్యాలయం వద్ద 15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాండూరు తహసిల్దార్ కార్యాలయం వద్ద సీనియర్ సిటిజెన్‌లను ఘనంగా సన్మానించారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ముగ్గుల పోటి కార్యక్రమంతో పాటు ఎన్నికల సమయంలో బిఎల్‌వో లుగా విధులు నిర్వహించిన సిబ్బందికి ప్రోత్సాహక బహుమతులతో పాటు సర్టిఫికెట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని పౌరుడు 18 ఎండ్లు నిండిన ప్రతి ఒక్కరికి భారత రాజ్యాంగం ఓటు హక్కు కల్పించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కరన్ కోట్ పంచాయతీ కార్యదర్శి ఆనంద్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడి మల్కాపూర్ డైరెక్టర్ కు సన్మానం

**– పాండు యాదవ్ ను శాలువతో సన్మానించిన కురుమ సంఘం నాయకులు**



**చేవెళ్ల జనవరి 25(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండలం కేంద్రంలోని వ్యవసాయమార్కెట్ కార్యాలయంలో నూతనంగా గుడి మల్కాపూర్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన తంగడపల్లి గ్రామానికి చెందిన పెద్ద గొల్ల పాండు యాదవ్ ను చేవెళ్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాండు మాట్లాడుతూ.. మార్కెట్ కమిటీలో అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కాలె యాదయ్యకు, కురుమ బాంధవులకు ఎంపికకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నమ్మకంతో పదవికి న్యాయం చేస్తూ రైతులకు ఎల్లప్పుడు అండగా ఉంటూ వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం ఉపాధ్యక్షులు రాపోలు నర సింహులు, చేవెళ్ల మండల కురువ సంఘం అధ్యక్షులు కసిరే వెంకటేష్, ఉపాధ్యక్షులు దండు సత్యం, ప్రధాన కార్యదర్శి, తిరుమల కుమార్, సహ కార్యదర్శి కుర్వ మల్లేష్, గౌరవ అధ్యక్షులు బిఆర్ఎస్ చేవెళ్ల మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఎర్ర మల్లేష్, గుత్తి మల్లేష్, ఎదిరే రాములు, జీ.రాఘవేందర్ శ్రీనివాస్, మల్లేష్, గాంధీ, దయాకర్, విజయ్, శ్రీకాంత్, శ్రీనివాస్,హరీష్ సత్యనారాయణ, నవీన్, మహిపాల్, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, మాజీ సర్పంచ్ విట్టలయ్య, కురుమ సంఘం మరియు వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పకృతిని కాపాడాలి

**– శంకర్పల్లి తహసీల్దార్ ఎంపీడీవో**






**శంకర్ పల్లి జనవరి 25 (ప్రజా జ్యోతి )**

శంకర్పల్లి పట్టణంలోని తహసీల్దార్ ఎంపీడీవో భవనాల ఆవరణలో శనివారం నాడు మొక్కలు నాటుతున్న అధికారులు తహసీల్దార్ సురేందర్ వెంకయ్య గౌడ్ డిప్యూటీ తాసిల్దార్ బాలకృష్ణారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పకృతిని పెంపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ గోపులారం సర్పంచ్ శ్రీనివాస్, పిఎసిఎస్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సాధ్యం కానీ హామీలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్






**-ప్రజా పాలనతో దరఖాస్తుల గారడి**
**-సీఎం జిల్లా అని నమ్మాము మొదటికే మోసపోతున్నాం**
**-బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు శ్రీశైల్ రెడ్డి**

**తాండూర్ జనవరి 25 ప్రజా జ్యోతి:**

రాష్ట్రంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించి మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యం కానీ ఆమెతో ప్రజలను మభ్యపెడుతుందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు శ్రీశైల్ రెడ్డి, తాండూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి విమర్శించారు. శనివారం రోజు తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రాష్ట్ర నాయకుడు శ్రీశైల్ రెడ్డి, తాండూరు మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి పలువురు సీనియర్ నాయకులు మాట్లాడుతూ పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అంటూ ఆశ చూపి లీడర్ల చేతుల్లోకి తీసుకున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 6 గ్యారంటీ సంక్షేమ పథకాలను అమలు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై పూర్తి వ్యతిరేకత మొదలైందన్నారు. సీఎం జిల్లా కదా అభివృద్ధిలో ఆదర్శంగా ఉంటుందనుకుంటే మొదటికే మోసం అయిందని విమర్శించారు. రైతులకు పంటల పెట్టుబడి కోసం పదివేల నుండి 15 వేలకు పెంచుతామని మోసం చేశారని విమర్శించారు. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మరోసారి ప్రజలను మోసం చేసేందుకు ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ నాయకులు అధికార యంత్రంతో గ్రామాల్లోకి వచ్చారని పేర్కొన్నారు. ఒక గ్రామానికి 20 ఇండ్లు కూడా ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం 300 నుండి 400 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలనె చూపిస్తూ 13 మాసాలలో చేసిందేమీ లేదని విమర్శించారు. గతంలో సాగుకు పనికిరాని భూమికి సైతం రైతు బంధు నిధులు ఇచ్చి సాగులోకి తెచ్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో హైడ్రా పేరుతో అలజడి సృష్టించిన కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో విశ్వాసం కోల్పోయారన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు మాధవరెడ్డి రజక గౌడ్, గౌడి వెంకటేశం, ఆర్ సి గౌడ్, వసంత్ కుమార్,హేమంత్ కుమార్, ప్రశాంత్ గౌడ్, రాకేష్ గౌడ్, పటేల్ ఉమాశంకర్, నరేందర్ రెడ్డి, శంషుద్దీన్, హసేన్ పటేల్ తదితరులు ఉన్నారు.

# ఏకాగ్రతతో చదివి మంచి ఫలితాలు సాధించాలి

**– స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ రవికుమార్**

**మెదక్ (ప్రజాజ్యోతి )**



విద్యార్థుల మనసు అనేది ప్రాథమిక స్థాయిలో చాలా చురుగ్గా ఉంటుందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెదక్ మేనేజర్ రవికుమార్ స్పష్టం చేశారు.శనివారం నాడు హవేలీ ఘనపూర్ మండలం ఉన్నత పాఠశాల కూచన్ పల్లిలో విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. పిఎంశ్రీ కింద ఎంపిక కాబడిన ఉన్నత పాఠశాల కుచన్ పల్లి పీఎం శ్రీ లో భాగంగా ప్రధానోపాధ్యాయులు ఎన్ మధుమోహన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెదక్ మేనేజర్ రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా భవిష్యత్తులో విద్యార్థులు ఎలా స్థిరపడాలో మరియు ఉన్నత విద్యను అభ్యసించడానికి గల మార్గాలను క్షుణ్ణంగా వివరించారు .దాన్ని ఒక ఆయుధముగా వాడుకొని మంచి పౌరులుగా ఎదగాలని ఆయన కోరారు.వేరే ఇతర విషయాలపై దృష్టి సాధించకుండా విద్యార్థులు ఏకాగ్రతతో చదివితే భవిష్యత్తులో మంచి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని మరియు 10వ తరగతి విద్యార్థులు రాబోయే వార్షిక పరీక్షల్లో ఎలా సంసిద్ధం కావాలో ఆయన వివరించారు, మరియు విద్యార్థి దశలో ముఖ్యమైన దశ పదవ తరగతి అని ఎలాంటి భయాందోళనలకు కూడా కాకుండా విద్యార్థులు పట్టుదలతో రాబోయే 50 రోజులు కష్టపడి చదివి మంచి ప్రతిభ కనబరచాలని ఆయన కోరారు స్వామి వివేకానంద మరియు విద్యావేత్తల జీవితాల ఆదర్శ జీవితాలను ఆదర్శం తీసుకొని ముందుకు సాగాలని ఆయన విద్యార్థులకు చెప్పారు. తర్వాత పాఠశాల ప్రధానో పాధ్యయులు యన్.మధుమోహన్ మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా ముఖ్యమని ప్రతి సబ్జెక్టు పై విశ్లేషణాత్మకంగా మరియు ప్రయోగాత్మకంగా ఆలోచన చేసి నైతిక విలువలను పెంపొందించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శివరాజ్, సుకన్య, శ్రీనివాస్, ఎల్ మల్లారెడ్డి,రాజేందర్, కొండల్ రెడ్డి, సంతోషి కుమారి, త్యార్లా శ్రీనివాస్, చక్రపాణి గంగమణి కృష్ణవేణి మేడం శశి కుమార్ భరత్, వినోద్ సందీప్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన గ్రామసభలు విఫలమే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందేందుకేనా..

**– కాచవార్ గ్రామ మాజీ ఎంపిటిసి గవినోళ్ల బలరాం రెడ్డి**

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 25 (ప్రజా జ్యోతి):**



కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా పథకాల పేరుతో గ్రామ సభలను నిర్వహించి,లబ్ధిదారులను సెలెక్ట్ చేయని గ్రామసభలెందుకని, స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకేనా అని కాచవార్ మాజీ ఎంపీటీసీ గవినోళ్ల బలరాం రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం ఆయన నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా గ్రామ సభలను నిర్వహిస్తూ..ప్రజా పాలనలో స్వీకరించిన దరఖాస్తులను ఆన్లైన్ చేసి, ఆ పేర్లను మాత్రమే చదువుతున్నారని, గ్రామానికి ఎందరు లబ్ధిదారులను సెలెక్ట్ చేశారో చెప్పకుండానే, ఆ లిస్టును కాంగ్రెస్ నాయకులకు అప్పజెప్పడంతో..వారు డబ్బులు ఇచ్చిన అనర్హులను లబ్ధిదారులుగా ఎంపిక చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. 6 గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీలను తుంగలో తొక్కుతుందన్నారు. రైతు రుణమాఫీ సరిగా చేయకుండా రైతు బంధు వెయ్యకుండా రైతులను మోసం చేసిందని, గుంట భూమిలేని కూలీలకు సంవత్సరానికి రూ.12 వేలు ఇస్తామని చెప్పి కొర్రీలు పెడుతుందని మండిపడ్డారు. గ్రామసభలలో అధికారులు ప్రోటోకాల్ పాటించకుండా..కాంగ్రెస్ నాయకులకే పెత్తనం అప్పజెప్తున్నారని ఆరోపించారు. ఈ తతంగానంత ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం నేర్పుతారని హెచ్చరించారు.

# సంక్షేమ పథకాల అమలుకు నేడు అట్టహాసంగా శ్రీకారం





**- అధికారులకు దిశా నిర్దేశం చేసిన కలెక్టర్**

**మెదక్ (ప్రజాజ్యోతి ) జనవరి 25**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం నుండి శ్రీకారం చుట్టడం జరుగుతోందని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రతిష్టాత్మక నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం చేపట్టాల్సిన చర్యల గురించి తెలియజేశారు. అనంతరం కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా తాసిల్దార్లను అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి మండలంలో ప్రజా ప్రతినిధులను సంప్రదించి వారి సూచన మేరకు ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసుకోవాలన్నారు. ఎంపిక చేసిన ప్రతీ గ్రామంలోనూ పథకాల ప్రారంభోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేదిక, షామియానా, తాగునీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లను చేయాలన్నారు. ప్రజాప్రతినిధులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించాలని, మధ్యాహ్నం ఒంటి గంటకు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టాలన్నారు. ఎంపిక చేసిన గ్రామంలోనే నాలుగు పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశంతో కూడిన వీడియోను ప్రదర్శించాలన్నారు. ఒక్కో పథకానికి గాను ప్రత్యేకంగా ఒక్కో బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార భద్రత కార్డులకు తహసీల్దార్ నేతృత్వంలో, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపీడీఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి నేతృత్వంలో, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి గాను ఏ.పీ.ఓ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను నియమించాలని సూచించారు.మండల ప్రత్యేక అధికారులు ఓవరాల్ ఇంచార్జీలుగా వ్యవహరిస్తూ నాలుగు సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గ్రామాలకు వెళ్ళడానికి ముందే ఆయా పథకాలకు సంబంధించిన లబ్దిదారుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జాబితాలో నూటికి నూరు శాతం అర్హులు మాత్రమే ఉండేలా సరి చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనర్హులు ఉండకూడదని అన్నారు. ప్రజాపాలన గ్రామ సభల సంధర్భంగా వచ్చిన దరఖాస్తులను సైతం పరిశీలించి, ఆయా పథకాల కింద అర్హుల పేర్లను జాబితాలో చేర్చాలని, పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలోనే వారికి కూడా పథకాల మంజూరీకి సంబంధించిన ప్రొసీడింగ్స్ అందించాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా తప్పనిసరి లబ్ది చేకూరేలా చొరవ చూపాలని అన్నారు. అదే సమయంలో అనర్హులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి విమర్శలు, ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూడాలన్నారు.టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ నగేష్ ,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**- సిపిఐ పార్టీ నియోజకవర్గ జనరల్ బాడీ మీటింగ్ ను జయప్రదం చేయండి**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**

**చేవెళ్ల జనవరి 25(ప్రజా జ్యోతి):**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. శనివారం చేవెళ్ల ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నియోజకవర్గ ఇన్చార్జి రామస్వామి అధ్యక్షతన పాత్రికేయుల సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పాల్గొని వారు మాట్లాడుతూ... చేవెళ్ల మండల కేంద్రంలో కేజీఆర్ గార్డెన్ లో ఈనెల 28 వ తేదీన జరిగే సిపిఐ నియోజకవర్గం జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు పాల్గొంటున్నారని తెలిపారు. జనరల్ బాడీ మీటింగ్ కు పార్టీ శ్రేణులు అభిమానులు కార్యకర్తలు ప్రజా సంఘాల నాయకులు కార్మికులు కర్షకులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన 6 గ్యారంటీలు అమలు కాలేదని రెండు గ్యారంటీలు మాత్రమే అమలు అవుతున్నాయని మండిపడ్డారు. గ్రామాలలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను వెంటనే కల్పించాలని ప్రభుత్వాన్ని



డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా ద్వారా ఎకరానికి 15 వేలు ఇస్తానని ప్రకటించి ఇప్పుడు 12 వేలు ఇస్తానని మాట మార్చడం సమంజసం కాదన్నారు. రైతులకు 15 వేలు రైతు భరోసా నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభు లింగం, మండల కార్యదర్శి సత్తిరెడ్డి, మొయినాబాద్ మండల కార్యదర్శి శ్రీనివాస్, శంకర్పల్లి మండల కార్యదర్శి సుధీర్, షాబాద్ మండల కార్యదర్శి జంగయ్య, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, బి కే ఎం యు జిల్లా అధ్యక్షుడు జంగయ్య, ఎన్ఎఫ్ఐ డబ్బులు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, మండల సహాయ కార్యదర్శి ఎం డి మార్బుల్ మండల అధ్యక్షుడు శివ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి చేతుల మీదుగా నూతన డైరి ఆవిష్కరణ



**సంగారెడ్డి ,జనవరి 25, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**


జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా 'తెలంగాణ అగ్రి డాక్టర్స్ అసోసియేషన్' డైరీ -2025 మరియు క్యాలెండర్ అవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు ఈ సందర్భంగా మాట్లాడు తూ వ్యవసాయ అధికారులు అందరు రైతులకు అందుబాటులో ఉంటు సలహాలు, సూచనలు అందజేయాలని సూచించారు. ఈ సందర్భంగా అందరికి 2025 నూతన సంవత్సరము శుభాకాంక్షలు తెల్పారు. ఈ కార్యక్రములో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ. శివప్రసాద్ చైర్మన్-అగ్రిడ్రాక్టర్స్ అసోసియేషన్.అంబికాసాని ,రాజు. వ్యవసావం అధికారులు శ్రీనివాస్ ప్రసాద్. ఉష. ప్రవీన. సంధ్య. సుందరి. ఉషశ్రీ. నెలవంక. శ్రీకాంత్. రాహుల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీడీపీఓ, అంగన్వాడీ టీచర్ సస్పెన్షన్.!



**కల్హే ర్. 25. జనవరి ప్రజా జ్యోతి**

నారాయణఖేడ్ ఇన్చార్జి సీడీపీవో సుజాత, వెంకటా పూర్ అంగన్వాడీ టీచర్ అంబికలను సస్పెన్షన్ చేస్తూ జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఉత్తర్వులు జారీ చేశారు. వెంకటాపూర్ అంగన్వాడీ కేంద్రంలో భవనం పైకప్పు పెచ్చులు ఊడిపోయి ఐదుగురు చిన్నారులు గాయాలపాలు కావడంతో అందుకు బాధ్యులుగా అంగన్వాడీ టీచర్, ఇన్చార్జి సీడీపీవోలను సస్పెన్షన్ చేశారు. జిల్లాలో ప్రమాదకరంగా ఉన్న ప్రతి ఒక్క అంగన్వాడీ కేంద్రాల సమాచారం అందించాలని సూచించారు.



**శంకర్ పల్లి జనవరి 25 (ప్రజా జ్యోతి )**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా చైన్ లింక్ లైట్లతో ముస్తాబైన శంకర్పల్లి మండల తాసిల్దార్ కార్యాలయం

## మున్సిపల్ లో ఊరెళ్ళ గ్రామ విలీనాన్ని వెనక్కి తీసుకోవాలి

**– చేవెళ్ల మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్**



**చేవెళ్ల జనవరి 25(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మున్సిపల్ లో ఊరెళ్ల గ్రామాన్ని కలిపే నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని మాజీ వైస్ ఎంపిపి కర్నె శివ ప్రసాద్ అన్నారు. శనివారం పూరెళ్ళ గ్రామాన్ని మున్సిపల్ లో కలపొద్దని చేవెళ్ల మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ లు ఎండి జహంగీర్, ఉరడి నర్సింలు, మాజీ ఉప సర్పంచ్ విట్టలయ్య, వార్డు సభ్యులు, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు, శాసన సభ్యులు కాలే యాదయ్యను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.ఎమ్మెల్యే స్వగ్రామం చించల్ పెట్ కు సుమారు ఐదు వందల మంది గ్రామస్తులతో కలిసి వెళ్లి ఈ మేరకు ఆయనకు విన్నవించారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కర్ని శివప్రసాద్ మాట్లాడుతూ.. ఊరేళ్ల గ్రామం ఇంకా గ్రామీణ పల్లె వాతావరణం గానే ఉందన్నారు. 300 మంది ఉపాధి హామీ కూలీలు రోజు కూలీ పనులకు వెళ్తారన్నారు. మున్సిపల్ లో గ్రామంను కలిపితే ఉపాధి హామీ పథకం గ్రామంలో రద్దవు తుందన్నారు. మున్సిపల్ లో మా గ్రామాన్ని కలిపితే అన్ని విధాలుగా నష్టం జరుగుతుందని తెలిపారు. గ్రామానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే ప్రత్యేక నిధులు ఆగిపోతయాని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి పన్నులు, వ్యాపార పన్నులు విపరీతంగా పెరిగిపోతయాని వివరించారు. అదేవిధంగా ఊరేళ్ల గ్రామం చేవెళ్ల రెవెన్యూ కు చాలా దూరంగా ఉందని అన్నారు. చేవెళ్లకు అత్యంత సమీపంలో ఉండి, రెవెన్యూ కలిసి ఉన్న మల్లారెడ్డి గుడా, కందవాడ, పల్గుట్ట, పామేన గ్రామాలను వదిలి మా ఊరేళ్ల గ్రామాన్ని మున్సిపల్ లో కలపడం సహేతుకంగా లేదన్నారు. మా గ్రామస్థుల అభిప్రాయాలు,మనోభావాలు గౌరవించాలని ఎమ్మెల్యే యాదయ్యకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం మొండిగా ఊరేళ్లను మున్సిపల్ లో కలిపేందుకు ముందుకు వెళ్తే అవసరమైతే ఆమరణ నిరాహారదీక్షలకు దిగుతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉరెళ్ళ గ్రామస్తులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల సంరక్షణపై అవగాహన కల్పించడమే లక్ష్యం

**ముషీరాబాద్, జనవరి 25 (ప్రజా జ్యోతి) :**



వీధి కుక్కల పట్ల ప్రేమను పెంపొందించడంతో పాటు, వాటి సంరక్షణ గురించి అవగాహన కల్పించడమే తమ సంస్థ లక్ష్యం అని బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్ వ్యవస్థాపకురాలు అమల అక్కినేని అన్నారు. ఈ మేరకు శనివారం దోమల్‌గూడలోని చైతన్య విద్యాలయంలో బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్, మార్స్ పెట్‌కేర్ సంయుక్తంగా నిర్వహించిన 'లవ్ మైఇండీ డాగ్ షో' మూడవ ఎడిషన్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పెంపుడు జంతువుల సంక్షేమానికి తమ కంపెనీ కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆ లక్ష్యాన్ని సాధించడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఈ షోలో యంగ్, వైజ్ ఇండీ, గ్రేట్ ఇండీ వంటి విభాగాలలో పోటీలు జరిగాయి. విజేతలకు మార్స్ పెట్‌కేర్ ఇండియా ఎండీ సలీల్ మూర్తితో కలసి అమల బహుమతులు అందజేశారు. పోటీలతో పాటు, పెంపుడు జంతువుల సంరక్షణ గురించి అవగాహన కల్పించే కార్యక్రమాలతో పాటు పశువైద్య సలహాలు అందించారు. వందలాది మంది వీధి కుక్కల ప్రేమికులు తమ ఇంటి కుక్కలతో పాల్గొన్నారు.

# లయోలా అకాడమీలో ఘనంగా ముగిసిన 9 వ స్నాతకోత్సవం

**జనవరి 25(ప్రజా జ్యోతి):**




లయోలా అకాడమీలో 9వ స్నాతకోత్సవం జనవరి 25 న అకాడమీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి, గౌరవ అతిధిగా ఉస్మానియా యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్, ప్రొఫెసర్ కె. శశికాంత్ గారు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అకాడమీ ప్రతినిధులు అతిధులను ఎన్.సి.సి. విద్యార్థుల గౌరవవందనం మరియు పూర్ణ కుంభంతో స్నాతకోత్సవ ప్రాంగణానికి స్వాగతం పలికారు. కార్యక్రమం ప్రార్ధనాగీతం, అతిధుల జ్యోతి ప్రజ్వలన మరియు కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ డా. ఎ. ఫ్రాన్సిస్ జేవియర్ స్వాగత ఉపన్యాసంతో ప్రారంభమైంది. ప్రిన్సిపల్ ఫాదర్ డా. ఎన్. బి. బాబు మాట్లాడుతూ విద్యార్థులు ఆయారంగాలలో అభివృద్ధి చెంది బావితరాలకు ఆదర్శంగా నిలవాలని అభిలషించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధి ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితంలో క్రమశిక్షణతో మెలగాలని, ప్రస్తుతం మారుతున్న టెక్నాలజీకి అను గుణంగా తమ నైపుణ్యాలను పెంచుకుంటూ విద్యార్థులు జీవితంలో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని. తద్వారా తల్లిదండ్రులకే కాక దేశానికి కూడా గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. గౌరవ అతిధి ప్రొఫెసర్ కె. శశికాంత్ గారు మాట్లాడుతూ లయోలా అకాడమీ తమ విద్యార్థులకు మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఉన్నత విద్యను అందిస్తుందని దీని ద్వారా ఇతర కళాశాలలకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఆయా విభాగాలకు చెందిన 33 మందికి విద్యారులకు గోల్డ్ మెడల్స్, 987 మంది డిగ్రీ, 180మంది పిజి విద్యార్థులకు ఈ స్నాతకోత్సవంలో డిగ్రీలను ప్రధానం చేయటం జరిగింది. తదనంతరం విద్యార్థులు స్నాతకోత్సవ ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఫాదర్ డా. తోమాస్, వైస్ ప్రిన్సిపల్స్ ఫాదర్ డా. ఎ.ఎమ్. జోసెఫ్ కుమార్, ఫాదర్ అరుల్ జోతి, ఫాదర్ అంతోని ప్రభు, అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ పి.సుధాకర్, శిరీష, స్టూడెంట్ కౌన్సిల్ ఇంచార్జ్ సరస్ చంద్ర, అకాడమీ డీన్స్, వివిధ విభాగాల హెచ్ వో డిలు, అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను అభినంధించారు.

# అటారి-వాఘా సరిహద్దులో గణతంత్ర దినోత్సవాన్ని వేడుక

**-సరిహద్దు భద్రతా దళంతో చేరిన నిక్టూన్స్ మోటు పాట్లు**

**- అటారి-వాఘా సరిహద్దులో జెండా ఎగురవేసే కార్యక్రమంలో బీఎస్ఎఫ్ జవాన్లతో పిల్లల అభిమాన నిక్టూన్స్ మోటు, పాట్లు**

**శేరిలింగంపల్లి,జనవరి 25 (ప్రజాజ్యోతి):**



గణతంత్ర దినోత్సవం అనేది మన దేశాన్ని చాలా ప్రత్యేకంగా చేసే భారత రాజ్యాంగంలోని సమానత్వం,స్వేచ్ఛ విలువలను వేడుక చేసుకునే సమయం.ఈ సంవత్సరం నిక్ ఇండియా అటారి-వాఘా సరిహద్దులో సరిహద్దు భద్రతా దళం బి ఎస్ ఎఫ్ తో కలిసి ఈ దినోత్సవాన్ని వేడుక చేసుకుంది. పిల్లలను అర్థవంతమైన మార్గాల్లో నిమగ్నం చేసే తన సంప్రదాయానికి అనుగుణంగా నిక్ ఇండియా, పిల్లలు మరియు వారికి ఇష్టమైన నిక్టూన్‌లైన మోటు, పాట్లూ లను మన ధైర్యవంతులైన జవాన్లతో కలిసి గర్వం, ఆనందంతో నిండిన రోజును అనుభవించడానికి తీసుకువచ్చింది. హాస్యం, ఉల్లాసభరితమైన చతురతకు పేరుగాంచిన, అంతా ఎంతగానో అభిమానించే మోటు, పాట్లు జనంతో కలిసి ఉత్సాహంగా నినాదాలు చేయడంతో శనివారం ప్రారంభమైంది.వీచే గాలి అంతటా ఆనందోత్సాహం నిండి పో యింది.అది అందరినీ శక్తితో నింపింది. వేడుక తర్వాత జాతీయ జెండాను ఎగురవేశారు. వెనుక నుంచి సరిహద్దు కనిపిస్తుంటే, త్రివర్ణ పతాకం రెపరెపలాడుతుండగా రౌండ్ టేబుల్ ఇండియా ఎఫ్‌టిఇ స్కూల్ పిల్లలతో పాటుగా మోతు, పాట్లు బిఎస్ఎఫ్ జవాన్లతో కలిసి గర్వంగా నిలబడ్డారు - గణతంత్ర దినోత్సవ స్ఫూర్తికి నిజమైన చిహ్నం ఐక్యత, దేశానికి సేవ చేసే వారి పట్ల గౌరవం. రౌండ్ టేబుల్ ఇండియా ఏరియా 18 చైర్మన్ అంతర్‌ప్రీత్ సింగ్ సహాని, అమృత్ సర్ రౌండ్ టేబుల్ ఛైర్మన్ టీఆర్ నితిన్ మెహ్రా మాట్లాడుతూ, ఎఫ్ టి ఎస్ స్కూల్ ఆఫ్ రౌండ్ టేబుల్ ఇండియా నుండి మా పిల్లలు నిక్ ఇండియా మరియు బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బిఎఫ్ ఎస్) తో కలిసి అటారి-వాఘా సరిహద్దులో గణతంత్ర దినోత్సవాన్ని వేడుక చేసుకోవడం ఒక అద్భుతమైన అనుభవం" అని అన్నారు. "ముఖ్యంగా వారికి ఇష్టమైన మోటు, పాట్లూతో వేడుకను దగ్గరగా చూడటం అనేది గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతకు వారు నిజంగా అనుసంధానం అయినట్లు, గర్వంగా మరియు ఉత్సాహంగా ఉన్నట్లు భావించేలా చేసింది" అని అన్నారు.

# విద్యార్థులతో పనులు చేయిస్తున్న ముగ్గురు ఉపాధ్యాయులు సస్పెన్షన్

**-కలెక్టర్ ఆదేశాలతో సంగారెడ్డి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యా ఉపాధ్యాయులను సస్పెన్షన్ చేసిన జిల్లా విద్యాధికారి**

**సంగారెడ్డి , జనవరి 25 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**



సంగారెడ్డి పట్టణంలోని ఏపీహెచ్ బి కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో పాఠశాల ఆవరణలోని క్రీడా మైదానంలో పనులు చేయిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశాల మేరకు ముగ్గురిని సస్పెన్షన్ చేస్తూ జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం పాఠశాల సమయంలో పాఠశాల క్రీడా మైదానంలో ఉన్న రాళ్లు ఇతర సామాగ్రిని విద్యార్థుల తో పని చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వెంటనే కలెక్టర్ క్రాంతి వల్లూరు స్పందించారు. చదువుకునే చిన్న విద్యార్థులతో పనులు చేయించడం చట్టబడుద్దామని, ఉపాధ్యాయురాళ్లు విద్యార్థులతో పనులు చేయించకూడదని వెంటనే సంబంధిత ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి ని ఆదేశించడంతో విచారణ జరిపిన జిల్లా విద్యాధికారి ఇందుకు కారణమైన పాఠశాల కు చెందిన ముగ్గురు ఎస్జిటి ఉపాధ్యాయులు మంజుల, శారద, నాగమణిలను సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సంబంధిత సమస్యపై కార్మిక శాఖ అధికారులతో విచారణకు కలెక్టర్ ఆదేశించారు.

# సంక్షేమ పథకాల అమలుకు నేడు అట్టహాసంగా శ్రీకారం

**– అధికారులకు దిశా నిర్దేశం చేసిన కలెక్టర్**

**సంగారెడ్డి , జనవరి 25, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం నుండి శ్రీకారం చుట్టడం జరుగుతోందని కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు .ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రతిష్టాత్మక నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం చేపట్టాల్సిన చర్యల గురించి తెలియజేశారు. అనంతరం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి మండలంలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు . ఎంపిక చేసిన ప్రతీ గ్రామంలోనూ పథకాల ప్రారంభోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేదిక, షామియానా, తాగునీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లను చేయాలన్నారు. ప్రజాప్రతినిధులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించాలని, మధ్యాహ్నం ఒంటి గంటకు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టాలన్నారు. ఎంపిక చేసిన గ్రామంలోనే నాలుగు పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశంతో కూడిన వీడియోను ప్రదర్శించాలన్నారు. ఒక్కో పథకానికి గాను ప్రత్యేకంగా ఒక్కో బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార భద్రత కార్డులకు తహసీల్దార్ నేతృత్వంలో, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపీడీఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి నేతృత్వంలో, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి గాను ఏ.పీ.ఓ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను నియమించాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు ఓవరాల్ ఇంచార్జీలుగా వ్యవహరిస్తూ నాలుగు సంక్షేమ



పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గ్రామాలకు వెళ్ళడానికి ముందే ఆయా పథకాలకు సంబంధించిన లబ్దిదారుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జాబితాలో నూటికి నూరు శాతం అర్హులు మాత్రమే ఉండేలా సరి చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనర్హులు ఉండకూడదని అన్నారు. ప్రజాపాలన గ్రామ సభల సందర్భంగా వచ్చిన దరఖాస్తులను సైతం పరిశీలించి, ఆయా పథకాల కింద అర్హుల పేర్లను జాబితాలో చేర్చాలని, పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలోనే వారికి కూడా పథకాల మంజూరీకి సంబంధించిన ప్రొసీడింగ్స్ అందించాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా తప్పనిసరి లబ్ది చేకూరేలా చొరవ చూపాలని అన్నారు. అదే సమయంలో అనర్హులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి విమర్శలు, ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూరేలా చూడాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో జాగల్ కొత్త అత్యాధునిక కార్పొరేట్ కార్యాలయాన్ని ప్రారంభించింది

**– 17,500 చదరపు అడుగుల వర్క్‌స్పేస్ 400 మందికి పైగా ఉద్యోగులకు వసతి**

**–కంపెనీ కార్యాలయంలో ఆటోమేటెడ్ స్టాండింగ్ డెస్క్‌లు, సౌండ్‌ప్రూఫ్ ఫోన్ బూత్‌లు గ్రీన్ స్పేస్‌లు వంటి ఆధునిక మౌలిక సదుపాయాలు**

**శేరిలింగంపల్లి,జనవరి 25 (ప్రజాజ్యోతి):**

భారతదేశంలోని ప్రముఖ మరియు లిస్టెడ్ బి2బి ఫిన్‌టెక్ అయిన జాగల్, ఈరోజు హైదరాబాద్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని వంశీరామ్ సువర్ణ దుర్గా టెక్ పార్క్ లో తన కొత్త కార్పొరేట్ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు ప్రకటించింది. 17,500 చదరపు అడుగుల విస్తారమైన వర్క్‌స్పేస్ కంపెనీ ప్రపంచ కార్యకలాపాలు మరియు ప్రధాన వ్యాపార విధులను మెరుగుపరచడానికి రూపొందించబడింది. హైదరాబాద్‌లోని జాగల్ యొక్క కొత్త కార్యాలయం ఆసక్తికరమైన మరియు వినూత్నమైన రీతిలో ప్రారంభించబడింది. సెలబ్రిటీ లేదా విఐపికి బదులుగా, రిబ్బన్‌లను బాగా తెలిసిన స్టార్ట్ అప్ ఫౌండర్‌లు కట్ చేశారు. ఈ కొత్త కార్యాలయం 400 మందికి పైగా ఉద్యోగులకు వసతి కల్పించగలదు. అత్యాధునిక కార్యాలయం కార్యాలయం అంతటా పూర్తి ఆటోమేషన్‌ను కలిగి ఉంది. 15వ అంతస్తు కార్యాలయం యొక్క ఎత్తైన గాజు కిటికీల నుండి అందమైన సరస్సుతో సహా నగరం యొక్క అద్భుతమైన దృశ్యాలను చూడవచ్చు. నిష్ణాతులైన నిపుణులు మరియు వ్యాపార నాయకుల కోట్‌లు తలుపులను అలంకరించాయి. ప్రముఖ నిపుణుల పెయింటింగ్‌లు మరియు ఆర్ట్ క్రాఫ్ట్ రిసెప్షన్ ఏరియా మరియు ముఖ్యమైన ఆఫీస్ స్థలాలను అలంకరించాయి. వీఐపీ సందర్శకులకు ఆతిథ్యం ఇవ్వడానికి ప్రపంచ స్థాయి ఎగ్జిక్యూటివ్ లాంజ్ సృష్టించ బడింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ... జాగ్లెలి వ్యవస్థాపకుడు మరియు ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ రాజ్ పి.నారాయణం మాట్లాడుతూ, “హైదరాబాద్‌లో మా కొత్త కార్యాలయం ప్రారంభోత్సవం మా ప్రయాణంలో కీలకమైన క్షణాన్ని సూచిస్తుంది. ఈ అత్యాధునిక కార్యస్థలం



నగరం యొక్క డైనమిక్ టెక్ పర్యావరణ వ్యవస్థ మరియు దాని అసాధారణమైన ప్రతిభ సమూహంలో పెట్టుబడి పెట్టడానికి మా అంకిత భావాన్ని వివరిస్తుంది. సృజనాత్మకత మరియు ఆవిష్కరణలను పెంపొందించడానికి రూపొందించబడిన ఈ కార్యాలయం, పరివర్త నాత్మక ఆర్థిక పరిష్కారాలను ముందుకు తీసుకెళ్లడానికి మా బృందాన్ని శక్తివంతం చేయడానికి ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది, ఎస్ ఏ ఏ ఎస్ ఫిన్‌టెక్ రంగంలో మా నాయకత్వాన్ని మరింత పటిష్టం చేస్తుంది.దీనికి తోడు, జాగ్లే మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ అవినాష్ రమేష్ గోడే?ంది మాట్లాడుతూ... ఈ కార్యాలయం ప్రారంభం జాగ్లే ప్రయాణంలో ఒక ఉత్తేజకరమైన కొత్త అధ్యాయాన్ని సూచిస్తుంది. హైదరాబాద్ యొక్క డైనమిక్ పర్యావరణ వ్యవస్థ మా కార్యకలాపాలను స్కేల్ చేయడానికి ఆవిష్కరణలను నడిపించడానికి ఆదర్శవంతమైన పునాదిని అందిస్తుంది. ఈ అత్యాధునిక సౌకర్యం మా క్లయింట్‌లకు మెరుగైన సేవలందించ డానికి, కొత్త వృద్ధి అవకాశాలను సృష్టించడానికి మా వాటాదారులకు విలువను పెంచడానికి మాకు అధికారం ఇస్తుంది. ఇది మా వ్యాపారం, మా ఉద్యోగులు ఇద్దరూ కలిసి అభివృద్ధి చెందగల వాతావరణాన్ని పెంపొందించడానికి మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

# సమాజ క్షేమం కోసం ‘రన్ ఫర్ రోడ్ సేఫ్టీ’ కార్యక్రమం




**ముషీరాబాద్, జనవరి 25 (ప్రజా జ్యోతి) :**

సమాజ సంక్షేమంతో పాటు పొరస్పృహ పట్ల నిబద్ధతతో ‘రన్ ఫర్ రోడ్ సేఫ్టీ’ అనే కార్యక్రమాన్ని గౌడియం స్కూల్ 10వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించినట్లు స్కూల్ డైరెక్టర్ కీర్తిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ రన్ ను సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించినట్లు తెలిపారు. సురక్షితమైన, బాధ్యతాయుతమైన సమాజం కావాలంటే రహదారి భద్రత చాలా ముఖ్యమని, ప్రజల్లో అవగాహన, ఫిట్‌నెస్, సామాజిక బాధ్యత అనే సంస్కృతిని పెంపొందించడంలో గౌడియం పాఠశాల నిరంతర కృషిని ఎస్పీ ప్రశంసించినట్లు తెలిపారు. 2కే, 5కే, 10కే రన్ విభాగాల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది సహా సుమారు 1000 మంది ఉత్సాహంగా పాల్గొన్నట్లు తెలిపారు.

# శేరిలింగంపల్లి డివిజన్ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన

**– కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి, జనవరి 25 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి డివిజన్ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. అదే విధంగా పురప్రముఖులకు 106 డివిజన్ వాసులకు తెలియజేయునది ఏమనగా గణతంత్ర దినోత్సవ” సందర్భమును పురస్కరించుకుని తేదీ. 26.01.2025 ఆదివారం ఉదయం 09:00 గంటలకు శేరిలింగంపల్లి కార్పొరేటర్ వార్డ్ కార్యాలయ ఆవరణలో పిఏసీ చైర్మన్ శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెకపూడి గాంధీ, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ చే జాతీయ పతాక ఆవిష్కరణ జరుపబడును. ఇట్టి కార్యక్రమము నకు సకాలములో విచ్చేసి జయప్రదము చేయగలరని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఖేలో భారత్



**చేవెళ్ల జనవరి 25(ప్రజా జ్యోతి):**

చేవెళ్లలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఖేలో భారత్ క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నామని ఏబీవీపీ ఖేల్ కన్వీనర్ విజయ్ తెలిపారు. శనివారం అఖిలభారత విద్యార్థి పరిషత్ చేవెళ్ల నగర శాఖ ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి వారు మాట్లాడు తూ... చేవెళ్ల నగరంలో జనవరి 27 28 29 తేదీలలో చేవెళ్ల క్రీడ ప్రాంగణంలో ఖేల్ భారత్ క్రీడలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల నగరంలోని వివిధ కళాశాలలకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నా మన్నారు. కళాశాల విద్యార్థులు ఉపాధ్యా యులు ప్రజా ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖేల్ కో కన్వీనర్ అరవింద్ అఖిల పవని తదితరులు పాల్గొన్నారు.

## రామకోటి రామరాజు చరితార్థులు గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

**- ఆయన రామభక్తి అమోఘం అని కొనియాడారు.**

**రాయపోల్ జనవరి 25 ప్రజా జ్యోతి**



భద్రాచల దేవస్థానమే అపర రామదాసుగా కీర్తించి సన్మానించిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజును శని వారం నాడు గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామ నామమే ప్రాణమని నమ్మి నేడు తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్, అమెరికా లాంటి ప్రాంతాలలో సైతం రామ నామాలను లిఖింప జెపిస్తూ వారికి ఆధ్యాత్మిక మార్గం వైపు తీసుకెళ్తున్న రామకోటి రామరాజు జీవితం ధన్యం అని కొనియాడారు. చదువు రాని వారితో సైతం కోట్లాది సంఖ్యలో రామ నామాలను లిఖింప జేసిన ఘనత రామకోటి రామరాజుదే అన్నారు. ఆయన గత 25సంవత్సరాల నుండి చేస్తున్న నిర్విరామ సేవలు అమోగం అని ప్రత్యేక సన్మాన ప్రతం అందజేసి ఘనంగా సన్మానించారు.

## అరచేతిలో మూడు అంగుళాల మువ్వన్నెల జెండా

**- చిత్రించి దేశభక్తిని చాటుకున్న రామకోటి రామరాజు**

**రాయపోల్ జనవరి 25 ప్రజా జ్యోతి**



అరచేతిలో మూడు అంగుళాల మువ్వన్నెల జెండాను ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం నాడు అద్భుతంగా చిత్రించి దేశభక్తిని చాటుకున్నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడు రకాల పప్పు దినుసులు ఎర్రపప్పు, బియ్యం, పెసర్లు ఉపయోగించి తయారు చేశానన్నాడు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవము

**- తాడి బోయిన రామస్వామి యాదవ్**

**శేరిలింగంపల్లి,జనవరి 25 (ప్రజాజ్యోతి):**





జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని కొండాపూర్ డివిజన్ పరిధిలో గల న్యూ బ్లూమ్ హైస్కూల్ సఫారీ నగర్ నందు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్ గారు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ పూలపల్లి వెంకటరమణ విశ్రాంత డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గారు విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...భారత ఎన్నికల కమిషన్ వారు జనవరి 25ను జాతీయ ఓటర్ల దినోత్సవము గా 2011వ సంవత్సరము నుండి ఒక నినాదంతో నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం ఓటింగ్ వంటిది ఏదీ లేదు నేను కచ్చితంగా ఓటు వేస్తాను అనే నినాదంతో నిర్వహిస్తున్నారు.దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ మరియు ప్రయివేటు పాఠశాలలు మరియు కళాశాలలో అవగాహన కార్యక్రమాలలో భాగంగా వక్తృత్వ, వ్యాస రచన, చిత్రలేఖనం పోటీలు అలాగే ర్యాలీలు నిర్వహిస్తుంటారు అని అన్నారు.జనవరి 1వ తేదీన, ఏప్రిల్ 1వ తేదీన, జూలై 1న,అక్టోబరు 1వ తేదీల నాటికి 18 సంవత్సరముల వయసు నిండిన ప్రతి ఒక్క భారతీయ యువతీ, యువకులకు ఓటును నమోదు చేసుకునే అవకాశం కల్పించింది. దీని కొరకు నేషనల్ ఓటర్ల సర్వీసు పోర్టల్ లో ఫార్మ్ నెంబరు 6 ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చు. లేదా వివరాలు నింపిన ఫార్మ్ నెంబరు 6ను వ్యక్తిగతంగా ఎలక్ట్రోలర్ రిజిస్ట్రేషన్ ఆఫీసరు,సహాయ ఎలక్ట్రోలర్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ల కార్యాలయాలలో అందజేయడం గానీ లేదా పోస్ట్ ద్వారా పంపడం గాని చేయవచ్చు. ఫార్మ్ నెంబరు 6 ఈ ఆర్ ఓ, ఏ ఈ ఆర్ ఓ,బూత్ లెవల్ ఆఫీసరు కార్యాలయాలలో ఉచితంగా పొందవచ్చు.ఎటువంటి సహాయానికైనా 1950 నెంబరుకు ఫోను చేసి సహాయము పొందవచ్చును అని తెలిపారు.ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యము అర్హులైన పౌరులందరికీ ఓటు హక్కును కల్పించడం మరియు ఎక్కువ శాతం ఓటర్లు ఎన్నికలలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకునే టట్లు చూడటం. ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఉన్న హక్కులలో ముఖ్యమైన హక్కు ఓటు వేయడం ఒకటి. ఓటు మన అభిప్రాయాలను వ్యక్తపరచేందుకు మరియు ప్రభుత్వాల పనితీరుపై తమ తీర్పును వెల్లడించేందుకు ఉపకరిస్తుంది అని అన్నారు.ప్రతి ఒక్కరూ నిర్భయముగా, నిర్భీతిగా, స్వేచ్ఛయుత వాతావరణంలో కుల,మత, ప్రాంతాలకు అతీతంగా, ఎటువంటి ప్రలోభాలకు ఆకర్షితులు కాకుండా, సత్ప్రవర్తన, సేవానిరతి, ఎటువంటి నేర చరిత్ర లేనటువంటి నీతి, నిజాయితీ కలిగిన మరియు జవాబుదారీ తనము కలిగిన అభ్యర్థులను ఎన్నుకోవలసిన సామాజిక బాధ్యత ప్రతి ఓటరు మీదా ఉంది అని తెలిపారు.పోటీ చేసే అభ్యర్థులందరూ ఓటరుకు నచ్చని యెడల నోటాకు ఓటు వేసే అవకాశం కూడా భారత ఎన్నికల కమిషన్ వారు కల్పించారు. ఈరోజు భారత ఎన్నికల కమిషన్ ఆవిర్భావ దినోత్సవం.భారతదేశంలో ఎన్నికలు సజావుగా, నిష్పక్షపాతముగా నిర్వహించేందుకు రాజ్యాంగం ద్వారా 1950 జనవరి 25న ఏర్పాటు చేసిన స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన వ్యవస్థ ఎన్నికల కమిషన్.ఇది ప్రభుత్వ నియంత్రణకు లోబడి ఉండదు. దేశంలో రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, లోకసభ,రాజ్యసభ,రాష్ట్రాల శాసనసభలు మరియు శాసనమండలులకు జరిగే ఎన్నికలను కమీషన్ నిర్వహిస్తుంది. ఎన్నికల నిర్వహణలో పర్యవేక్షణ, మార్గనిర్దేశకత్వం, నియంత్రణ చేయవలసిన బాధ్యతను రాజ్యాంగం కమిషనుపై ఉంచింది. ఎన్నికల కమీషన్ అధినేతను ప్రధాన ఎన్నికల కమీషనరు అంటారు.కమీషను ఏర్పడిన తొలినాళ్ళలో కేవలం ఒక్కరే కమీషనరుగా ఉండేవారు. 1993 అక్టోబరు 1వ తేదీ నుండి మరొక యిద్దరిని చేర్చి త్రిసభ్య కమీషనుగా మార్చింది. ఈ ముగ్గురు కమీషనర్లతో పాటు ఢిల్లీలో ఉన్న కమీషను కార్యాలయంలో కొంతమంది డిప్యూటీ కమీషనర్లు మరియు 300 మంది అధికారులు మరియు సిబ్బంది ఉంటారు. అలాగే రాష్ట్రాలలో కూడా రాష్ట్ర ఎన్నికల కమిషన్ రాష్ట్రంలోని లోకల్ బాడీల ఎన్నికలు నిర్వహిస్తూ ఉంటుంది. భారత ప్రధాన ఎన్నికల కమిషనరుచేత రాష్ట్రాలలో నియమింపబడే ముఖ్య ఎన్నికల అధికారి, కొందరు సహాయక సిబ్బంది ఉంటారు. ఎన్నికల సమయంలో మాత్రము ఎన్నికల నిర్వహణలో పాల్గొనేందుకు అవసరమైన 50 లక్షల పైచిలుకు సిబ్బంది యావత్తు ఎన్నికలు ముగిసే వరకు కమీషను అదుపాజ్ఞలలో ఉంటారు. ఎన్నికల కమీషనర్లను రాష్ట్రపతి నియమిస్తారు. పదవీకాలం ఆరు సంవత్సరాలు లేదా 65 సంవత్సరాల వయసు వచ్చే వరకు ఉంటుంది.ఈ సందర్భంగా అందరిచేత ఓటరు ప్రతిజ్ఞ చేయించారు.సుకుమార్ సేన్ మొదటి ఎన్నికల కమీషనరుగా పనిచేశారు. ప్రస్తుతం రాజీవ్ కుమార్ 25వ భారత ఎన్నికల ప్రధాన కమీషనరుగా ఉన్నారు అని అన్నారు. ఈ సందర్భంగా పిల్లలచేత వీధులలో ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.ఫణికుమార్ మరియు సభ్యుడు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాయపోల్ మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజాపాలన గ్రామసభలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లో అనార్హులు పేర్లు రావడం పట్ల

**- తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన రాయపోల్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మంకిడి స్వామి**

**రాయపోల్ జనవరి 25 ప్రజా జ్యోతి**



గ్రామసభలలో అనర్హుల పేర్లు జాబితాలో ప్రకటించడం పట్ల తీవ్రస్థాయిలో ప్రజల నుంచి అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయని బిజెపి రాయపోల్ మండల అధ్యక్షులు మంకిడి స్వామి అన్నారు. శనివారం రాయపోల్ తహసిల్దార్ కార్యాలయంలో అర్హులకే ప్రభుత్వ పథకాలు అందించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 26 నుంచి అమలు చేసే ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు నాలుగు పథకాలలో నిజమైన అర్హులకే అందించాలన్నారు. ఇటీవల గ్రామాలలో జరిగిన గ్రామసభలో అనర్హుల పేర్లు జాబితాలో రావడం పట్ల ప్రజలు అధికారులను నిలదీసి గ్రామసభలను అడ్డుకున్నారు. చాలా గ్రామాలలో గ్రామసభలలో తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ రసాభాసగా కొనసాగాయి. ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి కోసమే నూతన పథకాలను ప్రవేశపెడుతున్నామని చెప్పుకోవడం కాదు, అది ఆచరణలో ఉండాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో గుంట భూమి లేని నిరుపేద వ్యవసాయ కూలీలకే అందిస్తామని చెప్పి జాబితాలో మాత్రం భూమి ఉన్న మహిళల పేర్లు రావడం విడ్డూరమన్నారు. జాబితాలో పేరు ఉన్న మహిళల పేరు మీద కాకుండా వారి కుటుంబ సభ్యుల పేర్ల మీద భూములు ఉన్నాయన్నారు. అలాగే జాబ్ కార్డు ఉండి 2023- 24 ఆర్థిక సంవత్సరంలో 20 రోజులు ఉపాధి హామీ పనిచేసి ఉన్న వారికే పథకం వర్తిస్తుందనే నియమాన్ని తీసివేసి జాబ్ కార్డు కలిగి ఉండి భూమిలేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వర్తింపచేయాలన్నారు. ఈ నాలుగు పథకాలలో కూడా పారదర్శకంగా నిజమైన అర్హులకే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రవీందర్ రెడ్డి, ఆర్టీ సెల్ జిల్లా కన్వీనర్ నీల చంద్రం, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్వేల్ రామచంద్రం, మాజీ మండల అధ్యక్షులు వెంకట్ గౌడ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు స్వామి, ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు కరుణాకర్, నాయకులు భాస్కర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, కృష్ణ, గణేష్, నరేష్ గౌడ్, వెంకట్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ఎంతో ప్రాముఖ్యమైనది తాసిల్దార్ ఆంజనేయులు, ఎస్సై రంజిత్ రెడ్డి

కౌడిపల్లి ప్రజా జ్యోతి జనవరి 25

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు పౌరులకు ఎంతో ప్రాముఖ్యమని తాసిల్దార్ ఆంజనేయులు అన్నారు. శనివారం 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో ర్యాలీ స్థానిక బస్టాండ్ వద్దకు నిర్వహించారు. పై కార్డులు చేత పట్టుకొని విద్యార్థులు ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేస్తూ నినాదాలు చేశారు అనంతరం బస్టాండ్ ఆవరణలో మానవహారం నిర్వహించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు .ఈ సందర్భంగా తాసిల్దార్ ఆంజనేయులు ఎస్సై రంజిత్ రెడ్డి ,లు మాట్లాడుతూ ప్రజాస్వామ్య నిర్మాణంలో ఓటుకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఓటు ద్వారా అవినీతి లేని పాలనను నిర్మించుకోవచ్చు అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థి దశ నుండే ఓటు , ప్రజాస్వామ్య




విలువలు తెలుసుకోవాల్సిన ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో , ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట సుబ్బయ్య ,డిప్యూటీ తాసిల్దార్ మహమ్మద్ జహీర్, ఆర్ ఐ శ్రీహరి, కళాశాల నరేందర్ రెడ్డి అధ్యాపక బృందం ,విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు ఓటర్ల చేతుల్లో ఉంది జాతీయ ఓటర్స్ దినోత్సవంలో ప్రతిజ్ఞ

– ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇ శాంభవి

వనపర్తి, జనవరి 25 (ప్రజా జ్యోతి):

దేశ భవిష్యత్తు ఓటర్ల చేతుల్లో ఉందనీ, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకొని సక్రమంగా వినియోగించుకోవాలని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ.శాంభవి అన్నారు. వనపర్తి జిల్లాలోని శ్రీనివాసపురంలో శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని వనపర్తి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇ.శాంభవి ఆధ్వర్యంలో మన ఓటు మన హక్కు అని ఓటు ప్రాముఖ్యతపై విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు. పాఠశాలలో విద్యార్థుల వివరాలు ఒక్కసారి నమోదైతే భవిష్యత్తులో మళ్లీ మార్చుకోవడానికి అవకాశం లేదని ఈ సంధర్భంగా తెలిపారు. దేశ భవిష్యత్తు ఓటర్ల చేతుల్లో ఉందనీ, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకొని సక్రమంగా వినియోగించుకోవాలనీ సూచించారు. అదే విధంగా ఉపాధ్యాయులు రాజేశ్వరి, శ్వేతలు మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటర్ నమోదు చేయించి, ఓటు హక్కును



వినియోగించుకోవాలని సూచించారు. ఓటు అనేది పౌరుడి హక్కు మాత్రమే కాదు, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు. మీ అభిప్రాయం ప్రభుత్వానికి చేరాలంటే, పాలసీ మేకింగ్‌లో మీ వంతు పాత్ర ఉండాలంటే, ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు వేయాలన్నారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని జరుపుకుంటారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

– నామినేటెడ్ పదవులలో బీసీలకు ప్రాధాన్యం ఇవ్వండి
– సింగిల్ విండో ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించాలి
– బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

వనపర్తి, జనవరి 25 (ప్రజా జ్యోతి):




బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సమగ్ర కులగణన చేపట్టిందని, దాని ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు పెంచాలని కోరారు. రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీల హృదయాల్లో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించు కుంటారని ఆశిస్తున్నామన్నారు. నామినేటెడ్ పదవుల విషయంలో ఉమ్మడి జిల్లా బీసీ నాయకులకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఇప్పటివరకు రాష్ట్ర స్థాయి పదవులు దాదాపు10 మందికి ఇవ్వగా అందులో ఒక్క పదవీ కూడా బీసీలకు ఇవ్వలేదని, ఈ విషయంపై ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు కూడా మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. త్వరలో భర్తీ చేయనున్న ప్రభుత్వ పదవులలోనైనా బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డిని కోరారు. సింగిల్ విండో ఎన్నికల్లో డైరెక్టర్లకు రిజర్వేషన్లు కల్పించిన ప్రభుత్వాలు అధ్యక్షులకు మాత్రం కల్పించలేదని, దీంతో రాష్ట్రమంతటా ఒకే సామాజిక వర్గం వారు ఆధిపత్యం చెలాయిస్తూ ఎస్సీ, ఎస్టి, బీసీలను రాజకీయంగా అణచివేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వంలో నైనా సింగిల్ విండో ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. బీసీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగడంతో పాటు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. బీసీలను ఐక్యంచేసేందుకు త్వరలో ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా బీసీల చైతన్య యాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, పెద్ద మందడి మండల అధ్యక్షుడు రమేష్ సాగర్, నాయకులు రాఘవేందర్ గౌడ్, దేవర శివ, రామన్ గౌడ్, వసంత చారి, గౌతమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మేజరు తన ఓటు హక్కును సద్వినియోగ పరచుకోవాలి

– తహసిల్దార్ గ్రేసీ బాయ్.



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి

ప్రజాస్వామ్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు విధిగా ఓటు హక్కు వినియోగించుకోవడం హక్కు తో పాటు వారి విధి అని, ప్రజాస్వామ్య పరిరక్షణకు దేశాభివృద్ధికి ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని పెద్ద శంకరంపేట మండల తహసీల్దార్ గ్రెసి బాయ్ అన్నారు.. 75 వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులతో కలిసి మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు "ఓటు విలువ తెలుసుకో".. నీ తలరాత మార్చుకో"అంటూ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి, ఓటు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకునేలా వివరించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గ్రేసీ బాయ్.. ఎంఈఓ వెంకటేశం.. ఆర్ ఐ రమేష్ ఏఎస్ఐ సునీత మరియు వివిధ పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు.. పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు భారీ బందోబస్తు:డిఎస్పి నల్లపు లింగయ్య

– హెలిపాడ్ స్థలాన్ని,బందోబస్తు ఏర్పాట్లు పరిశీలిస్తున్న: డిఎస్పి







నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి25:

నారాయణపేట జిల్లా కోస్గి మండలం, చంద్రవంచ గ్రామంలో ఆదివారం రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ ఎనముల రేవంత్ రెడ్డి గారు పర్యటించి ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కొత్త పథకాలను లాంఛనంగా ప్రారంభించనున్నారు.సీఎం పర్యటన సందర్భంగా డిఎస్పీ ఎన్ లింగయ్య, జిల్లా అధికారులు చంద్రవంచ గ్రామ శివారులో హెలిపాడ్ స్థలాన్ని పరిశీలించి, బందోబస్తు ఏర్పాట్ల గురించి పోలీసు అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ లు దస్రు నాయక్,రామ్ లాల్, రాజేందర్ రెడ్డి,ఎస్ఐ బాలరాజు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కోస్గికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక:కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది బీములు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి25:**



నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నారాయణపేట జిల్లా కోస్గి మండల పరిధిలోని చంద్రవంచ గ్రామానికి నాలుగు పథకాలను ప్రారంభించ డానికి వస్తున్నట్లు కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది బీములు ఒక ప్రకటనలో తెలిపారు. కొడంగల్ నియోజక వర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజా ప్రతి నిధులు యువ నాయకులు ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన తెలిపారు.

## విశేషంగా ఆకట్టుకున్న చిన్నారుల విన్యాసాలు




**వనపర్తి, జనవరి 25 ప్రభాతవార్త:**

వనపర్తి పట్టణంలోని ఢిల్లీ వరల్డ్ పబ్లిక్ స్కూల్ వారి ఆధ్వర్యంలో శనివారం భారత రాజ్యాంగం యొక్క విశిష్టతను తెలియపరుస్తూ పట్టణంలోని న్యూ బస్టాండ్, గాంధీ చౌక్లలో గణతంత్ర దినోత్సవ సాంస్కృతిక కార్యక్రమాలు చేశారు.విద్యార్థుల నృత్య ప్రదర్శన, స్లొగన్స్, స్వాతంత్ర సమరయోధుల వేషధారణ వంటి పలు కార్యక్రమాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారుల నృత్య ప్రదర్శన, దేశం పట్ల వారి యొక్క ప్రేమ, దేశంలో వివిధ జాతులు, మతాలు ఒకటే అని తెలుపుతూ దేశంలో మనుషు లందరూ సమానమే అని సందేశాన్ని తెలుపుతూ నృత్య ప్రదర్శన చేశారు. భారత రాజ్యాంగం యొక్క విశిష్టతను దాని ఆవశ్యకతను తెలియజేస్తూ చాలా అద్భుతంగా చిన్నారులు ఉపన్య సించారు.ఈ కార్యక్రమానికి పోలీసులు సహకరించినందుకు ఢిల్లీ వరల్డ్ స్కూల్ యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సరితా, వనపర్తి పట్టణ ఎస్సై హరి ప్రసాద్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లగచర్ల గ్రామ రైతులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చర్చలు

**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 25( ప్రజా జ్యోతి):**



మల్టీ పర్పస్ ఇండస్ట్రియల్ పార్క్ కోసం అసైన్డ్ భూములకు సంబంధించి దుద్యాల మండలం లగచెర్ల గ్రామ రైతులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చర్చలు నిర్వహించారు. శనివారము వీడియో కాన్ఫరెన్సు హాలు నందు లగచెర్ల గ్రామా రైతులతో భూసేకరణలో ఏవైనా అభ్యంతరాలు తదితర అంశాలపై సమావేశంలో కూలం కుశంగా చర్చించడం జరిగింది. శనివారం మొత్తం 30 మంది రైతులు హాజరయ్యారు. దుద్యాల్ మండలం లగ చెర్ల గ్రామంలో ఉండే రైతులతో చర్చ నిర్వహించి రైతుల సమ్మతాన్ని పొందినట్లు కలెక్టర్ తెలిపారు. సమ్మతి అవార్డు పొందిన రైతులకు ఎకరానికి 20 లక్షలు, 150 గజాల ఇంటి స్థలములో ఇందిరమ్మ ఇల్లు, ఇంటికి ఒక ఉద్యోగం కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్, తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, గ్రంథాల య చైర్మెన్ రాజేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మద్దూర్ మండలంలో బిఆర్ఎస్ నాయకుల మీడియా సమావేశం

**- ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి:మద్దూర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వంచర్ల గోపాల్**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి25:**




నారాయణపేట జిల్లా మద్దూరు మండలంలో ప్రెస్ క్లబ్ లో టిఆర్ఎస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వంచర్ల గోపాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో ప్రజలను చాలా ఇబ్బంది పెడుతుందని అన్నారు.అర్హులైన నిరుపేదలకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఆత్మీయ భరోసా రైతు భరోసా ఇవ్వకుండా ప్రభుత్వ ఉద్యోగులకు ఆర్థికంగా ఉన్న వాళ్లకు ఇస్తున్నారని ఆరోపించారు. గత రెండు దపలుగా రైతు బంధు వేయకుండా ప్రజలను మోసం చేశారని అన్నారు.ఒక్క ఎకరాకు రెండు విడతల రైతు బంధు మొత్తం కలుపుకొని 21 వేల రూపాయలు రైతుబంధు వేయాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అధికారులు ప్రతి గ్రామంలో నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి నిరుపేదలకు న్యాయం చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వానికి అధికారులు వత్తస్సు పలకడం మానుకోవాలని.ఈ సందర్భంగా ఆయన ఆరోపించారు.ఈ కార్యక్రమంలో విజయ భాస్కర్ రెడ్డి, నెల్లి రాములు,నందిపాడు నరేష్, హబీబ్, బాల్ చందర్, దాసు,శ్రీను,తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# నేడు అట్టహాసంగా నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభం

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 25(ప్రజా జ్యోతి):**




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, ఆహార బద్రత(రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, ఆత్మీయ బరోస పథకాలకు ఆదివారము శ్రీకారమ చుట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారము రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం నుండి శ్రీకారం చుట్టడం జరుగుతోందని కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. .ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రతిష్టాత్మక నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం చేపట్టాల్సిన చర్యల గురించి తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి మండలంలో ప్రజాప్రతినిధులను సంప్రదించి వారి సూచన మేరకు ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసుకోవాలన్నారు. ఎంపిక చేసిన ప్రతీ గ్రామంలోనూ పథకాల ప్రారంభోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫ్లెక్సి, సౌండ్ సిస్టం, మైకు వేదిక, షామియానా, తాగునీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లను చేయాలన్నారు. ప్రజాప్రతినిధులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించాలని, మధ్యాహ్నం ఒంటి గంటకు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టాలన్నారు. ఎంపిక చేసిన గ్రామంలోనే నాలుగు పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశంతో కూడిన వీడియోను ప్రదర్శించాలన్నారు. ఒక్కో పథకానికి గాను ప్రత్యేకంగా ఒక్కో బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార భద్రత కార్డులకు తహసీల్దార్ నేతృత్వంలో, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపీడీఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి నేతృత్వంలో, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి గాను ఏ.పీ.ఓ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను నియమించాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు ఓవరాల్ ఇంచార్జీలుగా వ్యవహరిస్తూ నాలుగు సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గ్రామాలకు వెళ్ళడానికి ముందే ఆయా పథకాలకు సంబంధించిన లబ్దిదారుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జాబితాలో నూటికి నూరు శాతం అర్హులు మాత్రమే ఉండేలా సరి చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనర్హులు ఉండకూడదని అన్నారు. ప్రజాపాలన గ్రామ సభల సంధర్భంగా వచ్చిన దరఖాస్తులను సైతం పరిశీలించి, ఆయా పథకాల కింద అర్హుల పేర్లను జాబితాలో చేర్చాలని, పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలోనే వారికి కూడా పథకాల మంజూరీకి సంబంధించిన ప్రొసీడింగ్స్ అందించాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా తప్పనిసరి లబ్ధి చేకూరేలా చొరవ చూపాలని అన్నారు. అదే సమయంలో అనర్హులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి విమర్శలు, ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు సుదీర్, లింగ్యా నాయక్, ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకేర్ ప్రసాద్, డి ఆర్ డి ఎ శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఓహెూ ఇండియా ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్

**చిన్నకోడూర్ , జనవరి 24 (ప్రజా జ్యోతి):**



మండల పరిధి గోనెపల్లి గ్రామంలోని శనివారం ఓహెూ ఇండియా ఆధ్వర్యములో సన్ రైజ్ హాస్పిటల్ సహకారంతో హెల్త్ క్యాపు నిర్వహించారు.ఈ సందర్భంగా జోనల్ మేనేజర్ మధు నాయక్ మాట్లాడుతూ పేద ప్రజల బాగోగుల కోసమే హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వరూప, పంచాయతి కార్యదర్శి జ్యోతి ,ఓహెూ ఇండియా రీజినల్ మేనేజర్లు రామకృష్ణ, రాజు, సన్ రైజ్ హాస్పిటల్ డాక్టర్ ధనలక్ష్మి, ఓయ్ ఇండియా ప్రతినిధులు శిల్పరాజ్, శంకర్ నిఖిత,రేష్మ,రఘు, సంతోష్,డాక్టర్ ల బృందం పాల్గొన్నారు.

# చౌడాపూర్ మండల్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి అనుభవంలో చింతాకంతా కాదు నీది

- మండల ఏర్పాటుకు...మండల అభివృద్ధికి నిదర్శనమే సుధాకర్ రెడ్డి
- తాను మండల ఏర్పాటు చేయకుంటే నీకు అధ్యక్ష పదవే లేదు.
- మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాందాస్ నాయక్, వెంకట్,రాజశేఖర్



చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 25 :

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్పటి అశోక్ కుమార్ శుక్రవారం రోజు పత్రిక ప్రకటనలో చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డిని తాను ఇష్టం వచ్చినట్లు బూతులు మాట్లాడుతూ పదేండ్ల పాలనలో తన గ్రామాన్ని అభివృద్ధి చెయ్యలేదు అని విమర్శించడంతో శనివారం రోజు చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి రాందాస్ నాయక్, తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపల్ వెంకట్,మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మఠం రాజశేఖర్ చౌడాపూర్ మండల కేంద్రంలో ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ... చౌడాపూర్ నూతన మండల కేంద్రాన్ని ఏర్పాటు చేయడంలో సుధాకర్ రెడ్డి పాత్ర అభినందనీయం.అంతేకాకుండా మండల కేంద్రంలో ఉన్న ప్రతిపక్ష నాయకులను,పార్టీ నాయకులను సమన్వయం చేస్తూ తాను చేసిన అభివృద్ధి వర్ణనాతీతం ఆ అభివృద్ధిలో భాగంగానే నూతన మండల ఏర్పాటు కావడం ఆ మండలానికి మండలంలో ఉన్న నాయకులకు నూతన పదవులు రావడం తాను పెట్టిన భిక్షతోనే మండల ఏర్పాటులో కాంగ్రెస్ పార్టీ కొత్త పదవి ఇవ్వడం ఆ పదవికి అధ్యక్షుడిగా నీవు ఎన్నిక కావడం ఆ విషయం మరిచిపోయి నీ ఇష్టానుసారంగా మాట్లాడడం నీకే సిగ్గుచేటు,మా పార్టీ అధ్యక్షులు విమర్శిస్తే ఆకాశం మీద ఉమ్మివేస్తే మరల నీ మీద పడినట్టే అని మా పార్టీ అధ్యక్షుని విమర్శిస్తే ఊరుకోమని ఇక నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులను హెచ్చరించడం జరిగింది.మహేష్ రెడ్డి గత ప్రభుత్వంలో బీటీ రోడ్లను మంజూరు చేయించి ప్రొసీడింగ్ పత్రాలను కూడా అందించి శిలాఫలకాలను వేయించడం జరిగింది. ఎలక్షన్ కోడ్ రావడంతో ఆ పని కాస్త ఆలస్యం అవ్వడంతో మరల ఆ పనిని అధికారుల, కాంట్రాక్టర్లు చేయడంతో గత ప్రభుత్వంలో వేసిన శిలాఫలకాలను ధ్వంసం చేస్తూ మేము చేసినమని నూతన బీటీ రోడ్లకు శంకుస్థాపనలు చేస్తున్న మీరు అభివృద్ధి చేస్తున్నామని వీర్రవీగడం సిగ్గుచేటు అని అన్నారు.వడ్లకు బోనస్ లు ఇవ్వకుండా ప్రతిపక్ష నాయకులను విమర్శిస్తూ బ్రోకర్ల ప్రవర్తిస్తున్నది కాంగ్రెస్ పార్టీ నాయకుల మా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సుధాకర్ రెడ్డి అ అని కాంగ్రెస్ పార్టీ నాయకులను హెచ్చరించడం జరిగింది. సీఎంఆర్ఎఫ్ చెక్కులు అనారోగ్యంతో అప్పుల పాలైన బాధితులకు ఇవ్వకుండా తెచ్చిపెట్టుకొని ఆ చెక్కుల కాలం అయిపోయిన తర్వాత ఇచ్చి బ్యాంకులో డిపాజిట్ చేసుకుంటే ఆ బ్యాంకు మేనేజర్ కాలం చెల్లని చెక్కు అని మరల పిలిచి తనకు ఇవ్వడంతో ఆ బాధితుడి ఆందోళన చెప్పనక్కర్లేదు.మా పార్టీ అధ్యక్షుడు ప్రభుత్వము ఉండగా అలాంటి ఏమైనా తప్పులు చేసి ఉంటే ఒకటి చూపించండి మీలా అభివృద్ధిని మరిచి ప్రతిపక్ష నాయకులను విమర్శించడం తగదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల నర్సింలు,ఎల్పటి శివకుమార్,జుబేర్,ఎరుకలి కృష్ణయ్య,చేవ్వ రమేష్,విక్కీతిరుపతయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# సినిమా రంగంలోకి ఫన్ మోజీ టీమ్ ఆరంగేట్రం

- నూతన ప్రొడక్షన్ హౌస్, వీఎఫ్ఎక్స్ యానిమేషన్ స్టూడియో ప్రారంభం
- ప్రారంభోత్సవంలో పాల్గొన్న సినీనటుడు కిరణ్ అబ్బవరం




హైదరాబాద్,జనవరి25(ప్రజాజ్యోతి) :

ఫన్ మోజీ పేరుతో యూట్యూబ్‌లో అందరిని నవ్వించే టీమ్ అడుగు ముందుకేసి సినిమాలతో ప్రేక్షకుల్ని మెప్పించేందుకు సిద్ధమైందని ఫన్ మోజీ టీమ్ సభ్యులు పేర్కొన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన ప్రొడక్షన్ హౌజ్ వీఎఫ్ఎక్స్ యానిమేషన్ స్టూడియోలో మన్వంతర మోషన్ పిక్చర్స్ మీద కొత్త ప్రాజెక్టులను సినీనటుడు కిరణ్ అబ్బవరం చేతుల మీదుగా ప్రారంభించారు. డెమీ గాడ్ క్రియేటివ్స్ అంటూ వీఎఫ్ఎక్స్ సంస్థను కూడా ప్రారంభించనున్నామని మన్వంతర మోషన్ పిక్చర్స్ అనే ఈ కొత్త ప్రొడక్షన్ హౌస్ లో ఆల్రెడీ ఓ సినిమాను ప్రారంభించినట్టుగా టీమ్ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సుశాంత్ మహాన్, హరీష్, సంతోష్, సుధాకర్ రెడ్డి, సాత్విక్ మీడియాతో ముచ్చటించారు. సుశాంత్ మహాన్ మాట్లాడుతూ.. యూట్యూబ్‌లో మా ఫన్ మోజీకి మిలియన్ల సబ్ స్క్రైబర్లు, బిలియన్ల వ్యూస్ వచ్చాయి. మా అందరినీ ఎంతగానో ఆదరించారు. ఇక ఇప్పుడు మేం సినిమా ప్రొడక్షన్‌లోకి కూడా రాబోతోన్నాం. దాంతో పాటుగా వీఎఫ్ఎక్స్ సంస్థను కూడా లాంచ్ చేయబోతోన్నాం. ఆల్రెడీ మా వీఎఫ్ఎక్స్ సంస్థ డెమీ గాడ్ క్రియేటివ్స్ కిరణ్ అబ్బవరం దిల్ రూబా సినిమా కోసం పని చేస్తోంది. మేం ముగ్గురిగా ప్రారంభించిన ఈ సంస్థలో ఇప్పుడు 40 మందికి పైగా ఉన్నామని, యూట్యూబ్‌లో మా అందరినీ ఆదరించినట్టుగానే సినిమాల్లోనూ మా అందరినీ ఎంకరేజ్ చేయాలని కోరుతున్నాం అన్నారు. వీఎఫ్ఎక్స్ విషయంలో మన టాలీవుడ్ స్టాండర్డ్స్‌ని పెంచాలని అనుకుంటున్నామని, ముున్ముందు ఇతర సంస్థలతోనూ కలిసి పని చేయాలని అనుకుంటున్నామని పేర్కొన్నారు.

# బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీస్ అవార్డు అందుకున్న అంగన్వాడీ టీచర్

- జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు స్వీకరణ

చేవెళ్ల జనవరి 25(ప్రజా జ్యోతి):



బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీస్ అవార్డుకు అంగన్వాడి టీచర్ అఫియా నూర్జహాన్ ఎంపిక అయింది. గత సార్వత్రిక 2023 ఎన్నికల్లో ఓటర్ జాబితా తయారీ నూతన ఓటర్లను చేర్పించడం అనర్హులను తొలగించడం తదితర అంశాలపై అఫియా నూర్జహాన్ ఈ అవార్డుకు ఎంపిక అయింది. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీస్ అవార్డు అందుకున్నారు. అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని అఫియా నూర్జహాన్ తెలిపారు.

## ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం ర్యాలీ



నాగర్ కర్నూల్ జనవరి 25 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ యువకులు ఆయుధం లాంటి ఓటర్ గా నమోదు చేసుకోవాలని తహసిల్దార్ రామకృష్ణయ్య అన్నారు. తిమ్మాజి పెట్ మండల కేంద్రంలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కళాశాలతో పాటు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలా విద్యార్థులతో కలిసి తహసిల్దార్ కార్యాలయం నుండి ప్రారంభించిన ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా కు చేరుకొన్నారు. వివిధ పాఠశాల ఉపాధ్యాయులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకం. ప్రతి వ్యక్తి ఓటరుగా నమోదు చేసుకోవాలని ప్రజా పాలకుడిని ఎన్నుకోవడానికి, ఓటు హక్కు ఉపయోగం పడుతుందని 18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ యువకుడు దరఖాస్తు చేసుకోవడమే గాక స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకునేలా కేంద్ర ఎన్నికల సంఘం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని, ప్రతిసంవత్సరం జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని జరుపు కుంటున్నామని ఆయన అన్నారు.అనంతరం జాతీయ ఓటర్ దినోత్సవ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈకార్యక్రమంలో అధికారులు ఎంపీడీవో లక్ష్మీ దేవమ్మ, డిప్యూటీ తహసీల్దార్ జ్యోతి, సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్స్ పంచాయతీ కార్యదర్శులు,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనతో పేదల వద్దకే సంక్షేమ పథకాలు

-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా




కోడంగల్ జనవరి 25 ప్రజా జ్యోతి న్యూస్ :

భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని పేదలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రారంభిస్తారని కోడంగల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికే అందించిన రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా పాలన సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు వంటి పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించనున్నారన్నారు. ఉమ్మడి కొడంగల్ నియోజక వర్గం కోసిగి మండలం చంద్రవంచ గ్రామంలో మధ్యాహ్నం 01 గంటలకు ఈ కార్యక్రమం ఉంటుందని చెప్పారు ఇట్టి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## మద్యం తాగి వాహనాలు నడపొద్దు




యాలాల్ జనవరి 25 ప్రజా జ్యోతి

వాహనదారులు మద్యం తాగి వాహనాలను నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై గిరి హెచ్చరించారు. శనివారం మండల పరిధిలోని లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో డ్రంక్ అండ్ డ్రైవ్ పై వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ, ఇన్సూరెన్స్ లేని వాహనాలకు జరిమానాలతో పాటు చర్యలు తప్పవన్నారు. ప్రతీ వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు.ద్విచక్ర వాహనాలపై ఇద్దరికి మించి ప్రయాణించరాదని, వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనం నడుపుతున్నప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలని, మద్యం తాగి వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలకు అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా వాహనాలను మితిమీరిన వేగంతో నడపరాదని సూచించారు.మద్యం మత్తులో వాహనాలు నడిపితే వారితో పాటు ఇతరులు ప్రమాదాలకు గురవుతారని వివరించారు. ముఖ్యంగా పెద్దలు మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు ఇవ్వొద్దన్నారు. వాహనాలకు నంబర్లు కనిపించే విధంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజలు, వాహనదారులు కూడళ్ల వద్ద రోడ్డు దాటే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎలాంటి సూచికలు లేకుండా అకస్మాత్తుగా వాహనాలను ఇతర రూట్లోకి మళ్లించడం.. రోడ్డు పక్కన నిలపడం ప్రమాదాలకు కారణమన్నారు. కొత్త ట్రాఫిక్ చట్టాలు చాలా కఠినంగా ఉన్నట్లు తెలిపారు. ముఖ్యంగా వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం



జహీరాబాద్, జనవరి 25( ప్రజా జ్యోతి న్యూస్ )

ఝరాసంగం మండల కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవం-2025ను రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు ఇవాళ (శనివారం) ఘనంగా ర్యాలీ ద్వారా ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా జనవరి 25న భారతదేశం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటు. 1950లో భారత ఎన్నికల సంఘం (ఈసిఐ ) స్థాపించిన రోజును గుర్తు చేసుకుంటూ ప్రతి ఏటా వేడుకలు నిర్వహిస్తారు. ఎన్నికల్లో ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు, ఓటింగ్ ప్రాముఖ్యత తెలియ జేసేందుకు 2011 నుంచి ఈ దినోత్సవాన్ని నిర్వ హిస్తున్నారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్న నేపథ్యంలో వారిని ఓటింగ్ వైపు ప్రోత్సహించేలా నేడు పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ ఎంపీడీవో డిప్యూటీ ఎంఆర్ఓ ఆర్ఐ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మేలు చేయడమే నా జీవిత లక్ష్యం







మోమిన్ పేట్ జనవరి 25 (ప్రజా జ్యోతి)

కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి...!వికారాబాద్ జిల్లా అభివృద్ధికి కృషి 250 కోట్ల వ్యయంతో జిల్లాలో అన్ని కులాలకతీతంగా సమీకృత పాఠశాల ఏర్పాటు అనంతగిరి అటవీ ప్రాంతాన్ని పర్యాటక రంగంగా తీర్చిదిద్దే దిశగా అడుగులు జిల్లాలో పారిశ్రామిక రంగాలను నెలకొల్పి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రజలకు మేలు చేయడమే నా జీవిత లక్ష్యం, నాకు ఎలాంటి ఆశలు లేవని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం మోమిన్ పేట్ ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కింద 42 మంది లబ్ధిదారులకు 42,04,873 విలువ గల చెక్కులు, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 19 మంది లబ్ధిదారులకు 8 లక్షల 20 వేల చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా 1.69 కోట్ల నాబార్డు వారి ఆర్థిక సహాయంతో నిర్మాణం చేపట్టిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాము, కార్యాలయాన్ని స్పీకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో స్పీకర్ మాట్లాడుతూ...పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు పని చేస్తానన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల్లో లబ్ధి చేకూర్చేందుకు చర్యలు తీసుకుంటానని శాసనసభ సభాపతి హామీ ఇచ్చారు. వికారాబాద్ జిల్లా అభివృద్ధితో ప్రజలకు సేవ చేయడమే ధ్యేయమని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు జిల్లాకు 950 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందని, మోమినిపేట్ మండలానికి 44 కోట్ల 56 లక్షల నిధులు విడుదల చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గ్రామాల్లో ఇండ్లు లేని ప్రతి పేదవాడికి ఇంటి నిర్మాణాలు చేసుకునేందుకు వికారాబాద్ నియోజకవర్గానికి 12 వేల ఇండ్లు మంజూరు అయ్యాయని, మరో విడతలో కూడా ఇంకా ఇల్లు మంజూరు చేసి అర్హులైన ప్రతి ఒక్కరు లబ్ధి పొందేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు నియోజకవర్గంలో ఇంటి స్థలం లేని వారిని గుర్తించి స్థలంతో పాటు ఇంటి నిర్మాణం చేపట్టుకునేందుకు ఆర్థిక సహాయం అందజేస్తామని ఆయన తెలిపారు. సాగు యోగ్యంలో ఉన్న ప్రతి ఎకరాకి రైతు భరోసా కింద రెండు దఫాలుగా 12 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని జనవరి 26 నుండి రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరుగుతుందని స్పీకర్ ఈ సందర్భంగా తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని, అభివృద్ధి దిశగా అందరము కలిసి ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. జిల్లాలో పారిశ్రామిక రంగాలను నెలకొల్పి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తానని స్పీకర్ తెలిపారు. జిల్లాలోని అనంతగిరి అటవీ ప్రాంతంలో 1000 కోట్ల వ్యయంతో పర్యాటక రంగంగా తీర్చిదిద్దుతానని, ఆ దిశగా అడుగులు వేయడం జరుగుతుందని స్పీకర్ తెలిపారు. జిల్లాలోని చెరువులను గుర్తించి వాటి అభివృద్ధి దిశగా నే పర్యాటక రంగంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో కులాలకు అతీతంగా 25 ఎకరాల విస్తీర్ణంలో 250 కోట్ల వ్యయంతో సమీకృత పాఠశాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని స్పీకర్ ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటికే జిల్లాలో వైద్య సదుపాయాలను మెరుగుపరిచేందుకు గాను ఆసుపత్రులనుబలోపేతం చేస్తూనే, వైద్య కళాశాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. పంచాయతీరాజ్ రోడ్లను అభివృద్ధి చేసేదిశగా 250 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందని స్పీకర్ ప్రసాద్ కుమార్ తెలిపారు. జిల్లాలోని నాలుగు అతి ముఖ్యమైన రహదారులకు 10 వేల కోట్ల నిధుల మంజూరి నిమిత్తం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు రూపొందించడం జరిగిందని స్పీకర్ తెలిపారు. అనంతరం మల్లారెడ్డి గూడ, చక్రం పల్లిల్లో 20 లక్షల చొప్పున నిర్మించే గ్రామపంచాయతీల భవన నిర్మాణ పనులకు స్పీకర్ శంకుస్థాపనలు గావించారు.ముందుగా మోమీన్ పేట మండల కేంద్రంలోని పద్మావతి పల్లె సినిమా పాఠశాల క్రికెట్ ప్లే గ్రౌండ్ ను స్పీకర్ ప్రారంభించి బ్యాటింగ్, బౌలింగ్ చేశారు.ఈ కార్యక్రమాల్లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి అధ్యక్షులు కొత్త కురుమ సత్తయ్య, డైరెక్టర్ అంజిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి, మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, జిల్లా సహకార అధికారి నాగలింగా చారి తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎంపిడిఓ విజయలక్ష్మి, సీఈవో శేఖర్, హెల్ప్ ఆల్ సొసైటీ చైర్మన్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు భారత రాజ్యాంగంపై వ్యాసరచన పోటీలు

రాయపోల్ జనవరి 25 ప్రజా జ్యోతి



భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకొని వజ్రోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా స్థానిక మండలంలోని జెడ్పీహెచ్ఎస్ రాయపోలు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు భారత రాజ్యాంగం పై అవగాహన కల్పించడం కోసం వ్యాసరచన పోటీలు ఏర్పాటు చేశారు భారత రాజ్యాంగంలో ఉన్నటువంటి హక్కులు విధులు ప్రజాస్వామ్య విధానాలను గూర్చి పిల్లలు సవివరంగా రాశారని ప్రధానోపాధ్యాయులు మర్మముల నాగరాజు తెలియజేశారు .ఆటలతో పాటు విద్యార్థులకు హక్కులు విధులు గురించి కూడా తెలవాలని పి.డి.గోవర్ధన్ రెడ్డి సూచించారు తరగతులవారుగా బహుమతులను సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు సావిత్రి ఉపాధ్యాయుల సహకారంతో నిర్ణయించారు ఇందులో ఉపాధ్యాయులు నర్సింగరావు శ్రీనివాస్ వెంకటేష్ రామకృష్ణ హరీష్ అంజిరెడ్డి తులసీదాస్ మెట్ రాము రమ సుజాత స్వాతి కళ్యాణి శిరీష మంజుల తదితరులు పాల్గొన్నారు.

# అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలి





- ఘనంగా 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం,
- ఓటును మించి ఏమి లేదు-నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను
- జిల్లా పరిషత్ మైదానంలో జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో15వ జాతీయ ఓటరు దినోత్సవం

నాగర్ కర్నూల్ జనవరి 25 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

అర్హత ఉన్న ప్రతి యువతీ, యువకులు తప్పకుండా తమకు సంబంధించి ఓటు హక్కును నమోదు చేసుకొని ఎన్నికల సమయంలో ఓటును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అన్నారు.శనివారం 15వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ పట్టణంలోని జిల్లా పరిషత్ మైదానంలో డిఆర్డిఏ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లు, అమరేందర్, దేవ సహాయం, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు.పట్టణంలోని వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు అధిక మొత్తంలో హాజరైన ఈ కార్యక్రమంలో అందరి చేత ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్, నాగర్కర్నూల్ పట్టణంలోని రహదారుల గుండా అంబేద్కర్ చౌక్ దాకా జిల్లా అధికారులు పోలీసు అధికారులు పట్టణ ప్రజలు విద్యార్థిని విద్యార్థులు ర్యాలీలో పాల్గొని ప్ల కార్డులు చేతబట్టి మన ఓటు - మన హక్కు, ఓటు ఈజ్ యువర్ వాయిస్ వంటి నినాదాలతో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ ఓటు అనేది ప్రతి పౌరుడి హక్కే కాకుండా, ప్రజాస్వామ్య వ్యవస్థలో దేశ భవిష్యత్తు రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తుందని, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటర్గా నమోదు చేయించుకుని, ఈ హక్కును సమర్థవంతంగా వినియోగించుకోవాలి. ఓటు హక్కు ద్వారా ప్రజలు తమ ప్రజా ప్రతినిధులను ఎన్నుకునే అవకాశాన్ని పొందుతారు. ఇది దేశ అభివృద్ధి, పరిపాలన, మరియు ప్రజాస్వామ్య స్ఫూర్తి పెంపొందించే సాధనంగా పనిచేస్తుందన్నారు. కాబట్టి, ప్రతి ఒక్కరు తమ బాధ్యతను గుర్తించి, ఓటు హక్కును వినియోగించుకోవాలని,నేటి విద్యార్థులు రేపటి పౌరులుగా దేశ భవిష్యత్తును నిర్మించే వారవుతారని కావున వారందరికీఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలన్నారు. ఈ ర్యాలీ నిర్వహించడం ద్వారా, వారు ఓటు హక్కు విలువను తెలుసుకోవడమే కాకుండా, తమ పరిసరాల్లోని ఇతరులకూ స్ఫూర్తిగా నిలుస్తారని వివరించారు. ప్రజాస్వామ్యంలో ప్రతీ పౌరుడి బాధ్యత ఓటరుగా నమోదు కావడం మరియు ఓటు హక్కునువినియోగించుకోవడంమని ఓటు ద్వారా ప్రజలు తమ అభీష్టాలను వ్యక్తం చేసి మరియు దేశ పరిపాలనలో తమ పాత్రను పోషిస్తారని, ఓటరు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో సమాజం పట్ల బాధ్యత గల పౌరులుగా ఎదిగేందుకు ప్రోత్సహిస్తాయి ప్రోత్సహిస్తాయని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం దేశంలో క్రమక్రమంగా పోలింగ్ శాతం తగ్గుతోందని ఈ విషయంలో ముఖ్యంగా యువత ముందుకు వచ్చి ఓటు ప్రాధాన్యతను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కలెక్టర్ వివరించినారు. ఓటరుగా నమోదు చేసుకునేందుకు యువతీ, యువకులు 18 సంవత్సరాలు నిండిన వారై ఉండాలని... వారు తప్పకుండా ఓటు వేసేందుకు నమోదు చేసుకోవాలన్నారు. ఓటు వేయడం బరువుగా కాకుండా బాధ్యతగా తీసుకొని మంచి సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలోజిల్లా అదనపు కలెక్టర్లు, అమరేందర్, దేవ సహాయం, జిల్లాలోని ప్రధాన అధికారులు, సిబ్బందితో తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్. ఓటర్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారందరితో ఓటరు ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికి తెలియజేసేందుకు 25 జనవరి 2011 నుంచి జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపినారు. భారతదేశం ప్రజాస్వామ్య దేశమని... ఓటు హక్కు రాజ్యాంగం మనకు కల్పించిన వజ్రాయుధమని దీని ద్వారా ఓటర్లు తమకు సేవ చేసే నాయకుడిని ఎన్నుకునేందుకు ఉపయోగపడుతుందని వివరించారు. ఓటర్ల ప్రతిజ్ఞ భారతదేశ పౌరులమయిన మేము, ప్రజాస్వామ్యం పై విశ్వాసంతో, మనదేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామనీ, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతీ ఎన్నికల్లో నిర్భయం గా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.వో చంద్రశేఖర్, డిఆర్డిఏ పిడి ఓబులేసు, ఎస్ డి సి అరుణ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు దిక్కరణకు పాల్పడిన సబ్ రిజిస్టర్ పై చర్యలు తీసుకోవాలి

సిద్దిపేట ప్రజాజ్యోతి :




కోర్టు దిక్కహరణకు పాల్పడిన సిద్దిపేట సబ్ రిజిస్టర్ పై చర్యలు తీసుకోవాలని కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి గుండ్ల శివచంద్రం డిమాండ్ చేశారు. శనివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో సంస్థ ప్రతినిధులతో కలిసి మాట్లాడారు.కోర్టు పరిధిలో లో ఉండి సివిల్ దావ నడుస్తున్న సిద్దిపేట పొన్నాల లో గల సర్వే నెంబర్ లు 174,175,54,55 ఉన్నభూమి నిఅమ్మకూడదన్న కోర్టు ఆర్డర్ ను దిక్కరించి చట్టవిరుద్ధంగా ఇతరలకు రెజిస్ట్రేషన్ చేశారని తెలిపారు. ఈ విషయమై సహా చట్టం ప్రకారం ఫైల్ వివరాలు, రికార్డు తనిఖీలకు అనుమతి అడిగిన ఇవ్వకుండా సహా చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. కోర్టు కంటెమ్ట్ కింద సిద్దిపేట సబ్ రెసస్టార్ పై చర్యలు తీస్కోవాలన్నారు. ఈ విషయం పై ఉన్నతధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. న్యాయస్థానం ఆర్డర్ నుపేడ చెవిన పెట్టి ఇష్టనుశారంగా భూములను రిజిస్ట్రేషన్ చేయడం, సహా చట్టం ప్రకారం అడిగిన సమాచారం ఉద్దేశ్య పూర్వకంగా ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున సబ్ రిజిస్టర్ పై చర్యలు తీసుకోవలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో సీసీ ఆర్ సెంట్రల్ కమిటీ సభ్యులు సాజిద్, జిల్లా సభ్యులు మధు గోపి, తదితరులు పాల్గొన్నారు.

## విమర్శకుల మనసులు గెలిచిన వీర్ పహరియా

- స్కై ఫోర్స్ సినిమాలో తొలి ప్రదర్శనతో ఆకట్టుకున్న వీర్

బంజారాహిల్స్,జనవరి25(ప్రజాజ్యోతి) :



అక్షయ్ కుమార్, వీర్ పహరియా ప్రధాన పాత్రల్లో నటించిన 'స్కై ఫోర్స్' థియేటర్లలో విడుదలై సినీ ప్రియులను అమితంగా అలరిస్తోంది. బాలీవుడ్లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా విడుదలైన ఈ చిత్రంలో వీర్ పహరియా నటుడిగా తొలి ప్రదర్శనతో అందరి మనసులు గెలుచుకున్నారని చిత్ర దర్శకులు పేర్కొన్నారు. ఈ చిత్రంలో నటుడు టి విజయ అకా టాడీ పాత్రలో కనిపిస్తాడని, ఈ పాత్ర స్క్వాడ్రన్ లీడర్ అజ్జమడ బొప్పయ్య దేవయ్య నుండి ప్రేరణ పొందిందని తెలిపారు. మహా వీర చక్ర గ్రహీత అయిన దేవయ్య 1965 ఇండో-పాక్ యుద్ధంలో శత్రు జెట్లపై తన శౌర్యం, ఐకానిక్ డాగ్ఫైట్కు ప్రసిద్ధి చెందాడని, టాడీగా వీర్ పహరియా లెజెండ్ జీవితాన్ని తెరపై అద్భుతంగా ప్రదర్శించినందుకు అపారమైన ప్రశంసలు అందుకుంటున్నాడని తెలిపారు. వీర్ పహరియా తొలి ప్రదర్శనను ఒక విమర్శకుడు విస్ఫోటం అని పిలిచినప్పటికీ, పహరియా తొలి ప్రదర్శన కహో నా... ప్యార్ హైలో హృతిక్ రోషన్ నటన అంత సంచలనాత్మకమని ఒక సోషల్ మీడియా వినియోగదారుడు వ్యక్తం చేశాడన్నారు. అక్షయ్ కుమార్, వీర్ పహరియాతో పాటు ఈ చిత్రంలో సారా అలీ ఖాన్, నిమ్రత్ కౌర్ కూడా నటించారు. అభిషేక్ అనిల్ కపూర్, సందీప్ కెవ్లానీ దర్శకత్వం వహించిన స్కై ఫోర్స్ భారత వైమానిక దళంలోని పురుషులు, మహిళల ధైర్యం, త్యాగానికి పరిపూర్ణ నివాళిగా ట్యాగ్ చేయబడిందని పేర్కొన్నారు.

## ప్రజా స్వామ్యంలో ఓటు వజ్రాయుధం

- చేవెళ్ల ఎంపీడీవో హిమబిందు



చేవెళ్ల జనవరి 25(ప్రజా జ్యోతి):

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధమని,అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవడం అందరి బాధ్యత అని చేవెళ్ల ఎంపీడీవో హిమబిందు అన్నారు. శనివారం చేవెళ్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ను పురస్కరించుకొని అధికారులు,సిబ్బందితో కలసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. దేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని,ప్రతి ఎన్నికలలో తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని సూచించారు. ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా రాజ్యాంగ స్ఫూర్తిని భావితరాలకు తెలియ జేయవచ్చన్నారు. ప్రపంచ దేశాలలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం కలిగిన భారతదేశంలో ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికి తెలియ జేయాల్సిన బాధ్యత పౌరులుగా మనందరి పైనా ఉన్నదన్నారు. ప్రజలను చైతన్యం చేయడం, వారికి ఓటు విలువ గురించి అవగాహన కల్పించడం ద్వారా ప్రజలంతా ఓటర్లుగా నమోదు చేసుకునేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరిటెండెంట్ రవీందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది

-క్రీడలు మానసిక వికాసం తో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందింప చేస్తుంది

- హర్షవర్ధన్ రెడ్డి, బండి రమేష్



**కూకట్ పల్లి, జనవరి 25 (ప్రజా జ్యోతి) :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య తర్వాత క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరి వర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. కెపిహెచ్బి కల్చరల్ వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి వాలీబాల్ టోర్నమెంట్ శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హరివర్ధన్ రెడ్డి, బండి రమేష్ హాజరై టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాసం తో పాటు శారీరక దృఢత్వానికి కూడా తోడ్పడతాయని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ఇలాంటి టోర్నమెంట్లు జరగాలని ఆకాంక్షించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని అభినందించారు.

## రెనోవా హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత లివర్ స్క్రీనింగ్ టెస్ట్ లు ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణారావు



**కూకట్ పల్లి, జనవరి 25 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్బి కాలనీ వసంత నగర్ సొసైటీ లో రెనోవా హాస్పిటల్ వారి సౌజన్యంతో మందలపు రోజారాణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత లివర్ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరై టెస్ట్ ల గురించి వాటి ప్రత్యేకతలు గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు లివర్ ఏ విధంగా ఉంటుంది, అవయవానికి సంబంధించి డాక్టర్లు క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఇలాంటి టెస్టులు ప్రస్తుతానికి ఎక్కడ అందుబాటులో లేదని, ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులు మందలపు సాయిబాబా చౌదరిను అభినందించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మందికి పైగా హాజరయ్యి లివర్‌కు సంబంధించిన టెస్టులు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్న గోరే, కాలనీ వాసులు శ్యామలరాజు, కృష్ణారెడ్డి, నాగేశ్వర రావు, రత్నాకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించడం భారం కాదు రక్షణ సీఐ లిక్కి కృష్ణంరాజు,ఎస్సై తేజంరెడ్డి

- హెల్మెట్ల వాడకంపై ద్విచక్ర వాహనదారులకు అవగాహన
- అతివేగం పనికిరానిది - వేగం కన్నా ప్రాణం మిన్న
- 'హెల్మెట్ లేకుండా ప్రయాణించను' అని ప్రతిజ్ఞ

**యాచారం, జనవరి 25 (ప్రజాజ్యోతి):**



ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం భారంగా భావించవద్దని తాము ఎక్కడ వెళ్లిన హెల్మెట్ రక్షణ కవచంగా దోహదపడుతుందని హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ సిఐ లిక్కి కృష్ణంరాజు అన్నారు. శనివారం కుర్మిద్దలో హెల్మెట్లు లేకుండా డ్రైవింగ్ చేస్తున్న ద్విచక్ర వాహనదారులకు సిఐ, ఎస్సై తేజంరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు హెల్మెట్ల వాడకంపై అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడారు. వాహనదారులు ఎవరైనా డ్రైవింగ్ లైసెన్సు ఇతర ధ్రువపత్రాలను అన్నివేళల వెంట ఉంచుకోవాలన్నారు. చాలామంది హెల్మెట్లు లేకుండా ప్రయాణించడం వల్లే రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉందని అన్నారు. రహదారులపై అతివేగం పనికిరాదని వేగం కన్నా ప్రాణం మిన్న అని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ ధరించడంతోపాటు సీటుబెల్ట్ వినియోగం తదితర చర్యలు చేపట్టాలని కోరారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం వల్ల అనుకోని ప్రమాదాల భారినుంచి రక్షణ కలుగుతుందని అన్నారు. అనంతరం వాహనదారులచే ప్రతిజ్ఞ నిర్వహించారు. 'నేను ఈ రోజు నుంచి అన్ని పనుల నిమిత్తం బయటకు వెళ్లేటప్పుడు నా ప్రయాణంలో క్రమం తప్పకుండా హెల్మెట్ ధరించి వెళ్తాను. హెల్మెట్ లేని ప్రయాణం నేను చేయను. అనుకోని ప్రమాదాల నుంచి కాపాడుకోవడానికి హెల్మెట్ ధరిస్తాను' అని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పలువురు పోలీసులు పాల్గొన్నారు.

## అర్హులైన క్రీడాకారులకు రాష్ట్ర జాతీయ స్థాయిలో శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.

**కూకట్ పల్లి, జనవరి 25 (ప్రజా జ్యోతి) :**




కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కేపీ హెచ్ బీ కల్చరల్ వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో రమ్య మైదానంలో నిర్వహిస్తున్న రెండవ రోజు తెలంగాణ ముఖ్యమంత్రి వాలీబాల్ టోర్నమెంట్స్ ను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై సంగారెడ్డి టీం, ఎస్ టీ ఓ టీంలకు టాస్ వేసి టోర్నమెంట్ ను టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా ప్రజా పాలనా విజయోత్సవంలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. అర్హులైన క్రీడాకారులకు రాష్ట్ర జాతీయ స్థాయిలో శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. గతంలో మాదిరి కాకుండా క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం పలుమార్గాలు అన్వేషిస్తుందని తెలిపారు. అద్భుత స్పందన క్రీడాకారుల నుండి ఆటలాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ స్పందన వచ్చిందని తెలిపారు. గెలిచిన వారు గెలుపును నిలుపుకోవాలని, ఓడిన వారు గెలుపు కోసం పోరాడాలని అన్నారు. క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చూపాలని తెలిపారు. సికింద్రాబాద్ ఆర్మీ టీం, వైజాగ్ ఆంధ్రప్రదేశ్ టీం మధ్య జరిగిన పోటీని ప్రజలు ఆసక్తిగా చూసారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్, కృష్ణ రాజ్ పుత్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతి, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, డివిజన్ అధ్యక్షురాళ్లు పొన్నం రజిత, జోజమ్మ, అరవింద్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ ఫణింద్ర, సీనియర్ నాయకులు సంజీవ్ రావు, మేకల మైకేల్, రేష్మా, గిడుగు అప్పారావు, పిడికిడి గోపాల్ చౌదరి, మహేష్ గౌడ్, శ్రీధర్, రాము, కార్యకర్తలు, క్రీడాకారులు, స్థానిక కాలనీవాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ఆయువుపట్టు ఏంసి పల్లి మండలం తహసీల్దార్ వెంకట్ నర్సింహా రెడ్డి

- మండల కేంద్రంలో ఓటు హక్కు పై ర్యాలీ

**శామీర్ పేట్, జనవరి 10,(ప్రజాజ్యోతి)**



ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఆయువుపట్టులాంటిదని, ఓటుకు దేశ పరిపాలన గతిని మార్చే శక్తి ఉందని మూడుచింతలపల్లి మండలం తహసీల్దార్ వెంకట్ నర్సింహా రెడ్డి అన్నారు.శనివారం మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ను పురస్కరించుకొని అధికారులు,సిబ్బందితో కలసి ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ...దేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, ప్రతి ఎన్నికలలో తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని సూచించారు. ఓటు హక్కును వినియోగించు కోవడం ద్వారా రాజ్యాంగ స్ఫూర్తిని భావితరాలకు తెలియ జేయవచ్చన్నారు. ప్రపంచ దేశాలలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం కలిగిన భారతదేశంలో ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన బాధ్యత పౌరులుగా మనందరి పైనా ఉన్నదన్నారు. ప్రజలను చైతన్యం చేయడం, వారికి ఓటు విలువ గురించి అవగాహన కల్పించడం ద్వారా ప్రజలంతా ఓటర్లుగా నమోదు చేసుకునేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ఓటు హక్కు పై అవగాహన చేస్తూ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ నాగ జ్యోతి, మాజీ సర్పంచ్ జాం రవి, నాయకులు లక్ష్మారెడ్డి, వెంకట రమణరెడ్డి, రాజేంద్ర ప్రసాద్ గౌడ్, తూమ్ వేణుగోపాల్, జెర్రిపోతుల నర్సింలు,భూపాల్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు ఓటు వేయాలి





- చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య
- చేవెళ్లలో జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా అవగాహన ర్యాలీ

**చేవెళ్ల జనవరి 25(ప్రజా జ్యోతి):**

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైనదని చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం గొప్పతనాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని రెవెన్యూ పోలీస్ విద్యాశాఖ సంయుక్తంగా వివిధ పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీనియర్ సిటిజన్ లను ఎమ్మార్వో కృష్ణయ్య సిఐ భూపాల్ శ్రీధర్ మండల విద్యాధికారి పురం దాస్ పూలమాలలు వేసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యతతో ఓటు వేయాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కుల,మత రాజకీయాలకు అతీతంగా ఓటుహక్కును వినియోగించుకొని మంచి పాలకులను ఎన్నుకోవాలన్నారు.ఎన్నికలు జరిగే రోజు ఓటు హక్కును వినియోగించు కోలేక పోతే పాలకులను ప్రశ్నించే హక్కు ఉండదన్నారు. అనంతరం విద్యార్థులు అధికారులు ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సంతోష్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు అత్తెలి అనంత్ రెడ్డి, చేవెళ్ల పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, వివిధ పాఠశాలల ప్రిన్సిపల్ లో, విద్యార్థులు వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి

- ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి శివశంకర్ మాదిగ
- వేయి గొంతులు లక్ష డప్పుల ప్రదర్శన విజయవంతం చేద్దాం
- చేవెళ్ల మండల అధ్యక్షుడు ఊరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ



**చేవెళ్ల జనవరి 25(ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి శివ శంకర్ మాదిగ అన్నారు. చేవెళ్ల మండలం అల్లవాడ గ్రామంలో మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి శివ శంకర్ మాదిగ పాల్గొని వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని డిమాండ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలను మోసం చేస్తుందన్నారు. సుప్రీంకోర్టు వర్గీకరణ చేసుకోవచ్చు అని తీర్పు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం చేస్తున్నాడని అందుకు నిరసనగా మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి 7 వ తేదీన హైదరాబాదులో వేయి గొంతులు లక్షడప్పుల ప్రదర్శన నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈనెల 28న రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో వేయి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమ జిల్లా సన్నాహక మహా ప్రదర్శన జరుగుతుందని ఈ కార్యక్రమానికి మాహాజన నేత మందకృష్ణ మాదిగ పాల్గొంటారని కావున మాదిగలు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు డబ్బుతో కలిసి రావాలని వేయి గొంతుకలు లక్ష డప్పులతో జిల్లా సన్నాక ప్రదర్శన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అల్లవాడ గ్రామం నూతన కమిటీ ఎన్నిక అల్లవాడ గ్రామ అధ్యక్షుడిగా శివగల విజయ్, ఉపాధ్యక్షుడిగా బోనగిరి కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా బోనగిరి బిక్షపతి, కార్యదర్శిగా మొనగొల్ల రామకృష్ణ, అధికార ప్రతినిధిగా శివకుమార్ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు భీమయ్య బాలిలింగం సత్యం తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్ లో జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు

-విద్యార్థులకు అవగాహన కల్పించిన పోలీస్ లు



**తాండూర్ జనవరి 25 ప్రజా జ్యోతి:**

జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలను పురస్కరించుకొని తాండూర్ పట్టణం జూనియర్ కళాశాల మైదానంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి తాండూర్ డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, పట్టణ సిఐ సంతోష్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలు విద్యార్థుల మధ్య జరుపు కోవడం సంతోషకరమన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరం అన్నారు. ఎంతోమంది యువత రోడ్డు భద్రతా నియమాలు పాటించకపోవడంతోనే ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్,అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా ఆర్ కే పి అధ్యక్షులుగా ఎన్నికైన పామేనా మల్లేష్

- పామేనా మల్లేష్ కు నియామక పత్రం అందచేసిన రంజిత్ ఓఫిర్



**మొయినాబాద్ జనవరి 25 ( ప్రజా జ్యోతి )**

రాష్ట్రీయ క్రైస్తవ పరిషత్ రంగారెడ్డి జిల్లా అధ్యకులుగా ఎన్నికైన మూర్తుజగూడ గ్రామానికి చెందిన పామేనా మల్లేష్ (ఫిలిప్). శనివారం రాష్ట్రీయ క్రైస్తవ పరిషత్ అధ్యక్షులు రంజిత్ ఓఫిర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పామేనా మల్లేష్ కి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గా నియమిస్తున్నట్లు నియామక పత్రం అందచేశారు. క్రైస్తవులను ఐక్యత గా నడిపించి, వారిని ప్రభు బోధలో భక్తులను నడిపిస్తూ శాంతిగా ఉండాలని ఆయన కోరారు. పామేనా మల్లేష్ మాట్లాడుతూ తనపైన నమ్మకంతో తనకి బాధ్యతను ఇచ్చిన రంజిత్ ఓఫిర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనది

- ఎంపీడీవో వెంకయ్య గౌడ్



**శంకర్పల్లి జనవరి 25( ప్రజా జ్యోతి):**

శంకర్పల్లి మండల కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో వెంకయ్య గౌడ్ సిబ్బందితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ...అర్హత కల్గిన వారు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అధికారులు అంగన్వాడి టీచర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఖాజాపూర్ ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెండ్: ఎంపీడీవో మల్హార్ నాయక్

**సిర్గాపూర్ జనవరి 25(ప్రజా జ్యోతి):**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని ఖాజాపూర్ గ్రామానికి చెందిన క్షేత్ర సహాయకులు అయినటు వంటి ఫీల్డ్ అసిస్టెంట్ మొహమ్మద్ గౌస్‌ను జిల్లా అధికారుల ఆదేశానుసారం. ఉపాధి హామీ పథకం విధుల నుండి తొలిగించినట్టు(సస్పెన్షన్) చెయ్యడం జరిగిట్టు ఎంపీడీవో మల్హార్ నాయక్ తెలిపారు. ఎంపీడీవో మాట్లాడుతూ. గ్రామస్థుల ఫిర్యాదు మేరకు విధుల (సస్పెన్షన్) చేశారన్నారు.

## గుట్ట కింద జాతర ఏర్పాట్లు పరిశీలించిన

-మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు



తొగుట జనవరి 25 (ప్రజా జ్యోతి ):

మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో గుట్ట కింద జాతర కు ఎడ్లబండ్ల కి త్రోవకి సంబంధించిన ఏర్పాట్లను మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బండారు స్వామి గౌడ్ పరిశీలించి త్రోవను అధికారులతో మాట్లాడి ఎడ్లబండ్లను తిరగడానికి తీయడం జరిగింది. అలాగే మల్లన్న గుడి ముందు ఉన్న బండరాయిని తొలగించడం జరుగుతుంది. ఈ నెల 29న బుధవారం రోజున జరుగుతున్న ఈ జాతరకు పలు గ్రామాల నుంచి సుమారు 5వేల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని భావించారు. ఇప్పటికే పలు పనులు పూర్తయినట్లు తెలిపారు. పరిశీలించిన దానిలో మిద్దె రామకిష్టయ్య, పాత్కుల లక్ష్మణ్, అక్కరం నాగరాజు, ఓలపు యాదగిరి, పులిగారి ఎల్లం, వడ్ల మల్లేశం, మోదీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆందోళన మధ్యల గ్రామసభలు

- ప్రజాపాలనలో కాంగ్రెస్ నాయకుల రౌడీల రాజ్యం



నంగునూరు (ప్రజా జ్యోతి)

ప్రజాపాలన అని చెప్పి రౌడీల రాజ్యం పాలన చేస్తున్నారు అని మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎం.డి గఫూర్ అన్నారుగఫూర్ మాట్లాడుతూ నిన్నటి రోజున మా గ్రామ సభ సజావుగా నడుస్తున్న క్రమంలో ప్రజల పక్షాన 6 గ్యారెంటీలు ఎప్పుడు అమలు చేస్తారు అలాగే ఇందిరమ్మ ఇల్లు,ఇందిరమ్మ ఆత్మీయ బరోసా మరియు రేషన్ కార్డులు తప్పుల తడకగా లిస్ట్ ఇస్తే ఇది నిజమైన అర్హుల జాబితా కాదు అని అధికారులను ప్రశ్నిస్తే బయట గ్రామాల నుండి వచ్చిన కాంగ్రెస్ నాయకులు అధికారం చూసుకొని అంతు చూస్తా అని బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారు..మీ ఈ బెదిరింపు రాజకీయాలు మాకు కొత్త కాదు అని ప్రజల పక్షాన నిలబడి 6 గ్యారంటీలు అమలు చేసేవరకు మా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది అని అన్నారు.. ప్రజలు మీకు అధికారం ఇచ్చారు ఇచ్చిన అధికారంతో మీరు మంచి పదవులు పొంది ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో రేకులపల్లి మల్లారెడ్డి, దేవర ఎల్లం, గోవిందరం రాజు, ఆరుట్ల సూర్యకాంత్ రెడ్డి, నాంపల్లి వెంకటేష్, ముత్యాల కర్ణాకర్, గోవిందరం స్వామి, ముద్రబోయిన మహేష్ ,దేవర నాగరాజు పాల్గొన్నారు

## క్రీడలు ఆరోగ్యానికి ఆనందానికి సోపానాలు మైదానంలో ఉంటే ఆరోగ్యం మన వెంటే





- చదువు సగం ఆటలు సగంతో మేధస్సు పెంపు
- మెదక్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు పుట్టి రాజు
- నెహ్రూ యువ కేంద్ర యువజన సర్వీసుల శాఖ క్రీడలలో పాల్గొనండి

ప్రజా జ్యోతి రామాయంపేట జనవరి 25

జనవరి 27 నుండి 28 వరకు యువజన క్రీడలు మహిళల కబడ్డీ యువకుల బ్యాట్మెంటన్ షటిల్ వాలీబాల్ క్రీడలు జరుగుతాయి యువ జ్యోతి స్పోర్ట్స్ అండ్ యూత్ కోఆర్డినేటర్ సత్యనారాయణ క్రీడలు ఆరోగ్యానికి ఆనందానికి సోపానాలని ప్రతిరోజు మైదానానికి వస్తే ఆరోగ్యం మన వెంటే ఉంటుందని తప్పనిసరిగా విద్యార్థులతో పాటు అన్ని రకాల వ్యక్తులు ఆటలు ప్రోత్సహించి ఏదో రకమైన ఆటను ఆడవలసిన అవసరం ఎంతైనా ఉంటుందని మెదక్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు పుట్టినరోజు అన్నారు ఆయన నేతాజీ ఫుట్బాల్ కప్ ఫైనల్ జరిగిన అనంతరం బహుమతి ప్రధాన కార్యక్రమంలో మాట్లాడుతూ ఆర్థిక సాయం అందించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు అవసరానికి డబ్బులు కాకుండా క్రీడలు నిర్వహించే సామర్థ్యం ఉన్న వారిని ప్రోత్సహించాలని ఆయన కోరారు యువజ్యోతి స్పోర్ట్స్ అండ్ యూత్ ఫుట్బాల్ అకాడమీ కోచ్ కోఆర్డినేటర్ సత్య నారాయణ మాట్లాడుతూ 50 సంవత్సరాలుగా ఈ మైదానంలో ఫుట్బాల్ ఆటతోపాటు అన్ని రకాల ఆటలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు ప్రస్తుతం ఫుట్బాల్ తో పాటు ఆర్చరీ హాకీ క్రీడలను కూడా విద్యార్థులకు ఉచితంగా నేర్పించి రాష్ట్ర జాతీయ స్థాయిలకు తీసుకుపోవడం జరుగుతు ందన్నారు అందుకు అందరి సహకారం అందిస్తున్నారని ఆయన తెలిపారు నెహ్రూ యువ కేంద్రం గత 40 సంవత్సరాలుగా క్రీడలు యువజన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నా మని తెలిపారు ఇందులో భాగంగానే ఈనెల 27 జనవరి నుండి 28 వరకు బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాలను యువజ్యోతి ఇచ్చారన్నారు ఈ క్రీడలకు 15 సంవత్సరాల నుండి 29 సంవత్సరాల వరకు యువతీ యువకులు పాల్గొనవచ్చు అన్నారు వాలీబాల్ యువకులకు కబడ్డీ యువ మహిళలు పాల్గొనాలన్నారు అలాగే సెటిల్ బ్యాట్మెంటన్ తో పాటు రన్నింగ్ కూడా ఉందని ఇందులో పాల్గొనవలసిన వారు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు అంతకు ముందు జరిగిన ఫుట్బాల్ నేతాజీ కప్పుకు 8 జట్లు పాల్గొనగా రామాయంపేట పాఠశాలలతో పాటు గోల్కొండ హైదరాబాద్ జట్టు మెదక్ ఫుట్బాల్ జట్టు పోటీ పడగా ఫైనల్ కు రామాయంపేట యువజ్యోతి ఫుట్బాల్ అకాడమీ జట్టు మెదక్ జట్టులు ఆడాయి ఇందులో రామాయంపేట యువజ్యోతి ఫుట్బాల్ అకాడమీ జట్టు ఐదు కోళ్లతో మెదక్ జట్టును ఓడించడం జరిగింది గెలిచిన వారికి పుట్టి రాజుబహుమతి అంద చేశారు ఈ కార్యక్రమంలో మెదక్ నియోజకవర్గ ముదిరాజ్ అధ్యక్షులు పోచమ్మ గణేష్ డాక్టర్ సతీష్ తాటికొండ రామ్ కి వాలీబాల్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో 43 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం

- మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో 33 వార్డులల్లో శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే



వనపర్తి, జనవరి 25 (ప్రజా జ్యోతి):

దినదినాభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణంలో 43 కోట్ల రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు సంబంధించి శనివారం వనపర్తి మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రారంభ కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి పాల్గొని శంకుస్థాపనలు చేశారు. మొదట పట్టణంలోని బాలానగర్ ఎర్రగుట్ట కాలనీలో సీసీ రోడ్డు పనులకు స్థానిక కౌన్సిలర్లతో కలిసి, సిసి రోడ్లకు, కమ్యూనిటీ హాల్లో కోసం, మురికి కాలువల నిర్మాణం, పదవ వార్డులో ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే తాగునీటి బోరోను ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. అభివృద్ధి పనులలో ఎలాంటి బేధాభిప్రాయాలు ఉండవని పార్టీలకతీతంగా అభివృద్ధి పనులు చేపడతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పట్టణంలోని 33 వార్డులలో వార్డు వార్డుకు తిరుగుతూ ఎమ్మెల్యే పనులను ప్రారంభించారు. ప్రతి వార్డులోని ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామని, వీధి దీపాలు తాగునీటి సౌకర్యం, లాంటి మౌలిక కల్పిస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా వార్డులోకి వచ్చిన ఎమ్మెల్యేకు ప్రజలు శాలువాలతో, పూలమారలతో సన్మానించుకున్నారు. మక్కాను సందర్శించుకుని వచ్చిన 6 వ వార్డుకు చెందిన లియాకత్ అలీని ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించారు. అదే విధంగా రామాలయం సమీపంలోని 27వ వార్డుకు చెందిన బయ్య శేఖర్ చాట్ బండారు ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసుస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాకిటి ఆదిత్య, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, 33 వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డివాములను అంటించిన గుర్తుతెలియని వ్యక్తులు



గద్వాల( ప్రజా జ్యోతి ) జనవరి 25:

ధరూర్ మండలం చింతరేవుల గ్రామములో దయ్యం అంజనమ్మ,8 ట్రాక్టర్ల గడ్డిని తమ బర్రెల కోసం కొనుక్కోవడం జరిగింది శనివారం రోజున మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు 8 ట్రాక్టర్ల గడ్డిని అంటివడం జరిగింది గడ్డి విలువ దాదాపు1.90 వెలు నష్టం అయినట్టు అంజనమ్మ తెలపడం జరిగింది.మూగజీవుల కోసం కొన్నటువంటి గడ్డిని ఇలా చేయడం ఎంత దుర్మార్గమైన పని అని బోరున విలపించడం జరిగింది,ఎవరు అనేది తెలవడం లేదు ఇలా చేసిన వారిని పోలీస్ వారు చర్యలు తీసుకొని వారికి తగిన బుద్ధి చెప్పాలని ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం నుండి మాకు ఏమైనా సహాయం చేయాలనికోరుకుంటున్నారు,అంజనమ్మ,గణేష్, అభిషేక్.

# జైలు నుంచి విడుదలైన ఖైదీలు సత్ప్రవర్తనతో జీవించాలి

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేష్ బాబు**

**నాగర్ కర్నూల్, జనవరి 25 ప్రజా జ్యోతి**

శిక్ష పడి జైలు నుంచి విడుదలైన ఖైదీలు సత్ప్రవర్తనతో జీవితం సాగించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబు అన్నారు.రాష్ట్ర హైకోర్టు ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో ఖైదీల హక్కుల పై స్థానిక సబ్ జైలులో నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థిక స్తోమత లేక న్యాయవాదిని పెట్టుకోలేని పరిస్థితుల్లో ఉన్న ఖైదీలు డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నాగర్ కర్నూల్ ను సంప్రదించి దరఖాస్తు చేసుకుంటే సంస్థ తరఫున ఉచితంగా ప్రభుత్వ న్యాయవాదిని నియమిస్తారని, ఖైదీల ఆరోగ్యాన్ని పరీక్షించడానికి వారానికి ఒకసారి ప్రభుత్వ డాక్టర్చే ఉచితంగా వైద్య సేవలు అందించి మందులు సరఫరా చేస్తారని,ఎవరైనా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నప్పుడు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్తారని అన్నారు.అనంతరం డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి జి.సబిత మాట్లాడుతూ ప్రభుత్వం ఖైదీలకు కల్పిస్తున్న వసతుల



గురించి ఖైదీలకు ఉండే హక్కుల గురించి వివరిస్తూ విచారణలో ఉన్న ఖైదీలు గాని శిక్ష పడిన ఖైదీలు గాని సత్ప్రవర్తనతో మెలిగినట్లయితే వారి ప్రవర్తన ను బట్టి ప్రతి సంవత్సరం ప్రభుత్వం జనవరి 26 మరియు ఆగస్టు 15 రోజుల్లో ఖైదీ విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. డి ఎస్ పి బి.శ్రీనివాసులు,చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఎమ్. మధుసూదన్ రావు,అడ్వకెట్స్, ఏసీబీ శ్రీరామ్ ఆర్య,పవన శేషసాయి,జైలు సూపరిన్ డెంట్ బి నాగరాజు,కోర్టు సిబ్బంది ఎమ్.కేశవరెడ్డి,ఖైదీలు పాల్గొన్నారు.

# పరిగి ప్రథమ కౌన్సిల్ సభ్యులకు ఆత్మీయ వీడ్కోలు





**- భావోద్వేగాలతో మున్సిపల్ కౌన్సిల్ వీడ్కోలు..**

**- ఎన్నో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ, ప్రజలకు జవాబుదారీగా బాధ్యతలు నిర్వహణ**

**- కౌన్సిల్ సభ్యుల వీడ్కోలు సన్మానం**

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి**

**పరిగి, జనవరి 25 (ప్రజాజ్యోతి):**

పరిగి పురపాలక సంఘం ప్రథమ కౌన్సిల్ సభ్యుల ఆత్మీయ వీడ్కోలు సభ పరిగి పట్టణంలో శనివారం భావోద్వేగాల నడుమ జరుపుకున్నారు. మేజర్ గ్రామ పంచాయితీగా ఉన్న పరిగి తెలంగాణ ప్రభుత్వం చేసిన పురపాలక సవరణ బిల్లులో భాగంగా 2018, ఆగస్టు 2న పురపాలక సంఘంగా ఏర్పడింది. తదనంతరం జరిగిన పురపాలక ఎన్నికలలో గెలుపొందిన పరిగి ప్రథమ కౌన్సిల్ సభ్యుల పదవి కాలం 27 జనవరి 2020 నుండి ప్రారంభమై 26 జనవరి 2025 వరకు కొనసాగిన కౌన్సిల్ సభ్యుల పదవికాలం ముగియనున్న నేపథ్యంలో పరిగి పట్టణంలోని పురపాలక కార్యాలయంలో కౌన్సిల్ సభ్యుల ఆత్మీయ వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు స్థానిక ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు దేశంతో పాటు పరిగి పట్టణ ప్రజలు కూడా ఎన్నో ఒడుగుదిగులు చూశారని అన్నారు. కౌన్సిల్ బాడీ ఏర్పాటై పురపాలక చైర్మన్ గా ముకుంద అశోక్ కుమార్ పదవి చేపట్టిన కొద్ది నెలలకే ప్రజలు కోవిడ్ మహమ్మారితో సతమతమవుతున్న వేళ పరిగి పురపాలక చైర్మన్ తో పాటు కౌన్సిలర్లు అందులో అందరు యువకులు కొత్తగా ఎన్నికైన వారు అయినప్పటికీ ఎంతో సమర్థవంతంగా చాకచక్యంగా ప్రజలకు సేవా చేశారని అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిగి మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం లక్ష్యంగా పని చేస్తున్నామని, ఇప్పటికే నీటి వసతులను 15 కోట్లు మరియు వార్డులలో సిసి రోడ్లు మరియు 5 కోట్ల రూపాయలతో నూతన మున్సిపల్ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని త్వరలో పనులు ప్రారంభిస్తాం అని తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం మరింత మున్సిపల్ పరిధి నీ పెంచడం జరుగుతుంది అని తెలిపారు. నూతనంగా ఏర్పడిన పరిగి మున్సిపాలిటీకి



ఐదు సంవత్సరాల నుంచి పాలన అందించిన చైర్మన్ లకు అలాగే కౌన్సలర్లకు అభినందనలు తెలియజేస్తూ తమ సేవలు ప్రజా శ్రేయస్సు కోసం భవిష్యత్తులో కూడా ఉండాలని తెలియజేశారు. అనంతరం మున్సిపల్ చైర్మెన్, పాలకవర్గ సభ్యులను శాలువాలతో, మెమొంటోలతో సత్కరించారు. పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల్లో పరిగి పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, అదేవిధంగా ప్రజలకు మెరుగైన సేవలందించే దిశగా తీసుకున్న నిర్ణయాలలో భాగస్వామ్యం కావడం గర్వకారణంగా భావిస్తున్నామని, ప్రజా సేవలో పదవులు వున్న లేకున్న ఎల్లప్పుడు అందుబాటులో వుంటామని వారు తేలిపారు. అదేవిధంగా పట్టణ అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి కి అలాగే పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపుతూ ఎల్లపుడూ అండగా ఉన్న పట్టణ ప్రజలందరికీ, సహాయ సహకారాలు అందించిన మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వాసియా తబస్సుం మౌలానా, అర్చన రవి కుమార్, వేముల కిరణ్‌కుమార్, వార్ల రవీంద్ర, ప్రసన్న లక్ష్మి, బొంబాయి నాగేశ్వర్, టి. వెంకటశ్, గొల్ల రాములమ్మ, సయ్యద్ షబానూర్ సుల్తానా రియాజ్, జరపుల శ్రీనివాస్, ఎదిరే కృష్ణ, ఖాజా బద్రుద్దీన్, ఎర్రగడ్డపల్లి అనుసూయ కృష్ణ, సమినా బేగం మీర్ తాహేర్ అలి, కో ఆప్షన్ సభ్యులు సానియా అన్వర్, ముజమ్మీల్, ముకుంద శేఖర్ మున్సిపల్ కమీషనర్ వెంకటయ్య తోపాటు ఏయంసి చైర్మన్ పరుషురాం రెడ్డి, ఏయంసి వైస్ చైర్మన్ సయ్యద్ అయ్యూబ్, కాంగ్రెస్ నాయకులు లాల్ కృష్ణ, హనుమంతు ముదిరాజ్, సయ్యద్ సర్వర్, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సన్ షైన్ హైదరాబాద్ టీం విమలాకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



**రాయపోల్ జనవరి 25 ప్రజా జ్యోతి**

ప్రస్తుత జీవన విధానంలో జరుగుతున్న మార్పుల వలన జీర్ణ వ్యవస్థకు సంబంధించి అనేక రకాల వ్యాధులు ప్రబలిస్తున్నాయని కీమ్స్ మరియు సన్ షైన్ హైదరాబాద్ టీం విమలాకర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జీర్ణవ్యవస్థ క్యాన్సర్ స్క్రీనింగ్ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు చాముండేశ్వరి గురు దత్త పీఠం శ్రీ కొడకండ్ల శ్రీరామ్ శరన్ శర్మ. సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం దొమ్మాట గాజులపల్లి సరిహద్దుల్లో విలసిల్లిన దక్షిణ కాశి కైలాసేశ్వర ఆలయ ప్రాంగణంలో డాక్టర్ విమలాకర్ మరియు వారి బృందంతో కుంజర యాత్ర ప్రారంభించడం జరిగిందన్నారు దాదాపుగా 300 మంది గ్రామ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలను అందించి 16 రకాల టెస్టులను నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కుంజర యాత్రలో భాగంగా ఇక్కడ నిర్వహించిన క్యాంపుతో రాష్ట్ర వ్యాప్తంగా 13వ ఉచిత వైద్య శిబిరం అని తెలిపారు రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తూ తొలి దశలోనే క్యాన్సర్ నివారణ మార్గాలను కొనుక్కొని ప్రజలను సుఖసంతోషాలతో నెలకొల్పేందుకు ఓ ఉద్యమంల ముందుకు తీసుకవెల్తున్నామని ఫౌండర్ మెనేజింగ్ ట్రస్టీ టీం డాక్టర్ ఇ విమలాకర్ తెలిపారు ఇలాంటి వైద్య శిబిరాలను తెలంగాణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సాయిలు మాజీ సర్పంచ్లు కొమ్మెర పూజిత-వెంకట్ రెడ్డి,అప్పవారి శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్, జనార్దన్ రెడ్డి సింహాచలం వైద్య సేవలను అందించిన డాక్టర్లు దేవాలయ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధం ఓటుహక్కు

**- సీనియర్ సిటిజన్స్ ను సత్కరించిన కొడంగల్ తాసిల్దార్ బి. విజయ్ కుమార్**

**కోడంగల్ జనవరి 25 ప్రజా జ్యోతి న్యూస్ :**



ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగం కల్పించిన విలువైన వజ్రాయుధం ఓటు హక్కు అని కొడంగల్ తాసిల్దార్ బి విజయకుమార్ తెలిపారు. శనివారం రోజు కొడంగల్ తాహసిల్దార్ కార్యాలయం వద్ద 15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొడంగల్ తహసిల్దార్ కార్యాల యం లో సీనియర్ సిటిజెన్ లను ఘనంగా సన్మానించారు. కొడంగల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ లో మరియు కొడంగల్ మండలంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలు వివిధ ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో అధికారులు, అనధి కారులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులువిద్యార్థినీ విద్యార్థులు నేను కచ్చితంగా ఓటు వేస్తాను అని ప్రతిజ్ఞ లో పాల్గొన్నారు. కార్య క్రమంలో ఎంపీడీవో ఉషశ్రీ, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణారెడ్డి, ఎంపీ ఓ జైపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ , ఎంఈఓ రామ్ రెడ్డి డిటి అనిత , డిటి శ్రీనివాస్ , మరియు తాసిల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## భారత రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధం ఓటుహక్కు :

**- మోమిన్ పెట్ తాసిల్దార్ మనోహార్ చక్రవర్తి**




మోమిన్ పెట్ జనవరి 25 ప్రజా జ్యోతి

ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగం కల్పించిన విలువైన వజ్రాయుధంఓటు హక్కు అని మోమిన్ పేట్ తాసిల్దార్ మనోహార్ చక్రవర్తి తెలిపారు. శనివారం రోజు మోమిన్ పెట్ తాహసిల్దార్ కార్యాలయం వద్ద 15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోమిన్‌పెట్ తహసిల్దార్ కార్యాలయంలో మోమిన్ పెట్ మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ లో మరియు మండలంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలు వివిధ ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో అధికారులు, అనధికారులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు నేను కచ్చితంగా ఓటు వేస్తాను అని ప్రతిజ్ఞ లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మిసీనియర్ అసిస్టెంట్ ఎంపీ ఓ యాదగిరి ఎంఈఓ మల్లేశంమరియు తాసిల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## వికారాబాద్ జిల్లా పోలీస్ కళా బృందం

**-బాల్యవివాహాలు చేస్తే కఠినమైన చర్యలు ఉంటాయి**
**- ఎస్ఐ పి శంకర్**





బషీరాబాద్ జనవరి 25 ప్రజా జ్యోతి

గ్రామాలలో బాల్య వివాలు చేస్తే కఠినమైన చర్యలు ఉంటాయని ఎస్ఐపి శంకర్ అన్నారు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మంతన్ గౌడ్ తాండ లో కళాజాత బృందం శనివారం రోజు వికారాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారంగా బషీరాబాద్ ఎస్ఐ పి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో ఎస్ఐ పి శంకర్ మాట్లాడుతూ బాల్యవివాహాలు సైబర్ నేరాల గురించి, తల్లిదండ్రుల వేదించడం, అంటరానితనం, సైబర్ నేరాల పై, మాదకద్రవ్యాలు, హెల్మెంట్ ప్రాముఖ్యత, 100 డైల్, డ్రంక్ అండ్ డ్రైవ్, వంటి అంశాల గురించి గ్రామాలలో కళాజాత బృందంతో అవగాహన కార్యకారాము నిర్వహించడం జరిగింది. చక్కటి పాటలతో వారి మాటలతో వచ్చిన గ్రామ ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలియజేయడం జరిగింది. వీటి అంశాలపై గ్రామాలలో ఉన్న ప్రతి ఒక్కరూ ఆలోచించుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సంక్షేమ పథకాల చేరువ

**- కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్**
**- ప్రజా పాలనలో అర్హులందరికి సంక్షేమ పథకాలు**
**- ప్రతిష్టాత్మకంగా నేటి నుంచి నాలుగు పథకాల అమలు**
**- ఎమ్మెల్యే సహకారంతో అర్హులందరికీ పథకాల లబ్ది**



యాచారం, జనవరి 25 (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాలతో పాటు ఇతర అన్ని సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ అన్నారు. శనివారం ఆయన యాచారంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో అర్హులందరికి సంక్షేమ పథకాలు అందనున్నాయని అన్నారు. జనవరి 26 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు సంక్షేమ పథకాలను అమలు చేయనుందన్నారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల ద్వారా ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో నియోజకవర్గం లోని అర్హులైన పేద ప్రజలందరికీ ప్రయోజనం చేకూరను ందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ఆర్టిసి ద్వారా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రూ. 500లకే వంట గ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంట్ అంది స్తోందని చరిత్రలో నిలిచి పోయేలా రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ ని కూడా చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పదేళ్లుగా గత ప్రభుత్వం ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, రేషన్ కార్డు, కొత్త పింఛన్ మంజూరు చేయలేదని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో ప్రతిపక్ష పార్టీల కల్లబొల్లి మాటలు నమ్మి ఎవరూ ఆందోళన చెందవద్దని అర్హులందరికీ సంక్షేమ పథకాల ప్రయోజనం కలుగునుందని అన్నారు.

# కుష్టు వ్యాధి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

**-కుష్టు వ్యాధి లక్షణాలను తొలిదశలోనే గుర్తించాలి**
**-జిల్లా వైద్యాధికారి కె.వి.స్వరాజ్యలక్ష్మి**

నాగర్ కర్నూల్, జనవరి 25 ప్రజా జ్యోతి

కుష్టు వ్యాధి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని కుష్టు వ్యాధి లక్షణాలను తొలిదశలోనే గుర్తించాలని జిల్లా వైద్యాధికారి కెవి.స్వరాజ్య లక్ష్మి అన్నారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ భవనంలో వైద్యాధికారులకు, కుష్టు వ్యాధి నోడల్ పర్సన్స్ కు నిర్వహించిన సమా వేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజలు కుష్టి వ్యాధి పట్ల అవగాహన కలిగి, రక్షణాల తొలిదశలోనే (స్పర్శ లేని మచ్చలు)లేని వారే స్వచ్ఛందంగా స్పందించి వైద్య సిబ్బందిని సంప్రదించాలని అన్నారు. జనవరి 3న జరిగే మహాత్మా గాంధీ వర్ధంతిని కుష్టు వ్యాధి వ్యతిరేక దినంగా పాటిస్తామని ఆ రోజున జిల్లాలోని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి, ప్రతినిధులను ,ప్రజలను, యువతను సమీకరించి వారితో కుష్టి వ్యాధి లక్షణాలు చికిత్స గురించి చర్చించి అందరితో ప్రతిజ్ఞ చేయించాలని అన్నారు.తొలి దశలోనే గుర్తించి శారీరక అంగవైకల్యం బారిన పడకుండా చేయవచ్చుని,2030 వరకల్లా నాగర్ కర్నూల్ జిల్లాను కుష్టి వ్యాధి రహిత జిల్లాగా చేయడంలో సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్యాధికారి ఎం.వెంకట దాస్,డాక్టర్ తారా సింగ్,ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాజశేఖర్,జిల్లా టీకాల అధికారి డాక్టర్ రవికుమార్ నాయక్, డిపిఓ రేనయ్య,డిప్యూటీ పారామెడికల్ అధికారులు సుకుమార్ రెడ్డి,వెంకటయ్య, ఆకుతోట మధుమోహన్,చంద్రశేఖర్ ఆజాద్, తదితరులు పాల్గొన్నారు.




# బషీరాబాద్ మండలంలో ఘనంగా 15వ, జాతీయ ఓటర్ల దినోత్సవం



**- ఓటు అనేవజ్రయుదాన్ని కచ్చితంగా వినియోగించుకోవాలి**
**- తాహాశీల్దార్ వెంకటేష్**

బషీరాబాద్ జనవరి 25 ప్రజా జ్యోతి

ఓటు అనేవజ్రాయుధాన్ని 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి వినియోగించుకోవాలని బషీరాబాద్ తాసిల్దార్ వెంకటేష్ అన్నారు. బషీరాబాద్ మండల కేంద్రంలో శనివారం రోజు 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థుల ర్యాలీతో మండల్ తాసిల్దార్ వెంకటేష్, ఎస్ఐ పి శంకర్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు హీర్య నాయక్, విద్యార్థులతో కలిసి మండల కేంద్రంలో ర్యాలీ చేయడం జరిగింది ఈ సందర్భంలో తాసిల్దార్ వెంకటేష్ ఎస్ఐ శంకర్, ప్రధానోపాధ్యాయులు హీర్య నాయక్, మాట్లాడుతూ ఓటు అనేది వజ్రాయుధం లాంటిది 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని, యువత ఆలోచించి ఓటు హక్కును వినియోగించుకొని మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నాగార్జున రెడ్డి ,సీనియర్ అసిస్టెంట్ వెంకటేశం, సర్వేర్ ప్రభాకర్, ఉపాధ్యాయులు ఎస్ రవికుమార్, బి నాగరాజ్, గంగన్న, టీచర్స్ ,జూనియర్ అసిస్టెంట్ రికార్డర్ అసిస్టెంట్, గోవిందు నర్సమ్మ కృష్ణ బిచ్చప్ప వెంకట్ రెడ్డి, మాణిక్ రావ్ , నవీన్,తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో దరఖాస్తు ల తో కాలయాపనా చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం

- అరకొర రుణమాఫీతో రైతులకు పెరిగిన రుణబాధలు
- రాయపోల్ మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు కర్నాల సత్యనారాయణ

రాయపోల్ జనవరి 25 ప్రజా జ్యోతి



తెలంగాణలో దరఖాస్తులతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుంది తప్ప పథకాలు అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సిగ్గుచేటు అని రాయపోల్ మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు కర్నాల సత్యనారాయణ అన్నారు శనివారం రాయపోల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఉప అధ్యక్షులు కర్నాల సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పరిపాలన పడకేసిందని, అప్లికేషన్స్ స్వీకరిస్తూ కాలం గడుపుతుంది అని అన్నారు. 6 గ్యారంటీలు, ఆటే పోయినవి, రైతులకు సంపూర్ణ రుణమాఫీ జడేలేదు అని. రైతు ఏడ్చిన రాజ్యంఎద్దు ఏడ్చిన వ్యవసాయం మంచిది కాదంటారు. కేసీఆర్ రైతు సంక్షేమమే లక్ష్యంగా పదేండ్లు రాష్ట్రాన్ని పాలించారు. దేశమే తెలంగాణ వైపు చూసేలా వ్యవసాయాన్ని రైతులకు పండుగ చేశారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో అంతా తలకిందులైంది. సగటున రోజుకో రైతు తనువు చాలిస్తున్నాడు. రుణమాఫీ అరకొరగా కావడంతోపాటు ప్రభుత్వం నుంచి పెట్టుబడి సాయమూ అందడం లేదు. సాగునీటి ఇక్కట్లూ తోడవడంతో దిగుబడి పడిపోయింది. అప్పుల పాలై రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. అని ఇకనైనా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ప్రజల పక్షాన పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో ప్రజలు లబ్ది పొందారున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను మర్చిపోయి అరుస్తున్నారు. ప్రజా పాలన గ్రామసభలో అర్హులకు ఇవ్వాల్సింది పోయి అనర్హులకు పథకాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఇవ్వడంలో అర్హులకు ఇవ్వాల్సింది పోయి అనర్హుల పేర్లు గ్రామ సభలో చదవడం కాంగ్రెస్ ప్రభుత్వం నచ్చిందన్నారు అసలైన అర్హులకు పథకాలు అందించి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు

# మాజీ మంత్రి కుమారునికి రక్షణ కరువు

- అక్రమంగా నా భూమిని కబ్జా చేశారు..?
- నా భూమిని కబ్జా చేసి నా భార్యపై దాడి చేశారు
- మాజీ మంత్రి తనయుడు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి ఆవేదన




సిద్దిపేట ప్రజాజ్యోతి :

రాజకీయ నాయకుల ప్రోత్సాహం, అండదండలతో తన భూమిని అక్రమంగా.. దర్జాగా కబ్జా చేశారని మాజీ మంత్రి నిమ్మ రాజారెడ్డి తనయుడు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేసాడు. శనివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, గాగిల్లాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 8/1లో నాకు 7 ఎకరాల 31 గుంటల భూమి కలదు. అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోష్ రాజకీయ నాయకుల ప్రోత్సాహంతో భూకబ్జాదార్ దర్జాగా తన భూమిని కబ్జా చేశాడని మాజీ మంత్రి కుమారుడు శ్రీనివాస్ రెడ్డి తెలియచేశారు. తన తండ్రి మాజీ మంత్రి నిమ్మ రాజారెడ్డికి చెందిన ఆస్తి వారసత్వంగా తనకు వచ్చిన భూమిలో గత కొన్ని సంవత్సరాల నుండి తన మరియు నా కౌలుదార్ కేశపురము కొమురయ్య ఆధీనంలో ఉన్న ఆ భూమిపై కన్నేసిన భూకబ్జాదారు గుండా ఐన మేక సంతోష్ మాజీ మంత్రి రెండవ కుమారుడు సంజీవరెడ్డి తనయుడు చేర్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ కుమార్ రెడ్డి ని ఆసరాగా కలుపుకొని ఇద్దరు కలిసి రాజకీయ నాయకుల ప్రోత్సాహం మరియు అండ దండలతో రెవెన్యూ అధికారులను కలుపుకుని వారికి అనుకూలంగా రెవిన్యూ రికార్డు లను మార్పిడి చేసి తనకున్న భూమిలోని 4 ఎకరాల భూమిని అక్రమంగా కల్పితమైన డాక్యుమెంట్ సృష్టించి మమ్ములను మనోవేదనలకు గురి చేస్తున్నారు.

కోర్టు ఆదేశాలు దిక్కరించి

తన తాత మాజీ మంత్రి రాజారెడ్డి సంపాదించిన ఆస్తులకు సంబంధించి రాజారెడ్డి కి చెందిన కుటుంబ సభ్యులు క్రయ విక్రయాలు జరపకూడదని నవంబర్ 3 2011 సంవత్సరంలోనే కోర్టు ద్వారా మధ్యంతర ఉత్తర్వులు జారి చేయబడినవి. నిమ్మ రాజీవ్ కుమార్ రెడ్డి, అతని తల్లి ఉమా దేవి,మరియు అతని చిన్నాన నిమ్మ ప్రభాకర్ రెడ్డి లు కలిసి కోర్టులో కేసు వేసారని, కోర్టు ఆదేశాలను దిక్కరించిన వీరే గుండా మరియు భూ కబ్జాదారైన మేక సంతోష్, నిమ్మ రాజీవ్ రెడ్డి,చిలివేరు వెంకట్ రెడ్డిలు మధ్యంతర ఉత్తర్వులు ఉన్నప్పటికీ అక్రమంగా భూమి లోనికి ప్రవేశించి,ఎలాంటి ఆధారాలు లేకుండా 7ఎకరాల 31 గుంటల భూమిని కబ్జా చేయడానికి వచ్చి మమ్ములను భయ భ్రాంతులకు గురి చేయుచున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు.

అడిగినందుకు శ్రీనివాస్ రెడ్డి, భార్య అనితపై దాడి

తమకు చెందిన భూమిని అక్రమంగా భూ కబ్జా చేసుకోవడం ఏమిటని అడిగిన శ్రీనివాస్ రెడ్డి భార్య నిమ్మ అనితపై గుండా ఐన మేక సంతోష్ అతని భార్య శ్రీలతతో కలిసి అనిత పై తీవ్రంగా దాడి చేసి గాయపరిచినారు, మరియు వారితో పాటు మేక గోపాల్, అతని భార్య, నా యొక్క కౌలుదారు కేశాపురం కొమురయ్య నియమించుకన్నా సహాయ కౌలుదారు పుప్పాల కన్నయ్య, పుప్పాల రవి, పుప్పాల హరీష్ లు నిమ్మ శ్రీనివాస్ రెడ్డిపై దౌర్జన్యంగా దుర్భషలాడుతూ అతని వద్ద ఉన్న మొబైల్ ఫోన్ పొలంలోకి విసిరివేసి, అతని వద్ద ఉన్న భూమికి సంబంధించిన విలువగల డాక్యుమెంట్స్, రెండు సెల్ ఫోన్లు, కొంత డబ్బు ను దౌర్జన్యంగా తీసుకెళ్లారని అనిత, ఆమె భర్త శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇట్టి విషయంపై తన భూమికి సంబంధించిన పత్రాలతో సహా దాడికి ముందే పలుమార్లు పోలీస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకుండ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దాడి జరిగినప్పటికి మద్దూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి భూమికి సంబంధించిన కోర్టు ఆర్డర్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల పత్రాలతో సహా శ్రీనివాస్ రెడ్డి అతని భార్య అనిత పోలీస్ అధికారులు, తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ స్పష్టమైన కోర్టు ఉత్తర్వులను కూడా అమలు చేయకుండ బేఖాతర్ చేస్తూ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా భూ కబ్జాదారైనా సంతోష్, రాజీవ్ లకు సహకరించిన ఎస్ఐ లపై కూడా ఉన్నత స్థాయి అధికారులు విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

## ఘనంగా మనసున్న మహారాజు మాజీ ఎమ్మెల్యే ఎం నారాయణ రావు మహారాజ్ జన్మదిన వేడుకలు



బషీరాబాద్ జనవరి 25 ప్రజా జ్యోతి

మనసున్న మహారాజ్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ఎమ్మెల్యే నారాయణరావు మహారాజ్ జన్మదిన వేడుకలు వెంకటేష్ మారాజు ఆధ్వర్యంలో శనివారం రోజు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి తినిపించుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పవన్ ఠాకూర్, సిద్దు, సంగమేష్ సేట్, రాజన్న, శైలు గౌడ్ మునీర్, ఖాళీద్, జగన్, దన్ సింగ్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ర్యాలీ





హుస్నాబాద్, జనవరి 25 (ప్రజా జ్యోతి):

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణ కేంద్రంలో పాఠశాల విద్యార్థులతో కలిసి రెవెన్యూ అధికారులు ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో విద్యార్థులతో కలిసి ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రామ్మూర్తి మాట్లాడుతూ రాజ్యాంగం స్త్రీ, పురుష లింగ బేధం లేకుండా 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిందని తెలిపారు. ధనవంతులు, పేదవారు అని భేదం లేకుండా అందరికీ రాజ్యాంగం సమానమైన ఓటు హక్కు ఇచ్చిందన్నారు. ఓటు హక్కును పొందడంతో పాటు ఎన్నికల ఓటింగ్ లో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతనంగా ఓటు హక్కు పొందిన వారికి ఓటర్ ఐడి కార్డులు అందించడం తోపాటు సీనియర్ సిటిజన్స్ కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రవీందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, వాసుదేవ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో బహుమతులు ప్రధానం



హుస్నాబాద్, జనవరి 25 (ప్రజా జ్యోతి):

ప్రారంభించిన పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సంక్రాంతి పండుగ నేపథ్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలకు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల ప్రకారం శనివారం బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకట్, వైస్ చైర్మన్ అయిలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు కోమటి స్వర్ణలత, పున్న లావణ్య , సరోజన, వల్లపు రాజు, 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూదరి వరప్రసాద్, పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు అక్కు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బూరుగు కృష్ణ స్వామి , పున్నసది , గడిపే రామ , పచ్చిమట్ల రాదా, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి నాంది: తహసిల్దార్ సురేఖ



కోహెడ,జనవరి 25 (ప్రజా జ్యోతి):

15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని కోహెడ తహసీల్దార్ కార్యాలయం ఆధ్వర్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యతను చాటే ర్యాలీ నిర్వహించారు. తహసిల్దార్ సురేఖ నేతృత్వంలో ఉదయం 11 గంటలకు తహసీల్దార్ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు సాగిన ర్యాలీ, ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు విశేషంగా ఆకర్షణీయంగా నిలిచింది. "విధుల గుండా ఓటు విలువ తెలుసుకో.. నమోదు చేసుకో" అనే నినాదాలు చేస్తూ ముందుకు సాగిన ర్యాలీ చివరగా అంబేద్కర్ విగ్రహం వద్ద ముగిసింది. అక్కడ అందరూ కలిసి "మా ఓటు డబ్బుకు, మద్యానికి, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా వినియోగిస్తాం" అంటూ ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా తహసిల్దార్ సురేఖ మాట్లాడుతూ, "18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అవ్వడమే కాకుండా, తమ ఓటు హక్కును వినియోగించడం వారి ప్రథమ కర్తవ్యం. దేశాన్ని పాలించే నాయకులను ఎన్నుకునే హక్కు రాజ్యాంగం అందించిన వరం. ఈ హక్కును సద్వినియోగం చేయడం ప్రతి పౌరుడి బాధ్యత" అని తెలిపారు. అలాగే, దేశ ఆర్థిక, సామాజిక, రాజకీయ అభివృద్ధిలో ఓటు హక్కు కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.ఓటరు జాబితాలో మార్పులు, సవరణలు, తొలగింపుల కొరకు ప్రభుత్వం అందించిన అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, రాజకీయ నాయకులు, విద్యార్థులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ర్యాలీ ముగిసిన అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తమ పనిలో ప్రతిభ చూపిన బ్లాక్ లెవెల్ ఆఫీసర్లకు (బిఎల్వోస్) ప్రశంస పత్రాలను తహసిల్దార్ సురేఖ అందజేశారు.

## పేద ప్రజలకు 6 గ్యారంటీలు ఇవ్వడంలో విఫలమవుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- యెన్నెపల్లి బిజెపి యువ నాయకుడు మహేష్ బాబు ముదిరాజ్**

మొయినాబాద్ జనవరి 25 (ప్రజా జ్యోతి )



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 13 నెలలు అవుతుంది. 6 గ్యారెంటీల కోసం, ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల్లోనే ఆరు గ్యారెంటీల కోసం, దరఖాసులు చేసుకున్న పేద ప్రజలకు, ఏ ఒక్క పథకం కూడా అందలేదు, మహిళలకు మహాలక్ష్మి పథకం అనే ఎక్కడ పాయే, మహిళలకు ఎలక్ట్రిక్ స్కూటీ అన్నారు, పెళ్లి చేసుకున్న మహిళకు నగదుతో పాటు తులం బంగారం అనే ఎక్కడ పాయే పథకాలన్నీ, వృద్ధులకు వికలాంగులకు పింఛన్లు ఇంకా కూడా రాలేవు, 4000 పింఛన్లు 6000 చేస్తామన్నారు, ఇన్ని పథకాలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి ఏడాది అయిన పేద ప్రజలకి అందని పథకాలు, ఈ పథకాలు ఒక కళ గానే మిగిలిపోతట్టున్నాయి, మళ్లీ జనవరిలో సర్పంచ్ ఎలక్షన్ అవుతాయని, అభ్యర్థులు వేచి చూస్తున్నారు, ఫిబ్రవరిలో అన్నారు, అవి కూడా అవుతాయో అవ్వయో, అయ్యో మయ్య పరిస్థితిలో, జనాలు ఉన్నారు, ఇప్పటికైనా పెట్టిన దరఖాస్తులు, స్వీకరించి అరుదులైన పేద ప్రజలందరికీ అందాలని, ప్రతి నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందేలా చేయాలని పేదలకు రాష్ట్ర ప్రభుత్వం, అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు ఇవ్వాలని కోరారు.

## నేడు బేగంపేటలో ఉచిత వినికిడి శిబిరం

**- ఏషియన్ ఈ.ఎన్.టి కేర్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత వినికిడి పరీక్షలు**

ఘట్కేసర్, జనవరి 25 (ప్రజా జ్యోతి) :

చెవి, ముక్కు, గొంతు సంరక్షణలో ప్రముఖ క్లినిక్ అయిన ఏషియన్ ఈఎన్టి కేర్ సెంటర్ ఆదివారం బేగంపేటలోని క్లినిక్లో ఉ.10 గం.ల నుండి సాయంత్రం 4 గం.ల వరకు ఉచిత వినికిడి ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శనివారం ఒక ప్రకటన లో తెలిపింది. వినికిడి లోపం, దాని ప్రభావం గురించి అవగాహన పెంచడం, వినికిడి లోపాలతో పోరాడుతున్న వారికి అధునాతన పరిష్కారాలను అందించడం ఈ శిబిరం యొక్క ముఖ్య లక్ష్యం అని ఈ.ఎన్.టి సర్జన్ డా.చావా ఆంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వయసుల వారికి ఉచిత వినికిడి పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఆదివారం నిర్వహించే ఉచిత వినికిడి శిబిరంలో ఆడియో మెట్రీ, బెరా టెస్ట్, హియరింగ్ టెస్ట్, క్లాకియర్ ఇంప్లాంట్ కావాల్సిన అన్ని రకాల పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. పరీక్షలలో ఏవైన వినికిడి సమస్యలు వస్తే ఆ సమస్యలకు కచ్చితమైన పరిష్కారం చూపుతామన్నారు. అంతే కాకుండా ఇదివరకు వినికిడి సమస్యలతో బాధ పడుతున్న వారికి సరైన పరిష్కారం ఇక్కడ లభిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలని ఆయన కోరారు. ఉచిత వినికిడి ఆరోగ్య శిబిరం కోసం నమోదు చేసుకోవడానికి, ఆసక్తిగల వ్యక్తులు 8179033446 లేదా 8008188800కు కాల్ చేయవచ్చని అన్నారు.

## మోహన్ భగవత్ పై వెంటనే చర్యలు తీసుకోవాలి

**- జీడిమెట్ల సిఐ కి ఫిర్యాదు చేసిన ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్**

కుత్బుల్లాపూర్, జనవరి 25 (ప్రజా జ్యోతి) :




మోహన్ భగవత్పై వెంటనే చర్యలు తీసుకోవాలని జీడిమెట్ల సీఐ మల్లేష్ కు తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్, తెలంగాణ విద్యార్థి నాయకులు ఫిర్యాదు చేశారు. మన స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలను అవమానిస్తూ, దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తూ రామ మందిర ప్రతిష్ఠాపన సమయంలోనే భారతదేశం"నిజమైన స్వాతంత్ర్యం" సాధించిందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పేర్కొన్నారు. సంఘ్ యొక్క పునర్మార్పిడి చర్యలు లేకుండా ఆదివాసీలు "దేశ వ్యతిరేకులు"అనే అతని వ్యాఖ్యలు వారి గౌరవంపై దాడి చేస్తాయి. మత అసహనాన్ని ప్రోత్సహిస్తాయి. కాబట్టి, భగవత్ దేశద్రోహ చర్యలపై విద్వేషాన్ని ప్రోత్సహించడం, మన ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కడం కోసం ఆయనపై పోలీసు ఫిర్యాదులు చేయాలని ఎన్ ఎస్ యు ఐ తెలంగాణ నాయకులందరినీ కోరుతున్నామని అన్నారు. మన రాజ్యాంగాన్ని, జాతీయ సమగ్రతను కాపాడుకోవడానికి ఐక్యంగా నిలబడదామని ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరి ఆదేశాల మేరకు మోహన్ భగవత్పై పోలీసు చర్యలు తీసుకోవాలని జీడిమెట్ల పీఎస్ సీఐ మల్లేష్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్ ఎస్ యుఐ నాయకులు, ఎం.సాయి కిరణ్, విశ్వ, యువజన కాంగ్రెస్ కుత్బుల్లాపూర్ ఉపాధ్యక్షులు అరుణ్ గౌడ్, విజయ్, భానుగౌడ్, కుషువల్, సాయి, హరీష్ ఎన్ ఎస్ యు ఐ యువకులు పాల్గొన్నారు.

# అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేనా

**– నేటి నుంచి అమల్లోకి కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా పథకాలు**




**ఘట్కేసర్, జనవరి 25 (ప్రజా జ్యోతి) :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ సభల్లో భాగంగా మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీలో నిర్వహించిన గ్రామ సభల్లో సగానికి పైగా వార్డుల్లో తమ పేరు జాబితాల్లో లేదంటూ అధికారులపై ప్రజలు నిరసన గళం వినిపించారు. నేటి నుండి ప్రారంభమయ్యే పథకాల్లో ఎక్కువ మంది ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల కొరకే గ్రామసభలకు వచ్చారు. కేవలం అధికారంలో ఉన్న ప్రభుత్వ ప్రజాప్రతినిధులకే వచ్చాయని, సరైన పద్ధతిలో అర్హుల ఎంపిక జరగలేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఏ విధమైన అర్హతలు లేని వారికే దాదాపుగా పథకాలు ఖరారు అయ్యాయని అంటున్నారు. మా పేరు ఎందుకు రాలేదు అని అడిగిన వారిని మళ్ళీ దరఖాస్తు చేసుకోండి అంటూ అధికారులు చేతులు దులిపేసుకున్నారని వాపోతున్నారు. మళ్ళీ ఎందుకు దరఖాస్తు చేసుకోవాలని అడిగితే మాత్రం అధికారుల నుండి సరైన సమాధానం అందలేదని అన్నారు. గ్రామసభల్లో చదివిన జాబితాల్లో ఏవైనా అభ్యంతరాలు ఉంటె వారి పేర్లు తొలగించి నిజమైన అర్హులకు పథకాలు అందిస్తామని చెప్పిన అధికారులు ఆవిదంగా చేస్తారా అని ప్రజల మనోగతం. ఇది ఇలా ఉంటే శనివారం ముఖ్యమంత్రి హైదరాబాద్‌లోని ఇంటిగ్రేడెట్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఈ నాలుగు పథకాలు అమలుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో నిజమైన లబ్ధిదారులకు ఏమాత్రం అన్యాయం జరగొద్దని సూచించారు. అనర్హులైన వారికి లబ్ధి చేకూర్చితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సిఏం సూచించిన విదంగా మున్సిపాలిటీ అధికారులు పాటించి నిజమైన అర్హులను ఎంపిక చేస్తారా? లేదా ఎదురుచూడాలని ప్రజలు అంటున్నారు.

# ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటు ఎప్పుడు హక్కు



**– ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలి**

**– 18 ఏళ్లు నిండిన యువ ఓటర్లు ఖచ్చితంగా ఓటరుగా నమోదు చేసుకోవాలి**

**– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ ( ప్రజాజ్యోతి )**

ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటు హక్కు అని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం, ఓటరు అవగాహన కార్యక్రమ ర్యాలీ ని స్థానిక పోస్ట్ ఆఫీస్ సర్కిల్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా స్టేడియం లో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ముందుగా అందరికీ జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాది , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతంగా ఎన్నికలు చేపట్టామన్నారు. స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి మండలంలో ఓటు హక్కు గురించి ఓటరుకు అవగాహన కల్పించామని వివరించారు. జిల్లాలోని ప్రతి పాఠశాల, కళాశాలల్లో నిర్వహించే ప్రత్యేక క్యాంపెయిన్ ల ద్వారా, ఎన్నికల కమిషన్ పోర్టల్ ద్వారా, ఓటరు యాప్ ద్వారా, 1950 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా, బూత్ స్థాయి కేంద్రాల ద్వారా కొత్త ఓటరుగా, అలాగే ఎవరికైనా ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే కూడా నమోదు చేసుకోవచ్చని వెల్లడించారు.ఈ ఏడాది థీమ్ వచ్చేసి నథింగ్ లైక్ ఓటింగ్.. ఐ ఓట్ ఫర్ సూర్ అనే నినాదంతో ప్రజాస్వామ్యంలో



ఓటుకు మించి ఏదీ లేదు. ఖచ్చితంగా నేను ఓటు వేస్తాను అనే ఉద్దేశమని పేర్కొన్నారు. భారతదేశం.. విభిన్న సంస్కృతి, సంప్రదాయాలతో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగాఅవతరించిందన్నారు. ఇంతటి ఘనత గల భారతదేశంలో ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలన్నారు. రాబోయే పంచాయతీ, మునిసిపల్ ఎన్నికల్లో అర్హులైన ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా యువత, వివిధ వర్గాలకు చెందిన వారు ఎక్కువగా పాల్గొనాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది శక్తిమంతమైన ఆయుధమని, ఓటును అమ్ముకోకుండా బాధ్యతగా ఓటును వేయాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, ప్రజలు, విద్యార్థులు, తదితరులు ఓటరు ప్రతిజ్ఞ చేశారు. సీనియర్ సిటిజన్స్ ను పూలమాలలు వేసి శాలువతో సత్కరించారు.బూత్ స్థాయి సిబ్బందికి మొమెంటో లతో పాటు ప్రశంసాపత్రాలను అందజేశారు. వ్యాసరచన, వక్తృత్వ రంగోలి పోటీలలో విజేతలైన విద్యార్థులకు ప్రశంసా పత్రము, షీల్డ్ బహుమతులు అందించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఉత్తమ సేవలందించిన సిబ్బందినీ ప్రశంసా పత్రం తో సత్కరించారు. ఓటరు దినోత్సవం నేపథ్యంలో సాంస్కృతిక సారథి కళాకారులు ఓటు హక్కుపై పాడిన పాటలు ఎంతగానో స్ఫూర్తిని నింపాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అడిషనల్ ఎస్పీ మహేందర్ డిఆర్ఓ, భుజంగరావు, ఆర్డీవో రమాదేవి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎలక్షన్ విభాగం డిప్యూటీ తాహసిల్దార్ నవీన్, యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు, తాహసిల్దార్ లక్ష్మణ్ బాబు, సీనియర్ సిటిజన్స్ , వివిధ ప్రభుత్వ పాఠశాల, కళాశాలల విద్యార్థిని విద్యార్థులు,వయోవృద్ధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీ హైస్కూల్లో ఆకట్టుకున్న మాక్ అసెంబ్లీ



**యాచారం, జనవరి 25 (ప్రజాజ్యోతి):**

మేడిపల్లి జెడ్పి హైస్కూల్లో హెచ్ఎం ఉదయశ్రీ ఆధ్వర్యంలో విద్యార్థులు నిర్వహించిన మాక్ అసెంబ్లీ అత్యద్భుతంగా ఆకట్టుకొని ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు నమూనా అసెంబ్లీ సమావేశం జరిగే విధానాన్ని కళ్లకుకట్టినట్లుగా నిర్వహించారు. మాక్ అసెంబ్లీలో విద్యార్థులు ముఖ్యమంత్రిగా, స్పీకర్ గా, హోం మంత్రిగా, పాత్రలు పోషించారు. మాక్ అసెంబ్లీలో ప్రస్తుత పరిస్థితులపై ప్రశ్నల రూపంలో సంధిస్తూ సభను విజయవంతంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులుగా అభినయించి విద్యార్థులు ప్రశ్నలు అడిగిన తీరు, సమాధానాలు చెప్పిన విధానం పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థి దశలోనే సమకాలీన రాజకీయ అంశాలు, ప్రభుత్వ విధానాలపై అవగాహన కలిగేలా విద్యార్థులకు మాక్ అసెంబ్లీని నిర్వహించామని హెచ్ఎం అన్నారు. కార్యక్రమంలో టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గొట్టంగొట్ట ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయండి



**జహీరాబాద్, జనవరి 25( ప్రజా జ్యోతి న్యూస్ )**

కర్ణాటకలోని బసవకళ్యాణ్‌లో జరుగుతున్న భీమా కొరెగావ్ విజయ ఉత్సవ కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్ర పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే ను తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేట్ ప్రెసిడెంట్, బి.శ్యామ్ తమ బృందంతో కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని జహీరాబాద్‌కు దగ్గరగా ఉన్న గొట్టంగొట్ట అటవీ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించి కర్ణాటక మంత్రి దానికి సంబందించి నివేదిక ఇవ్వాలని సూచించారు. ఆ ప్రాంతంలో రోడ్లు మరియు పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని హామిచ్చారు. సానుకూలంగా స్పందించినందుకు తెలంగాణ బృందం మంత్రికు ధన్యవాదములు తెలిపారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైంది

**– ఎమ్మెల్యే టిఆర్ఆర్**

**పరిగి, జనవరి 25 (ప్రజాజ్యోతి):**




జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని శనివారం పరిగి ఎమ్మార్వో ఆఫీస్ నుంచి గాంధీ చౌక్ వరకు అవ గాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా డిసిసి అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరై ర్యాలీని ప్రారంభించారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని దీని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎమ్మెల్యే ?టి. రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. నిజమైన ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడానికి ఓటును వినియోగిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# ప్రపంచ చరిత్రలో ఎమ్మార్పీఎస్ ఉద్యమం మైలురాయిగా నిలుస్తుంది

**ఓయూ జెఏసి నేత దరువు అంజన్న**

**మహా ప్రదర్శనను విజయవంతం చేద్దాం**

**మేకల నరసింహ**

**బీసీ సంఘాలు మద్దతివ్వడం హర్షనీయం**

**దుడ్డు రాహుల్**

**భారీగా తరలిన బిసి,దళిత సంఘాల నేతలు**



**కుత్బుల్లాపూర్ జనవరి 25(ప్రజా జ్యోతి )** గత 30 సంవత్సరాలుగా ఎస్సీ మాదిగ,మాదిగ ఉపకులాల ఏబిసిడి వర్గీకరణ జరగాలని జరుగుతున్న పోరాటం ధర్మబద్ధమైనదని ఓయూ జేఏసీ నేత దరువు అంజన్న అన్నారు,

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గండి మైసమ్మలో చౌరస్తాలో జరిగిన ప్రదర్శనను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ,

1994న మొదలైన ఉద్యమం నేటికీ నిరంతరంగా కొనసాగుతున్న

వైనాన్ని ఆయన కొనియాడారు, 30 సంవత్సరాల ఉద్యమ కాలంలో ఎందరో మాదిగ వీరులు అమరులయ్యారని వారి త్యాగం వృధా కాదని రేపు జరగబోయే ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ దానికి అంకితమని ఆయన అన్నారు,

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదలుకొని నేడు ఏర్పడ్డ తెలంగాణ లో సైతం అందరూ ముఖ్యమంత్రులు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు సంఘీభావం తెలిపారని మొన్న జరిగిన సుప్రీంకోర్టు తీర్పు అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో అందరికంటే ముందు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కు మద్దతు పలికారని ఆయన అన్నారు,

రేపు ఫిబ్రవరి 7న హైదరాబాద్ మహానగరంలో జరగబోయే లక్ష డప్పులు- వేల గొంతుల మహా ప్రదర్శనను విజయవంతం చేసి మాదిగ మాదిగ ఉపకులాల బీసీ ఎస్సీ ఎస్టీ ల ఐక్యత చాటుదామని ఆయన ఉపన్యసించారు.

డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకల నరసింహ మాట్లాడుతూ, మాల మాదిగలు అయినా మనం ఎవరి వాటాలు వాళ్ళం పంచుకొని అన్నదమ్ములుగా కలిసిందామని అన్నారు, ఫిబ్రవరి 7న జరిగే మహాప్రదర్శనకు తెలంగాణ రాష్ట్రంలోని డప్పు కళాకారులందరూ పాల్గొని తమ దరువును మోగించాలని పిలుపునిచ్చారు,

ఉద్యమకారుడు దుడ్డు రాహుల్ మాట్లాడుతూ, మాదిగలు చేస్తున్న ధర్మ యుద్ధానికి బీసీ సంఘాలు మద్దతు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని, బీసీ కవులు కళాకారులు మేధావుల ఐక్యవేదిక కు సారథ్యం వహిస్తున్న దరువు అంజన్న త్యాగం గొప్పదని ఆయన కొనియాడారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆనంద్, మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు డప్పు రామస్వామి, జర్నలిస్టు,
తొండ వెంకట్, తిరుపతన్న, జర్నలిస్ట్ సాయిరాజ్, రజక సంఘం రాష్ట్ర నాయకురాలు అంజలి, బుడ్డోళ్ళ అశోక్,హేమంత్ లాలయ్య, బహుదూర్ పల్లి అంజన్న, లింగప్రసాద్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# అటవీ పార్కులో రైతులకు ఆంక్షలు పెట్టొద్దు

**సందర్శకుల కోసం రిజిస్టర్ ఏర్పాటు చేయాలి**

**అంబరిపేట పార్కును సందర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**



**జగిత్యాల :** జగిత్యాల రూరల్ మండలం అంబారిపేటలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్కులో ముఖ్యంగా అంబారిపేట రైతులకు టికెట్ వంటి ఎలాంటి ఆంక్షలు పెట్టొద్దని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అటవీశాఖ అధికారులకు సూచించారు.శనివారం జగిత్యాల అర్బన్ అంబారిపెట పార్క్ ను పట్టభద్రుల ఎమ్మెల్సీజీవన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి,మున్సిపల్ కౌన్సిలర్స్, కాంగ్రెస్ నాయకులతో కలిసిసందర్శించారు.ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి అటవీ శాఖ జగిత్యాల రేంజ్ ఆఫీసర్ పద్మారావు పూలమొక్క అందించి స్వాగతం పలికారు.నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్సీపార్కులో తిరిగి పలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూప్రధానంగా అంబారి పేట్ రైతులకు ఏలాంటి ఆంక్షలు పెట్టొద్దన్నారు.అంబారి పేట్ రైతుల పొలాలకు దారి ఇదేనని చెబుతూ రైతులు పొలం దగ్గరికి వెళ్తే టికెట్ లాంటి ఆంక్షలు విధించరాదన్నారు.

అలాగే పార్కులో ఎంట్రీ, ఎగ్జిట్ రిజిస్టర్ లో ఆధారాలు గల ప్రూఫ్ లాంటి జాగ్రత్తలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే పార్కులో సెక్యూరిటీ ఉంటుందని జీవన్ రెడ్డి అన్నారు.పార్కు కు వచ్చిన సందర్శకులకు నీటి సమస్య, తదితర సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఫారెస్ట్ అధికారులకు సూచించారు.మెడికల్ కిట్ తో పాటు పలు జాగ్రత్తలు తీసుకోవాలని జీవన్ రెడ్డి పేర్కొన్నారు.

కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్, బీట్ ఆఫీసర్ శ్రీనివాస్,కౌన్సిలర్లు దుర్గయ్య, హనుమండ్ల జయశ్రీ, నక్క జీవన్,ఆసియా సుల్తానా,కాంగ్రెస్ నాయకులు జున్ను రాజేందర్, రజినీకాంత్,బొల్లి శేఖర్,గిరిధర్, అల్లాల సరిత, రమేష్ రావు,తదితరులు పాల్గొన్నారు.